
# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

బుధవారం 2, అక్టోబర్ 2024 16 పేజీలు

## వయో వృద్ధులు లేని సమాజం ఉండదు

16లో...



## నేటి నుండి బతుకమ్మ సంబరాలు

2లో..



- బతుకమ్మ.. బతుకమ్మ .. ఉయ్యాలో బంగారు.. బతుకమ్మ.. ఉయ్యాలో
- ప్రకృతిని పరవసింపజేసే పూల పండుగ
- ఎంగిళి పూల బతుకమ్మతో ప్రారంభం
- ఊరు వాడల్లో బతుకమ్మ ఉత్సవాలు

ప్రభాతవార్త, సూర్యాపేట :

తెలంగాణ సంస్కృతికి ప్రతిబింబించే బతుకమ్మ వేడుకలు బుధవారం నుండి ఘనంగా జరుపుకునేందుకు జిల్లా వ్యాప్తంగా మహిళలు సన్నహాలు చేస్తున్నారు.

2లో..

## ఒక్క జిల్లా 5 గురు ఆశావాహులు

కేబినేట్‌లో చోటు దక్కేదెవరికి....?

2లో...

**తెలంగాణ కేబినేట్ విస్తరణలో చోటు దక్కించుకోవాలని నల్లగొండ జిల్లా ఎమ్మెల్యేలు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటికే జిల్లా నుంచి ఇద్దరు మంత్రులు ఉన్నారు. అయితే విస్తరణలో చోటు కోసం ఐదుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు పావులు కదుపుతున్నారు. సామాజిక సమీకరణలతో కూడిన లెక్కలు వేసుకుంటున్నారు.**

ప్రభాతవార్త - నల్లగొండ:

ఉమ్మడి నల్లగొండ జిల్లా కాంగ్రెస్ రాజకీయాలు ఆసక్తి రేపుతున్నాయి. దసరా పండుగలోపే రాష్ట్ర మంత్రివర్గ విస్తరణ ఉండే అవకాశాలు ఉన్నాయన్న సమాచారంతో జిల్లా ఎమ్మెల్యేలు ఎవరి ప్రయత్నాలో వారున్నారు. సీఎం రేవంత్ రెడ్డి కేబినేట్‌లో ఇప్పటికే జిల్లా నుంచి సాగునీటి శాఖ మంత్రిగా ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి(హుజూర్‌నగర్) ఆర్అండ్‌బి శాఖ మంత్రిగా కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి (నల్లగొండ) ప్రాతినిధ్యం వహిస్తున్నారు.



2లో...

## మహిళా ఓటర్లే అధికం

- జిల్లాలో తుది ఓటర్ల జాబితా విడుదల
- గ్రామాల్లో పంచాయతీ ఎన్నికల హడావుడి
- జిల్లాలో 6,82,882 మంది పంచాయతీ ఓటర్లు

ప్రభాతవార్త, సూర్యాపేట :

గ్రామ పంచాయతీల తుది ఓటర్ల జాబిత విడుదల చేశారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జాబితాలను విడుదల చేయగా సూర్యాపేట జిల్లాలో మహిళా ఓటర్లు అధికంగా ఉన్నారు. ఓటర్ల జాబితా ప్రకటనతో గ్రామాల్లో పంచాయతీ ఎన్నికల హడావుడి ప్రారంభమైంది. ఆయా గ్రామ పంచాయతీలు, మండల పరిషత్ కార్యాలయాల్లోని నోటీసు బోర్డులపై ఓటర్ల జాబితాలను ప్రదర్శించడంతో ఓటర్లు పరిశీలిస్తున్నారు. తమ ఓట్లు ఓటర్ల జాబితాలో నమోదు అయ్యాయా లేదా అనే విషయమై తెలుసుకుంటున్నారు. జిల్లాలో పంచాయతీ ఓటర్లు 6,82,882 మంది ఉన్నట్లు ప్రచురించిన జాబితాలో పేర్కొన్నారు. పురుషులు 3,35,542 మంది, మహిళలు 3,47,320 ఉన్నారు. మహిళలే అధిక ఓటర్లుగా నమోదు కావడం విశేషం. ఇతరులు 20 మంది ఉన్నారు. సూర్యాపేట జిల్లాలో 23 మండలాలు ఉన్నాయి. 475 గ్రామ పంచాయతీలు ఉండగా ఈ సంవత్సరం కొత్తగా మరో పదకొండు గ్రామ పంచాయతీలు ఏర్పడ్డాయి.



## రూ.99 కొట్టు...! మేక పట్టు...!





- గ్రామాల్లో వినూత్న ఆఫర్లు
- లక్కీడ్రాల నిర్వాహకులపై పోలీసుల దృష్టి

ప్రభాతవార్త - నల్లగొండ :

2లో...

## రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి



# నేటి నుంచి బతుకమ్మ సంబరాలు

అక్టోబర్1 ప్రభాతవార్త:

**మోదటి పేజి తరువాయి:** ప్రకృతిని పరవసింపజేసే పూలను కొలిచే సాంప్రదాయం ప్రపంచ ంలో మరెక్కడ లేకుండా తెలంగాణలో రంగురంగుల పూలతో బతుకమ్మలను ఆరాధించడం అనవాయితీ. బతుకమ్మ వేడుకలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు మహిళలు సంసిద్ధమయ్యారు.. ఊరువాడ, వీధి వీధుల్లో బతుకమ్మ ఆట పాటలతో మారుమ్రోగించనున్నారు. బతికించే అమ్మ.. బతుకునిచ్చే అమ్మ.. బతుకమ్మ. తెలంగాణ పడతులకు ఆరాధ్య దైవం బతుకమ్మ. పూల పండుగ బతుకమ్మ. అంతేకాదు ఆట పాట కోలాటాల పండుగ. అన్నిటికి మించి ఆడపిల్లల ఆటవిడుపు పండుగ. ఏడాది పొడవునా అత్తవారింట గడిపే ఆడపిల్లలను తప్పనిసరిగా పుట్టింటికి తీసుకొచ్చే పండుగ. ఊరు ఊరంతా ఒకేచోట కలుసుకుని సంబరంగా జరుపుకునే పండుగ.ప్రకృతి ఒడిలో విరివిగా పూసే తంగేడు, కట్ల, గన్నేరు, తామర, బీర సీతమ్మ జడకుచ్చులు, అడవి చామంతి, గోరింట, గుమ్మడి, కలువ.. వంటి పూలతో బతుకమ్మను తీర్చిదిద్దుతారు. బతుకమ్మ పుట్టుపూర్వోత్తరాలను తెలిపే అంశాలు బతుకమ్మ పాటలుగా తెలంగాణ మహిళల నోళ్లలో నడయాడుతూనే ఉన్నాయి. ఈ పాటలు,గాథలు బతుకమ్మను పార్వతి దేవిగా, లక్ష్మిదేవి అంశగా, పేరంటాలుగా, సాహస వనితగా ప్రకృతి ప్రతిరూపంగా, శ్రీ చక్ర శోభితగా ఈ గీతాలు అభివర్ణిస్తాయి, ఆరాధిస్తాయి.

**బతికించే అమ్మ బతుకమ్మ...**

బతికించే అమ్మ కాబట్టి బతుకమ్మ అయిందని లేదా బ్రతికిన అమ్మ బతుకమ్మ అయ్యిందాని ఇతిహాసిక కథనం ."బతుకమ్మ " తెలంగాణ వ్యవహారికంలో బతుకమ్మగా మారింది.గౌరిదేవి మహిషాసురున్ని వధించి, అలసిపోయి ఆశ్వయుజ మాస శుద్ధ పాడ్యమి నాడు స్పృహ కోల్పోతుంది. జనులు ఆమెను ప్రార్ధిస్తూ పాటల రూపంలో వేడుకుంటారు. ఆమె స్పృహ కోల్పైన 9రోజులు ఆమెను స్మరిస్తూ పండగ చేసుకోవటమే ఈ బతుకమ్మ అంతరార్ధమని భక్తులు విశ్వాసం.

**బతుకమ్మ పాటలు భక్తి పారవశ్యం...**

ఈ బతుకమ్మ పాటలు ఎంతో ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. స్త్రీల అంతరంగంలో కదలాడే ఎన్నో భావాలకు ఈ పాటలు ప్రతీకలు. ఈ గీతాల్లో ఎన్నో ఆధ్యాత్మిక, సామాజిక,చారిత్రక,ధార్మిక అంశాలు దాగిఉన్నాయి. ముఖ్యంగా భక్తి పూర్వక భావనలకు, దేవత రూపాల ఆరాధనకు బతుకమ్మ పాటలు నిదర్శనలు. నేటికి లేకలేక పుట్టిన సంతానానికి గాని ఎక్కువ మంది పుట్టి చనిపోయి ఆ తర్వాత పుట్టే బిడ్డకు గాని చల్లగా బ్రతకాలని బతుకమ్మ అని పేరు పెట్టుకుంటారు.

**ఎంగిలిపూవు బతుకమ్మ ..**

ఆశ్వయుజ పాడ్యమికి ముందు వచ్చేది పితృ అమావాస్య. ఆ రోజును 'పెత్రమావాస్య'గా ఆనాడు పేర్చే బతుకమ్మను ఎంగిలిపూవు బతుకమ్మగా పిలుస్తారు. ఏ పండగైనా చేయడానికి ముందు పెద్దలను తలచుకోవడం మన సంప్రదాయం. అందుకే పితృ అమావాస్య రోజున పెద్దలను తలుచుకుంటూ మంచి బతుకునివ్వమని వేడుకోవడంగా కూడా కొన్ని ప్రాంతాల్లో కథలుగా చెబుతారు. సాధారణంగా పండగల, వ్రతాలు, నోములలో శుచిశుభ్రతతో వంట చేసి, పూజానంతరం నైవేధ్యాన్ని దేవుడికి సమర్పించిన తర్వాత భోజనం చేస్తుంటారు. కాని పెత్రమావాస్య రోజు మాత్రం వంట వార్పు. పూజ, భోజనానంతరం నిమ్మళంగా బతుకమ్మను పేరుస్తారు. గౌరమ్మను చేసి పూజిస్తారు. ఎంగిలిపడ్డాక బతుకమ్మను పూజిస్తారు. కాబట్టి ఈ రోజు పేర్చే బతుకమ్మను 'ఎంగిలిపూవు బతుకమ్మ' అంటారు. దీనిని పెద్దదిగా పేరుస్తారు. ఆ తర్వాత తొమ్మిది రోజులు బతుకమ్మను సాధారణంగా పేరుస్తారు. ఆరవరోజు మాత్రం అరిష్టంగా భావించి ఆడడం మానివేస్తారు. బతుకమ్మను పేర్చి ఆడడంతో పాటు ఆట అనంతరం స్త్రీలు రకరకాల వాయినాలను ఇచ్చిపుచ్చుకుంటారు.

**పెద్దబతుకమ్మ.. సద్దుల బతుకమ్మ..**

తొమ్మిదోరోజు బతుకమ్మను సద్దుల బతుకమ్మ అంటారు. పండుగ సంబరం ఈ రోజు ఎక్కువగా ఉంటుంది. దసరా పండుగ ముందురోజు కావడం వల్ల సెలవులకు పండగకు చేరే కొడుకులు, కోడళ్లు, కూతుళ్లు, అల్లుళ్లు, మనుమలు, మనుమరాళ్లు, అందరితో ఇండ్లు సందడిగా ఉంటాయి. ఈ రోజు ఎక్కువ పూలను సేకరించి పెద్ద బతుకమ్మను పేరుస్తారు. మడి కట్టుకొని వంటలు చేస్తారు. వేరుశెనగ, నువ్వులు,కొబ్బరి, పుట్నాలతో పొడులు చేసి అన్నంతో సద్దులు కలుపుతారు. కొన్ని ప్రాంతాలలో బియ్యపు పిండి లేదా సజ్జపిండితో రొట్టెలు చేసి, బెల్లం లేదా పంచదారను వేడిగా ఉన్నప్పుడే రొట్టెలతో కలిపి దంచి ముద్దలు కడతారు. వాటిని 'మలిద' లు అంటారు. మలిద ముద్దలు, పులిహోర, పెరుగుసద్ది, పొడుల సద్దులతో కలిపి మొత్తం ఐదు లేక తొమ్మిది రకాల సద్దులు గౌరమ్మకు నైవేద్యం పెడతారు. అందుకే నవమినాటి బతుకమ్మను సద్దుల బతుకమ్మ అంటారు.

# మహిళా ఓటర్లే అధికం

ప్రభాతవార్త, సూర్యాపేట :

**మోదటి పేజి తరువాయి:** అత్యధికంగా గరిడేపల్లి మండలంలో 45,947 మంది ఓటర్లు ఉండగా అత్యల్పంగా తిరుమలగిరి మండలంలో 17,575 మంది ఓటర్లు ఉన్నారు. తిరుమలగిరి, తుంగతుర్తి మండలాలు మినహాయిస్తే మిగిలిన మండలాల్లో మహిళా ఓటర్లే అధికంగా ఉన్నట్లు విడుదల చేసిన ఓటర్ల జాబితా స్పష్టం చేస్తుంది. తుంగతుర్తి మండలంలోని 33,825 మంది ఓటర్లు ఉన్నారు. తిరుమలగిరి మండలంలో 17,575 మంది సూర్యాపేట మండలంలో 31,003 మంది, పెన్పాడు మండలంలో 33,320 మంది, పాలకీడు మండలంలో 21,022 మంది, నూతనకల్ మండలంలో 28,439 మంది, నేరేడుచర్ల మండలంలో 21,797 మంది, నాగారం మండలంలో 24,108 మంది, నడిగూడ మండలంలో 24,255 మంది, మునగాల మండలంలో 21,797 మది, నాగారం మండలంలో 24,108 మంది, నడిగూడ మండలంలో 24,255 మంది, మునగాల మండలంలో 36,406 మంది, మోతే మండలంలో 37,415 మంది, మేళ్లచెరువు మండలంలో 33,764 మంది ఓటర్లు ఉన్నారు. మఠంపల్లి మండలంలో 37,251 మంది, మద్దిరాల మండలంలోని 24,994 మంది, కోదాడ మండలంలో 31,378 మంది జాజిరెడ్డి గూడెం మండలంలో 24,018 మంది, హుజుర్‌నగర్ మండలంలో 20,610 మంది, గరిడేపల్లి మండలంలో 45,947 మంది, చివేముల మండలంలో 28,475 మంది, చింతల పాలెం మండలంలో 26,480 మంది, చిలుకూరు మండలంలో 32,350 మంది, ఆత్మకూరు మండలంలో 42,914 మంది, అనంతగిరి మండలంలో 25,536 మంది ఓటర్లు ఉన్నారు. జిల్లాలో మొత్తంగా 6,82,882 మంది ఓటర్లు నమోదయ్యారు. ఈ ఏడాది జనవరి 31న గ్రామ పంచాయితీల పదవీకాలం, జులై 3,4 తేదీలలో మండల పరిషత్, జిల్లా పరిషత్తుల పదవీ కాలము ముగిసిన సంగతి తెలిసిందే. ప్రస్తుతము ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతుంది. ఇది ఇలా ఉండగా ఒకే కుటుంబంలోని వారంతా ఒకే పోలింగ్ సెంటర్లోకి ఓట్లు వచ్చేలా చేశారు. తుది ఓటర్ల జాబితా విడుదల చేసేందుకు అధికారులు ఎంతగానో శ్రమించారు. ఎక్కడ పొరపాట్లు జరగకుండా జాగ్రత్త పడ్డారు. అభ్యంతరాలు కూడా స్వీకరించారు. రాజకీయ పక్షాల నాయకులతో సమావేశాలు నిర్వహించారు. పరిస్థితులను సమీక్షించారు. ఈ నెల 28న తుది జాబితాను విడుదల చేశారు. ఓటర్ల జాబితా ప్రకటనతో గ్రామాల్లో పంచాయితీ ఎన్నికల హడావుడి ప్రారంభం కానుంది.

# ఒక్క జిల్లా...

## 5మంది అశావాహులు...!

### 5మంది ఎమ్మెల్యే ప్రయత్నాలు..!

ప్రభాతవార్త - నల్లగొండ:

**మోదటి పేజి తరువాయి:**ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 12 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. 2023జరిగిన ఎన్నికల్లో 11చోట్ల కాంగ్రెస్ ఎమ్మెల్యేలు విజయం సాధించారు. ఒక్క సూర్యాపేటలో మాత్రమే బీఆర్ఎస్ నెగ్గింది. కాగా 11మంది ఎమ్మెల్యేలకు గాను ఇప్పటిఏ ఇద్దరు రాష్ట్ర మంత్రివర్గంలో ఉన్నారు. అంటే ఇంకా ఏడుగురు ఎమ్మెల్యేలు మిగిలి ఉండగా వీరిలో వీరిలో ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య యాదవ్ శాసనసభలో ప్రభుత్వ విప్ పదవిలో ఉన్నారు. కోదాడ ఎమ్మెల్యే ఎన్ పద్మావతి రెడ్డి శాసన సభలో అంచనాల కమిటీకి చైర్మన్‌గా ఇటీవలే నియమితులయ్యారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో పదవులు పొందిన వారు నలుగురు ఉన్నట్లు లెక్క వీరు కాకుండా ఇంకా మందుల సామేల్(తుంగతుర్తి), వేముల వీరేశం(నకిరేకల్), బత్తుల లక్ష్మారెడ్డి(మిర్యాలగూడ), కుందూరు జైవీర్ రెడ్డి(నాగారు ్జనసాగర్), బాలు నాయక్(దేవరకొండ), కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి (మునుగోడు), కుంభం అనిల్ కుమార్ రెడి ్డ (భువనగిరి) ఉన్నారు. రాష్ట్ర మంత్రివర్గంలో సీఎం సహా 18మందికి అవకాశం ఉండగా మరో ఆరు బెర్తులు ఖాళీగా ఉన్నాయి. ప్రభుత్వం ఏర్పాటై తొమ్మిది నెలలు గడిచిపోయాక ఆ ఆరు ఖాళీలను భర్తీ చేసేందుకు కసరస్తు జరుగుతోందని, దసరాలోగా మంత్రి వరగ విస్తరణ ఉంటుందన్న సమాచారంతో జిల్లాలోని ఐదుగురు ఎమ్మెల్యే ప్రయత్నాలు చేస్తున్నారని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి.

ఎవరి సమీకరణాలు వారివి...!

మం త్రి వర్గంలో అవకాశం కోసం ప్రయత్నిస్తున్న ఎమ్మెల్యేలకు ఎవరి లెక్కలు వారికి ఉన్నాయి. 2023 ఎన్నికల సమయంలో బీజేపీ నుంచి వెనక్కి వచ్చి తిరిగి కాంగ్రెస్‌లో చేరిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మునుగోడు నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. మంత్రి పదవి ఇస్తామన్న హామీ మేరకు ఆయన కాంగ్రెస్‌లో చేరారని నాయకులు చెబుతున్నారు. భువనగిరి పార్లమెంట్‌లో కాంగ్రెస్‌ని గెలిపిస్తే మంత్రి పదవి ఖాయమని అధిష్టానం హామీ ఇచ్చింది. కానీ ఒకే కుటుంబం నుంచి ఇద్దరి మంత్రి పదవులు దక్కుతాయా అన్న ప్రశ్నలు ఉన్నాయి. కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఇప్పటికే మంత్రి వర్గ ంలో ఉన్నందున రాజగోపాల్ రెడ్డికి అవకాశం లభిస్తుందా లేదా అన్న ప్రశ్నార్థకంగానే కనిపిస్తున్నా..రాజగోపాల్ రెడ్డి తనకు డిల్లీలో ఏఐసీసీ స్థాయిలో ఉన్న పరిచయాలతో గట్టిగానే ప్రయత్నిస్తున్నారని చెబుతున్నారు.

ఎసీ ్స(మాదిగ) కోటాలో...!

రాష్ట్ర మంత్రివర్గంలో డిప్యూటీ సీఎంగా ఉన్న మల్లు భట్టువిక్రమార్క ఎస్సీ వర్గానికి చెందిన వారైనా ఆయన మాల కులానికి చెందిన వారు. అదే మాదిరిగా ఆరోగ్యశ్రాఖ మంత్రి దామోదరం రాజనర్సింహా ఎస్సీ వర్గానికే చెందిన ఆయన ఉపకులం వేరు. దీంతో ఎసీ ్స మాదిగలకు ప్రాతినిధ్యం కల్పించాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ ప్రయత్నిస్తున్నారని సమాచారం. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డితో పాటు బీజేపీ నుంచి తిరిగి కాంగ్రెస్ గూటికి చేరిన ఉమ్మడి అదిలాబాద్ జిల్లా చెనూ ్నరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామికి కూడా మంత్రి పదవి హామీ ఉన్నట్లు చెబుతున్నారు కానీ ఆయన కూడా ఎస్సీ మాల కులానికి చెందిన వారు కావడంతో మాదిగలకే అవకాశం ఎక్కువగా ఉంటుందన్న సమీకరణాల నేపథ్యంలో వేముల వీరేశం, మందుల సామేల్ ప్రయత్నాలు సాగిస్తున్నట్లు తెలిసింది.

బీసీ(యాదవ)కోటాలో...

తెలంగాణ బీసీల్లో ప్రధానమైన కులాల్లో యాదవ ఒకటి. మంత్రి వర్గంలో బీసీ(గౌడ్)ల నుంచి పొన్నం ప్రభాకర్ ప్రాతినిధ్యం వహిస్తునా ్న...మరో మేజర్ క్యాస్ అయిన యాదవుల నుంచి ప్రాతినిధ్యం లేకపోవడంతో ప్రభుత్వ విఫ్‌గా ఉన్న ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య యాదవ్ తనకు మంత్రివర్గంలో చోటు కల్పించాలని అధిష్టానం వద్ద ప్రయత్నాలు మొదలు పెట్టినట్లు సమాచారం.

ఎస్టీ కోటాలో..!

మంత్రి వర్గంలో ఎస్టీ కోటాలో ఇప ్పటికే ములుగు ఎమ్మెల్యే ధనసని అనసూయ అఇయాస్ సీతక్క మంత్రిగా ఉన్నారు. అయితే ఆమె ఎస్టీ ఆదివాసీ కావడంతో ఎస్టీ లంబాడ (మైదాన ప్రాంత గిరిజను)లకు అవకాశం కల్పించాలన్న డిమాండ్ ఉంది. దీంతో కాంగ్రెస్‌లో సీనియర్‌గా ఉన్న (గతంలో ఒకసారి ఎమ్మెల్యే, జిల్లా పరిషత్ చైర్మన్‌గా పనిచేసిన) దేవరకొండ ఎమ్మెలే ్య బాలునాయక్ మంత్రి పదవి దక్కించుకునే ప్రయత్నాల్లో ఉన్నారు. మొత్తంగా ఉమ్మడి నల్లగొండ జిల్లా నుంచి ఐదుగురు ఎమ్యెల్యేలు మంత్రి పదవి కోసం ప్రయత్నాలు చేస్తుండటం ఆసక్తికరంగా మారింది. వీరిలో ఆలేరు, తుంగతుర్తి ఎమ్మెల్యేలు మొదటిసారి అసెంబ్లీకి ఎన్నికయిన వారు కాగా వీరేశం, బాలునాయక్ రెండేసి సార్లు ఎమ్మెల్యేలుగా విజయాలు సాధించిన వారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలవడంతో పాటు, ఆయన ఎంపీగా, ఎమ్మెల్సీగా కూడా పనిచేసిన అనుభవం ఉన్నవారు కావడం విశేషం.

# రూ.99 కొట్టు...! మేకను పట్టు..!!

ప్రభాతవార్త - నల్లగొండ :

దసరా పండుగ సమీపిస్తుడటంతో అప ్పడే గ్రామాల్లో సందడి మొదలైంది. దసరా పండుగకు పలు వ్యాపార, వాణిజ్య సంస్థలు తమ వస్తువులపై ఆఫర్లు ప్రకటించడం సర్వసాధారణమే. కాని ఈ సారి గ్రామాలలో కొత్త రకం బంఫర్ ఆఫర్లు నడుస్తునా ్నయి. రూ.51 కొట్టు,మేకను పట్టు, రెండు ఫుల్ బాటిల్స్, రెండు కడక్‌నాథ్ నాటు కోళ్లు, కాటన్ బీర్లు అంటూ సోషల్ మీడియాలో వెరైటీ ప్రచారం జోరుగా సాగుతుంది. తెలంగాణ దసరా పండుగను చాలా గ్రాండ్‌గా జరుపుకుంటారు. కొత్త బట్టలు సుక్క, ముక్క లేనిదే నడవదు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని పలు ప్రాంతాల్లో లక్కీ డ్రా పేరుతో విచిత్రమైన దసరా ఆఫర్లు కొనసాగుతున్నాయి. చిట్యాల, నకిరేకల్, మర్రిగూడ, చండూర్, చౌటుప్పల్, మండలాలో ఏ తదితర ప్రాంతాల్లో సోషల్ మీడియాలో దసరా ఆఫర్లు సందడి చేస్తున్నాయి. గ్రామాల్లో కొందరు యువకులు రూ.51కొట్టు, మేకను పట్టుకో అని ప్రచారం చేస్తున్నారు. ఈ స్కీంలో రూ.51చెల్లించి కూపన్ తీసుకుంటే కూపన్ల నుంచి డ్రా తీస్తారు. మొదటి బహుమతిగా 12కిలోల మేక, రెండో బహుమంతిగా రెండు లిక్కర్ బాటిళ్లు,మూడో బహుమతిగా మరో రెండు లిక్కర్ బాటిళ్లు, నాలుగో బహుమతిగా రెండు కడక్‌నాథ్ నాటు కోళ్లు, ఐదో బహుమతిగా కాటన్ బీర్లు ఇచ్చేట్లు సోషల్ మీడియా వేదికగా ప్రచారం చేస్తున్నారు. మరికొన్ని ్ర గ్రామాల్లో రూ.100కొట్టు, మేకను పట్టు అంటూ సరికొత్త స్కీం ప్రారంభించారు. మొత్తంగా నల్లగొండ జిల్లలో దుమ్మురేపుతున్న ఈ ఆఫర్ రా ష్ట్ర వ్యాప్తంగా అనేక ప్రాంతాలకు విస్తరించింది. మాయ లేదు మోసం లేదు పూర్తిగా లక్ అంటూ..లక్కీ డ్రాలో మీరె గెలుచుకుంటారు అంటూ పెద్ద ఎత్తున గ్రామాలలో దసరా ఆఫర్లు కొనసాగుతున్నాయి. అయితే రూ.50, రూ.100లేగా పోతే పోయేది..వస్తే మాత్రం అంతకు మంచిన విలువైనవి వస్తాయి. అదృష్టం బాగుంటే మేకనే మన సొంత అవుతుందని చాలామంది దసరా సందర ్భంగా అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. ఈ దసరా ప్రచారాలపై దసరా పండుగను కూడా సొమ్ము చేసుకుంటున్న సదరు లక్కీడ్రాలపై నిర్వాహకులపైన పోలీసులు దృష్టి సారించారు. ఇప్పటికే మర్రిగూడ, చండూర్, నకిరేకల్,పోలీసులు నిర్వాహకులను పిలిచి హెచ్చరిస్తూ నోటీసులు జారీ చేస్తున్నారు.




# రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి

చిలుకూరు, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త :

రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి చెందిన సంఘటన సోమవారం రాత్రి చోటుచెసుకుంది చిలుకూరు ఎస్ఐ రాంబాబు తెలిపిన వివరాల ప్రకారం వెములపల్లి మండలం ముల్కపట్నం గ్రామానికి చెందిన వల్లందాసు వంశీ (22) సం, ముదుగపల్లి గ్రామానికి చెందిన శ్రీకాంత్ (21) మరో వ్యక్తి ద్వీచక్ర వాహనం పై కోదాడ వెల్లి తిరిగి స్వగ్రామం వెల్తున్న క్రమంలో చిలుకూరు పరిధిలోని పెద్ద కాలువ వద్ద లారీ డీ కోట్టడంతో ముగ్గురు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. మృతులనుకోదాడ ప్రభుత్వ హస్పటల్‌కు తరలించి పోస్టుమార్డర్‌కు తరలించారు. సంఘటన స్తలంను కోదాడ రూరల్ సిఐ రంజితారెడ్డి పరిశీలిర్దిచి విచారణ చేస్తున్నారు. మృతుల బందువుల పిర్యాద్ మేరకు కేస్ నమోదు చెసినట్లు ఎస్ఐ రాంబాబు తెలిపారు.

# తీరొక్క పూలను పూజించే సాంప్రదాయం తెలంగాణదే





### : కోమటిరెడ్డి లక్ష్మీ రాజగోపాల్‌రెడ్డి



**చౌటుప్పల్, అక్టోబర్ I ప్రభాతవార్త** ప్రపంచంలో ప్రతి దేవుడిని పూలతో పూజిస్తాము.. కానీ ఆ తీరొక్క పూలను పూజించే సంప్రదాయం తెలంగాణ ఆడ పడుచులకే దక్కిందని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సతీమణి కోమటిరెడ్డి లక్ష్మీ రాజగోపాల్‌రెడ్డి అన్నారు. చౌటుప్పల్‌లో ట్రినిటీ విద్యా సంస్థల ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన భారీ బతుకమ్మ వేడుకలకు లక్ష్మీ రాజ గోపాల్ రెడ్డితో పాటు ఆమె కోడలు తరుణ్యా సంకీర్తరెడ్డిలు ముఖ్య అతిధు లుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆహ్లాదంగా బతుకమ్మ ఆటా.. పాటలతో విద్యార్థినీలు, మహిళలతో కలిసి ఆడారు. అనంతరం పిల్లలను ఉద్దే శించి మాట్లాడుతూ ఉగ్రరూపమైన సూర్యుని చూపెడుతూ బాల బాలికలు బతుకమ్మ చుట్టూ ఆడుతూ ఉంటే సూర్యుడు వెలవెల పోయాడన్నారు. సుమారు 3 వేల మంది బాల బాలికలతో బతుకమ్మ ఆడటం తనకు ఎంతో సంతోషంగా ఉందని, తన జీవితంలో మర్చిపోని రోజన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, గాంధీ గ్లోబల్ ట్రస్టు చైర్మన్ వెన్‌రెడ్డి సంధ్య, ట్రినిటీ పాఠశాల చైర్మన్ కెవిబి.కృష్ణారావు, ప్రిన్సిపల మంజుల, నాయకులు పబ్బు రాజుగౌడ్, ఆకుల ఇంద్రసేనారెడ్డి, బోయ దేవేందర్, సుర్వి నర్సింహాగౌడ్, ఉబ్బు వెంకటయ్య, బొబ్బిళ్ల మురళి, బాలు మహేందర్, కొరగోని లింగస్వామి, బండమీది మల్లేశం, అంతటి విజయలక్ష్మీ, ఉబ్బు వరమ్మ, కామిశెట్టి శైలజ భాస్కర్‌గుప్తా, సంధ్యారెడ్డి, మొగుదాల రమేష్‌గౌడ్, ట్రస్టు ప్రతినధులు బొబ్బిళ్ల సంధ్య, పోలోజు శ్రీలత, పాఠశాల ఉపాధ్యాయురాలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా లిటిల్ బడ్స్ హై స్కూల్‌లో బతుకమ్మ సంబురాలు

*బీబీనగర్, అక్టోబర్ 1 ప్రభాతవార్త*



బీబీనగర్ మండల కేంద్రంలోని లిటిల్ బడ్స్ ఉన్నత పాఠశాలలో దేవి నవరాత్రులు, బతుకమ్మ, దసరా పండుగలను పురస్కరించుకుని ఏర్పాటు చేసిన బతుకమ్మ సంబురాలను విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల భాగస్వామ్యం తో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిధు లుగా మాజీ సర్పంచు మల్లగారి భాగ్యలక్ష్మీ శ్రీనివాస్‌గుప్తా హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మల్లగారి శ్రీనివాస్ మాట్లాడుతూ కేవలం పుస్తకాలల్లో ఉన్న అంశాలను బోధించడమే విద్యా కాదన్నారు. మన సంస్కృతి, సంప్రదాయాలను అర్ధమయ్యేలా వివరిస్తూ పండుగల విశిష్టతలను తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ సుక్క కాశీ విశ్వనాధ్, ఉపాధ్యాయులు ఎలుగల నరేందర్, రాముమూర్తి, మధు మోహన్, బాలస్వామి, మంజుల, శ్యామల, చంద్రకళ, వీణ, భాగ్యరేఖ, దీప, మమత, సుప్రజ, పాఠశాల బృందం, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## నలంద కళాశాలలో బతుకమ్మ వేడుకలు

**చౌటుప్పల్, అక్టోబర్ I ప్రభాతవార్త** విలక్షణమైన ప్రత్యేక సంస్కృతి, సాంప్రదాయాలు తెలంగాణ సొంతమని తెలంగాణ రాష్ట్ర బిసి కమిషన్ సభ్యురాలు బాల లక్ష్మీ అన్నారు. స్థానిక నలంద డిగ్రీ కళాశాలలో మంగళ వారం ఏర్పాటు చేసిన బతుకమ్మ వేడుకలకు ఆమె ముఖ్య అతిధిగా హాజ



రయ్యారు. ఆటా.. పాటలతో బతుకమ్మ వేడు కలను నిర్వహించారు. ఈ కార్య క్రమంలో కళాశాల కరస్పాండెంట్ రాజశేఖర్, ప్రిన్సిపల్ పోలు విష్ణు కుమార్, డైరెక్టర్ వి.శ్రీనివాస్, మల్లేశం, చిలువేరు దుర్గయ్య, ఎన్‌ఎస్‌ఎస్ ఆఫీసర్ కట్టెల లింసగ్వామి, శ్రీనప్ప, లింగయ్య, రాములు, నాగలక్ష్మీ, మహేస్, చంద్రశేఖర్, శివప్రసాద్, శంకర్, శ్రీదేవి, మాధవి, ప్రియాంక, యాదగిరి తదితరులున్నారు.

## పరిశుభ్రత మనందరి బాధ్యత

### : మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు

**చౌటుప్పల్, అక్టోబర్ I ప్రభాతవార్త** స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పరిసరాల పరిశుభ్రత మన అందరి బాధ్యత అంటూ మంగళవారం మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు విద్యార్థినీ, విద్యార్థులతో సామూహిక ప్రతిజ్ఞ చేయించారు. మానవ హారం నిర్వహించి వారితో మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి కృషితో త్వరలో చౌటుప్పల్ పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేసుకోబోతున్నామన్నారు. ఈ కార్యక్రంలో కళాశాల ప్రిన్సిపల్ ప్రభాకర్‌రెడ్డి, మున్సిపల్ అధికారులు, అధ్యాపకులు పాల్గొన్నారు.




## ప్రపంచంలో భారత్‌ను తిరుగులేని శక్తిగా నిలుపడమే బిజెపి లక్ష్యం

*సంస్థాన్‌నారాయణపురం, అక్టోబర్ 1 ప్రభాతవార్త*



ప్రపంచ దేశాలకు ధీటుగా భారత్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడంతో పాటు బిజెపి ధీటైన శక్తిగా ఎదగడమే బిజెపి సభ్యత్వ లక్ష్యమని బిజపి జిల్లా ఉపాధ్యక్షులు బచ్చునగోని దేవేందర్ యాదవ్ అన్నారు. మంగళవారం చిల్లాపురం, వివాళ్లపల్లి గ్రామాల పరిధిలోని వివేకానంద శక్తి కేంద్రాల్లో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి లక్ష్య సాధన కోసం పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యత్వ ప్రముఖ్ భాస్కర నర్సింహా, వంగరి రఘు, శక్తి కేంద్రం ఇంచార్జీ దాసోజు వెంకటాచారి, జక్కర్తి భిక్షం, గిరిబాబు తదితరులున్నారు.

## నేరాలు-దారుణాలు

## వివాహిత అదృశ్యం..

*చౌటుప్పల్, అక్టోబర్ 1 ప్రభాతవార్త*



చౌటుప్పల్ మున్సిపాలిటీలోని లింగోజి గూడెంలో నివాసం ఉంటున్న ఓ వివాహిత యువతి అదృశ్యమైన సంఘటన చోటు చేసుకుంది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు తెలిపిన సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. కోదాడ మండలం కాపుగల్లు గ్రామానికి చెందిన కాసాని వేరబాబు దివీస్‌లో ఉద్యోగం చేస్తూ లింగోజిగూడెంలో నివాసం ఉంటున్నాడు. ఖమ్మం జిల్లా కొణిచెర్ల మండలం పాత కాసారం గ్రామానికి చెందిన పర్సనబోయిన చిందినితో వివాహం జరిగింది. వీరు ఇరువురు లింగోజిగూడెంలో నివాసం ఉంటున్నాడు. ఈ చిందిని నాయమనమ్మ పర్సనబోయిన గోపమ్మతో కలిసి ఉంటున్నారు. నెల 28న వీరబాబు నైట్ డ్యూటీకి వెళ్తున్న సమయంలో భార్య, అమ్మమ్మలు ఇంట్లోనే ఉన్నారు. మరుసటి రోజు ఇంటికి వచ్చే సరికి ఇంట్లో భార్య కన్పించలేదు. ఇంటి చుట్టు పక్కల, బంధులు ఇండ్లల్లో వెతికారు. ఫోన్ నెం. 9652580653 స్విచ్ ఆఫ్ అయ్యి ఉందని, ఆచూకీ కోసం మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

## ఎక్సైజ్ దాడులు

**- నలుగురిపై కేసు నమోదు**

**- ఒక ద్విచక్ర వాహనం, మారుతి వ్యాన్ సీజ్**

**- 9 లీటర్ల నాటుసారా, 440 కిలోల బెల్లం పట్టివేత**



**హుజూర్‌నగర్ టౌన్ అక్టోబర్ I ప్రభాతవార్త** హుజూర్‌నగర్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో రెండు కేసుల్లో నలుగురిపై కేసులు నమోదు చేసి అరెస్ట్ చేసినట్లు హుజూర్‌నగర్ ఎక్సైజ్ సిఐ జి. నాగార్జున రెడ్డి మంగళవారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మేళ్లచెరువు మండలం కొత్తతండాకు చెందిన ఒర్సు వీరస్వామి, మంగమ్మలు తమ ద్విచక్ర వాహనం హోండా ప్లాటిన పై 4 లీటర్ల సారా తరలిస్తుండగా మేళ్లచెరువులో పట్టుకొని ఇరువురిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అలాగే చింతలపాలెం మండలం ఎర్రకుంటతండాకు చెందిన వాంకుడోతు రవి, నరేష్ ఇద్దరు మారుతి వ్యాన్‌లో 440 కిలోల బెల్లం, 5 లీటర్ల సారా తరలిస్తుండగా దొండపాడు వద్ద దారి కాచి పట్టుకొని వారిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. దాడుల్లో లభించిన ద్విచక్ర వాహనం, మారుతి వ్యాన్‌ను సీజ్ చేసినట్లు తెలిపారు. నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్ చేసినట్లు తెలిపారు. దాడుల్లో ఎస్ఐ దివ్య, సిబ్బంది రుక్మారెడ్డి, ధనుంజయ్, జయరాజు పాల్గొన్నారు.

## సాదారణ కాన్పులు చేయాలి

### : డా॥మనోహర్

*చౌటుప్పల్, అక్టోబర్ 1 ప్రభాతవార్త*



సాదారణ కాన్పులు చేసి జిల్లాను మొదటి స్థానంలో నిలపాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఎడిషనల్ డిఎంహెచ్ఓ డా॥మనోహార్, డా॥సుమన్ కల్యాణ్, డా॥సంపత్, డా॥కాటం రాజులు అన్నారు. ఆషాడే కార్య క్రమంలో భాగంగా మంగళ వారం తంగడపల్లి పిహెచ్‌సిలో నిర్వహించిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ సీజనల్ వ్యాధులను అరికట్టడంలో సమిష్టిగా పనిచేయాలన్నారు. కాన్పుల సమయంలో ఆపరేషన్లు తగ్గించి సాదారణ కాన్పులు అయ్యేలా చూడాలన్నారు. టిబి, హెప్రసీ తదితర వ్యాధులపై సంపూర్ణ అవగాహన కల్పించాలన్నారు. పిల్లలకు సరైన సమయంలో వైద్యం, టీకాలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను లబ్ధిదారులకు కేటాయించాలి

కోదాడ ప్రభాతవార్త:

మున్సిపల్ పరిధిలోని బాలాజీ నగర్‌లో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు మౌలిక సదుపాయాలు కల్పించి ప్రభుత్వం లబ్ధిదారులకు కేటాయించాలని పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు షేక్ నయీమ్ అన్నారు. మంగళవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పేదలు ఆత్మగౌరవంతో జీవించాలని కోట్ల రూపాయలు ఖర్చు చేసి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మిస్తే ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అసంపూర్తిగా ఉన్న పనులకు లక్షల రూపాయలు కూడా ఖర్చు చేయకుండా పేదలను ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లపై రాజకీయం చేయడం సరైనది కాదన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను గత ప్రభుత్వం అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి డ్రా పద్ధతిలో పారదర్శకంగా అర్హులైన పేదలకు కేటాయించారని, ప్రభుత్వం ఇప్పటికైనా మౌలిక సదుపాయాలని కల్పించాలని డిమాండ్ చేశారు.



లేనిపక్షంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గట్ల కోటేశ్వరరావు, చింతల నాగేశ్వరరావు, ఇమ్రాన్ ఖాన్, అభిదర్ నాయుడు, చలిగంటి వెంకట్, గొర్రె రాజేష్, దొంగరి శ్రీనివాస్, బచ్చలకూరి నాగరాజు, అబ్బు బకర్, మజాహార్, ఆరిఫ్, కాసాని మల్లన్న, ఖాజా, నిసర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజ్ఞా పాఠశాలలో ఘనంగా ముందస్తు బతుకమ్మ సంబరాలు

మునగాల ప్రభాతవార్త:



తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు అద్దం పడుతూ, ప్రకృతిని పువ్వులని దేవతలుగా కొలిచి ఆడి పాడే పాటలతో మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక ప్రజ్ఞ పాఠవాల నందు ముందస్తు బతుకమ్మ సంబరాలు వేడుకల్ని పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. అనంతరం సమావేశంలో పాఠశాల కరస్పాండెంట్ కాంచాని పుష్పలత కృష్ణమూర్తి మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజల సంస్కృతి సాంప్రదాయానకి ప్రతీక అయిన బతుకమ్మ ఉత్సవాల విశిష్టతను మన భవిష్యత్తు తరాలకు తెలియజేయడం కోసం తమ పాఠశాలలో ప్రతి సంవత్సరం బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందని, ఇలాంటి వేడుకల్ని పాఠశాలలో నిర్వహించడం ద్వారా మన సంస్కృతి సాంప్రదాయం ఆచార వ్యవహారాలు మన పూర్వీకుల కట్టుబాట్లు పండుగలు వాటి విశిష్టతను మన భవిష్యత్తు తరాలైన మన పిల్లలకు, విద్యార్థులకు తెలియజేయడంతో పాటు ఎంతో ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యార్థులు అందరి మధ్య స్నేహ పూర్వక ఐక్యమత్యం భక్తి భావం వికసిల్లుతుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో సీపీఎం నాయకుడు మృతి

మునగాల ప్రభాతవార్త:



గుండెపోటుతో సీపీఎం నాయకుడు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని తాడ్వాయిలో చోటుచేసుకుంది. తాడువాయి గ్రామానికి చెందిన సీపీఎం పార్టీ సభ్యులు మందపల్లి వెంకటేశ్వర్లు గుండెపోటుతో ఆకస్మిక మరణం చెందారు. వారి యొక్క భౌతిక కాయంపై సీపీఎం పార్టీ జెండా కప్పి జోహార్లు అర్పిస్తున్న సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి మాట్లాడుతూ.. మందపల్లి వెంకటేశ్వర్లు కోదాడలోనే ఉంటూ ప్రైవేట్ స్కూల్లో టీచర్‌గా పనిచేస్తూ కోదాడ టౌన్ సీపీఎం పార్టీ సభ్యులుగా కొనసాగుతున్నారు అన్నారు. సీపీఎం పార్టీ నిర్వహించే అన్ని కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ పనిచేస్తున్న క్రమంలో ఆకస్మిక మరణం చెందటం సీపీఎం పార్టీకి కుటుంబానికి తీరనిలోటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, కోట గోపి, మట్టిపెల్లి సైదులు, సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దేవరం వెంకటరెడ్డి, జుట్టుకొండ బసవయ్య, మండల కార్యదర్శి చెందా చంద్రయ్య, మండల కార్యదర్శి వర్గ సభ్యులు షేక్ సైదా, జగన్నాథపురం గ్రామ కమిటీ కార్యదర్శి వెంపటి బ్రహ్మం, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సర్టిఫికేట్ల వెరిఫికేషన్ ప్రారంభం

నడిగూడెం,అక్టోబర్01,ప్రభాతవార్త :

డీఎస్సీ 2024 ఫలితాలను ప్రభుత్వం విడుదల చేసింది. జూలై, ఆగష్టు నెలల్లో డీఎస్సీ పరీక్ష నిర్వహించి సోమవారం ఫలితాలను ప్రకటించారు. మొదటిసారిగా ఆన్‌లైన్‌లో పరీక్షను నిర్వహించిన సంగతి తెలిసిందే. ఉమ్మడి నల్గొండ జిల్లాలో 1286 పోస్టులు భర్తీ చేయనున్నారు. సూర్యాపేట జిల్లాలో 386, నల్గొండ జిల్లాలో 605, భువనగిరిలో 277 ఉపాధ్యాయ పోస్టులు భర్తీ కానున్నాయి. మెరిట్ జాబితాలో ఒక పోస్టుకు ముగ్గురు అభ్యర్థుల చొప్పున ధృవపత్రాలను పరిశీలిస్తున్నారు. మంగళవారం సర్టిఫికేట్ల వెరిఫికేషన్ ప్రారంభం అయ్యింది. ఈ నెల 5వ తేదీ వరకు సర్టిఫికేట్లను పరిశీలిస్తామని విద్యాశాఖ అధికారులు తెలిపారు. జిల్లాలోని 386 పోస్టులకు 1158 మంది ధృవపత్రాల పరిశీలనకు హాజరు కావాల్సిందిగా అధికారులు సమాచారం పంపారు. సర్టిఫికేట్ల వెరిఫికేషన్ కొనసాగుతుంది. కొంతకాలంగా ఎదురుచూస్తున్న నిరుద్యోగులకు ఫలితాలను ప్రకటించి ఉద్యోగాల నియామకానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవడంతో సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.

## పశువులను కబేళాకు తరలిస్తున్న వాహనం పట్టివేత

మునగాల ప్రభాతవార్త:





పశువులను కబేలాలకు తరలిస్తున్న వాహనం పట్టివేసిన సంఘటన మునగాల మండలంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మునగాల మండలం బరాఖత్ గూడెంకు చెందిన షేక్ రియాజ్, షేక్ మహమ్మద్‌లు ఇద్దరూ కలిసి పశువుల వ్యాపారం నిర్వహిస్తుంటారు. కాగా కోదాడలో గుర్తు తెలియని వ్యక్తుల నుంచి కొనుగోలు చేసి 2 ఆవులు, 6 ఎద్దులను పండుగలు ఉన్నందున హైదరాబాద్‌లోని చంద్రయ్యనగుట్ట కబేళాకు తన యొక్క వాహనం నెంబర్ టీఎస్ 29టీఏ 4895 గల వాహనంలో లోడ్ చేసుకుని మంగళవారం మధ్యాహ్నం తరలిస్తుండగా మునగాలలో యూటర్న్ వద్ద పోలీసులు వాహన తనిఖీలు చేపడుతుండగా అట్టి వాహనాన్ని పట్టుకున్నట్లు తెలిపారు. అట్టి పశువులకు త్రాగునీరు, గడ్డి, గాలి, వెలుతురు లేకుండా, ఎక్కువ పశువులను ఎక్కించి హింసకు గురి చేసి వాహనంలో పట్టా కప్పి తరలిస్తుండగా పట్టుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు డ్రైవర్, ఇద్దరు హెల్పరు యజమానులపై కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ బి.ప్రవీన్‌కుమార్ తెలిపారు. పట్టుబడిన పశువులను సురక్షితంగా హైదరాబాద్ జియాగూడ గోశాలకు తరలించినట్లు తెలిపారు.

## సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ

**కోదాడ ప్రభాతవార్త:** తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రత్యేక అని మండల విద్యాధికారి సలీం షరీఫ్ పేర్కొన్నారు. పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థులు రంగు రంగుల పూలతో బతుకమ్మలను పేర్చి బతుకమ్మ పాటలతో ముందస్తుగా సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతికి, సాంప్రదాయానికి ప్రతీక బతుకమ్మ పండుగ అని బతుకమ్మ పండుగ విశిష్టతను చిన్నారులకు తెలియజేసేలా పాఠశాలలో బతుకమ్మ పండుగ నిర్వహించడం జరిగిందన్నారు. అనంతరం బతుకమ్మ పాటలతో పాఠశాల ఉపాధ్యాయులు, చిన్నారుల ఆటలతో పాఠశాలలో పండుగ వాతావరణం నెలకొన్నది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు మార్కండేయ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## సమస్యల పరిష్కారానికి కృషి

నడిగూడెం,అక్టోబర్01,ప్రభాతవార్త :



మండలంలోని కరివిరాల సీపీయం పార్టీ గ్రామశాఖ కార్యదర్శిగా కేశగాని భద్రయ్య మంగళవారం రెండవ సారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం అధ్యక్షుడిగా గతంలో పనిచేశారు. డీవోఎఫ్ఐలో కూడా పనిచేశారు. విద్యార్థి యువజన సమస్యల పరిష్కారానికి పోరాటం సాగించారు. సీపీయం పార్టీ గ్రామశాఖ కార్యదర్శిగా ఎన్నికైన సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. అందరిని కలుపుకుపోతూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. గ్రామశాఖ మహాసభలో ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. భద్రయ్య ఎన్నిక పట్ల పలువురు పార్టీ నాయకులు హర్షం ప్రకటించారు.

## పాఠశాలల్లో బతుకమ్మ సంబురాలు

నడిగూడెం,అక్టోబర్01,ప్రభాతవార్త :



నడిగూడెం శ్రీసాయిపబ్లిక్ స్కూల్ సిరిపురం ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాల, కరివిరాల మోడల్‌స్కూల్‌లో మంగళవారం ముందస్తు బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు నిలయమైన బతుకమ్మ బోనాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని ఉపాధ్యాయులు సూచించారు. రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి పాటలు పాడుతూ చప్పట్లు కొడుతూ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పూలతో బతుకమ్మ వేషధారణలలో విద్యార్థులు అలరించారు. కోలాటాలను ప్రదర్శించారు. అనంతరం బతుకమ్మలను నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో సాయిపబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ మహేష్, ప్రిన్సిపల్ సులోచన, సిరిపురం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుజాత, కరివిరాల మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ సాయిఈశ్వరి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## డీఎస్సీ ర్యాంకర్‌కు ఘనసన్మానం

నడిగూడెం,అక్టోబర్01,ప్రభాతవార్త :



మండలంలోని ఎక్‌లాస్కాన్‌పేట గ్రామానికి చెందిన కిన్నెరమధు, డీఎస్సీ ఫలితాలలో 76 మార్కులు సాధించి ఎస్‌జీటీ విభాగంలో ఓపెన్ కేటగిరిలో 48వ ర్యాంకు సాధించడం పట్ల మంగళవారం ఆయనను ఘనంగా సన్మానించారు. నడిగూడెం ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న పత్తి వెంకటేశ్వర్లు ఎకలాస్కాన్‌పేటలో ఉపాధ్యాయుడిగా పనిచేసినప్పుడు కిన్నెం మధుకు గురువుగా వ్యవహరించి విద్యాబుద్ధులు నేర్పించారు. తన శిష్యుడు డిఎస్సీ ఫలితాలలో మంచి ర్యాంకు సాధించడంతో సన్మానించారు. ఎంతో కష్టపడి ఉన్నత విద్యను అభ్యసించి క్రమశిక్షణ గల విద్యార్థిగా గుర్తింపు తెచ్చుకున్నారని అన్నారు. భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు శోభన్‌బాబు, మిరాజ్‌ఉద్దీన్, మౌలానా, చారి, పర్వతాలు, అశోక్, వెంకటేశ్వర్లు, శ్రీదేవి, అహల్య, లలిత, తదితరులు పాల్గొన్నారు.




# హత్యకేసులో నిందితుల అరెస్టు



డిండి,అక్టోబర్ 1,ప్రభావార్త

గత నెల సెప్టెంబర్ 27వతేదీ జరిగిన మర్డర్‌కి సంబంధించిన వివరాలను డిండి పోలీసు స్టేషన్లో డీఎస్పీ గిరిబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. వివరాల్లోకి వెళితే హతుడు శ్రీపతి జగదీష్(35) గ్రామం కొప్పోల్ కేతేపల్లి మండలం మృతుని భార్య రమాదేవి కామేపల్లి గ్రామం డిండి మండలం పెళ్లి చేసుకున్నప్పటినుంచి బాగా వేధించడంతో పలుమార్లు డిండి పోలీసుస్టేషన్లో పిటిషన్ ఇవ్వడం కాంప్రమైజ్ కావడం జరిగిందన్నారు. అతని ప్రవర్తన వేధింపులు తట్టుకోలేక విసుగు చెందిన అత్త, మామ, బావమరిది,అంతటితో ఆగక సొంతం తోడల్లుడు కూతురుని బలవంతంగా కిడ్నాప్ చేసి అమ్మాయితో అశ్లీలంగా వీడియోలు తీసి సోషల్ మీడియాలో.. పెట్టడం మైనర్ అమ్మాయితో అక్రమ సంబంధం పెట్టుకోవడం వీటన్నిటినీ చూసి విసుగు చెందిన అమ్మాయి తల్లితండ్రులు కొంకి పెద్దయ్య, కొంకీ నిర్మల,ఇద్దరు కుమారులు అరవింద్,మధు,హతుని భార్య రమాదేవిలు ఈ నెల 27 వ తారీఖు ఉదయం సమయంలో ఎర్టిగా కార్ అద్దెకు తీసుకొని హైదరాబాద్లోని అల్వాల్ దగ్గర వున్న రూంకి భార్య తనతో అక్కని బావని కొడుకులను తీసుకెళ్ళి ఓనర్కి.. మా ఇద్దరి మధ్య గొడవలు జరుగుతున్నాయి ఇంటి దగ్గర పంచాయతీ పెట్టి మాట్లాడుకుంటమని చెప్పికొంచెం మా జగదీష్ ని లేపండి అనడంతో ఓనర్ సహాయంతో తలుపు తీపిచ్చి లోపలికి వెళ్లి ఎటాక్ చేసి కాళ్ళు చేతులు కట్టేసి కార్లో ఎక్కించుకొని అక్కడినుంచి వెళ్ళిపోయారు అదే రోజు ఉదయం11గంటల సమయంలో చెరుకుపల్లి గ్రామ శివారు రొడ్డునుంచి కొంచెం లోపలికి తీసుకెళ్ళి బండరాయితో తలపై వేసి అతి దారుణంగా చంపి చెట్ల పొదలోక్కి నెట్టేసి అక్కడనుంచి వెళ్ళిపోయారు. ఈ కేసును చాకచక్యంగా పట్టుకున్న సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్ ఎస్ఐ రాజు చందంపేట ఎస్సై నేరేడు గొమ్ము ఎస్సై కానిస్టేబుల్స్ హుస్సేన్ సైధమ్మ హోంగార్డులు గణేష్ తిరుపతి కాశన్న 24 గంటలు గడవకముందే కేసును చేదించి నిందితులను పట్టుకున్నందుకు జిల్లా ఎస్పీ శరత్ చంద్రపవార్ అభినందించారు.

## చౌగోని శ్రీను మృతికి మాజీ జడ్పీటిసి సంతాపం

కట్టంగూర్,అక్టోబర్ 1,ప్రభాతవార్త



మండలకేంద్రానికి చౌగోని శ్రీను గౌడ్ మృతిచెందడంతో మాజీ జడ్పీటిసి మాద యాదగిరి సంతాపం వ్యక్తం చేశారు.ఈసందర్భంగా శ్రీను మృతదేహం పై పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపిపి రెడ్డిపల్లి వెంకటమ్మసాగర్, మిట్టపల్లి శివశంకర్, చెరుకు సైదులు, గుండు పరమేష్‌గౌడ్, రెడ్డిపల్లి వీరస్వామి, చెరుకు శ్రీను,మర్రి రాజు, ఈసం లింగయ్య,బద్దం బిక్షంగౌడ్, మాద సైదులు తదితరులు పాల్గొన్నారు.

## కట్టంగూర్ ఎస్ఐగా ఎం.రవీందర్

కట్టంగూర్,అక్టోబర్ 1,ప్రభాతవార్త



కట్టంగూర్ పోలీస్ స్టేషన్ నూతన సబ్ ఇన్‌స్పెక్టర్‌గా ఎం.రవీందర్ మంగళవారం పదవీబాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు ఇక్కడ ఎస్ఐగా పనిచేసిన నన్నెపంగ శ్రీను నల్లగొండ విఆర్‌కు బదిలీకాగా హైద్రాబాద్ లో టిఎస్ ట్రాన్స్‌కో విజిలెన్స్ విభాగంలో ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న ఎం.రవీందర్ ను కట్టంగూర్ ఎస్ఐగా నియమించారు. దీంతో ఎస్ఐ రవీందర్ మంగళవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈసందర్భంగా ఎస్ఐ రవీందర్ మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయనున్నట్లు వెల్లడించారు. మండలంలో నేరాల అదుపునకు, హైవేపై ప్రమాదాల నివారణకు కృషి చేయనున్నట్లు తెలిపారు.

## గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలి

**మునగాల ప్రభాతవార్త:** గాంధీ జయంతి వేడుకలు గ్రామాల్లో ఘనంగా నిర్వహించాలని తహసిల్దార్ ఆంజనేయులు కోరారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో అక్టోబర్ 2వ తేదీన మహాత్మా గాంధీ జయంతి వేడుకలు అన్ని గ్రామ పంచాయతీలో గ్రామసభలు నిర్వహించాలన్నారు. మాజీ ప్రజాప్రతినిధులు గ్రామ పెద్దలు, యువకులు ఎస్‌హెచ్‌జీ గ్రూపు మహిళలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అన్ని గ్రామాలలో ఉదయం తొమ్మిది నుండి 10 గంటలకు వరకు శ్రమదానంలో పాల్గొనాల్సిందిగా కోరనైనది. ఉపాధి హామీ పథకం పనుల కార్యక్రమం అన్ని గ్రామాలలో చేయటం కొరకు గాను అందరూ పంచాయతీ కార్యదర్శులకు టెక్నికల్ అసిస్టెంట్‌లకు, ఫీల్డ్ అసిస్టెంట్‌లకు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డీటీ సత్యనారాయణ, ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, వెటర్నరీ డాక్టర్ మమత, ఏపీఓ శైలజ కళ్యాణ్, ఏపీఎం నగేష్ పాల్గొన్నారు.

## పాఠశాలలో బతుకమ్మ సంబరాలు

కొండమల్లేపల్లి, అక్టోబర్ 1 ప్రభాతార్త:




మండల పరిధిలోని జడ్పీహెచ్ఎస్, గాజీనగర్ ఎంపీపీఎస్, పెండ్లిపాకల ఎంపీపీఎస్, ప్రభుత్వ పాఠశాలలో రెయిన్‌బోలో ఇంగ్లీష్ మీడియం పాఠశాల, గౌమతి టాలెంట్ హైస్కూల్, శ్రీకృష్ణవేణి టాలెంట్ స్కూల్, సంస్కృతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో బతుకమ్మ పండుగను పురస్కరించుకొని మంగళవారం విద్యార్థులు బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించుకున్నారు. తీరొక్క పూలతో పేర్చుకొని వచ్చిన బతుకమ్మలను విద్యార్థులు పాఠశాల ఆవరణలో ఉంచి బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అని ఆడిపాడి ఆనందంగా గడిపారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా పాఠశాలలో నృత్యాలు చేసి సందడి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఆర్.నాగేశ్వరరావు, చిన ముత్యాలు, సతీష్, ఎం.ఆనంద్ రెడ్డి, కుంభం శ్రీనివాస్ గౌడ్, కట్ట వెంకట్ రెడ్డి, శిరిషరెడ్డి, సుదర్శన్ రెడ్డి, లక్ష్మారెడ్డి, విమల, పర్వీన్ సుల్తానా, డ్యాన్స్ మాస్టర్ చిన్నా, శోభరాణి, ఉమామహేశ్వరీ, నాని తదితరులు పాల్గొన్నారు.

## కేఆర్ఆర్ డిగ్రీ కళాశాలలో చదువుల బతుకమ్మ సంబరాలు

కోదాడ ప్రభాతవార్త:



స్థానిక కెఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుల బతుకమ్మ పేరుతో బతుకమ్మ సంబరాలు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చందా అప్పారావు అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా హాజరైన మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల, కమిషనర్ రమాదేవిలు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి సంవత్సరం బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించుకుంటున్నామన్నారు. చదువులతో పాటు మన సంస్కృతి, సంప్రదాయాలు ఆచార వ్యవహారాలను తెలుసు కొని ప్రతి ఒక్కరం గౌరవించాలన్నారు. పువ్వులను పూజించే సంస్కృతి మన తెలంగాణ సంస్కృతి అని కొనియాడారు. ఆడబిడ్డలు అందరూ ఎంతో సంతోషంగా ఈ పది రోజులు బతుకమ్మను గౌరవంగా పూజిస్తూ సాగనంపుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## న్యూస్ పాఠశాలలో ఘనంగా బతుకమ్మ వేడుకలు


నల్లగొండ, అక్టోబర్ 1 ప్రభాతవార్త:



నల్లగొండ పట్టణంలోని యాటకన్నారెడ్డి కాలనీలోని న్యూస్ పాఠశాలలో మంగళవారం బతుకమ్మ వేడుకలను పాఠశాల ఆడటోరియంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాన్ని పాఠశాల హెడ్మిసెస్ గంట్ల పద్మఅనంతరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠశాలలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వలన విద్యార్థులకు మన సంస్కృతి, సాంప్రదాయాలు తెలుస్తాయని చెప్పారు. మన సంస్కృతిని నేర్చుకొని భావితరాలకు అందించాలని తెలిపారు. నేడు ప్రపంచ దేశాలు మన సంస్కృతిని ఆచరిస్తున్నాయని తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థులు తీసుకవచ్చిన బతుకమ్మలు అందరిని ఆకటుకున్నాయి. ఈ కార క్రమంలో పాఠశాల హెడమిస్ట్రెస్ గంట్ల పద్మ అనంతరెడ్డి, ప్రిన్సిపాల్ అలుగుబెల్లి తిరుమల్ రెడ్డి, కిడ్స్ ప్లేమేట్ ప్రిన్సిపాల్ అలుగుబెల్లి స్పందన, ఉపాధ్యాయులు నగేష్, స్వామి, లక్ష్మణ్, పర్వత్ రెడ్డి, పురుషోత్తంరెడ్డి, అనిల్, కవిత, మాదవి, బిందు, వనజ, సునీత, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఇంటిపై విద్యుత్ తీగలు తెగిపడటంతో ఆస్థినష్టం





కొండమల్లేపల్లి, అక్టోబర్ 1 ప్రభాతవార్త:

కొండమల్లేపల్లి పట్టణంలోని హైదరాబాద్ రోడ్డులో గల వినాయక నగర్ కాలనీలో మంగళవారం మధ్యాహ్నం 33 కెవి విద్యుత్ తీగలు తెగిపడ్డాయి. కాలనీకి చెందిన రఘుమారెడ్డి ఇంటిపై పడటంతో ఇంట్లోని విద్యుత్ తదితర వస్తువులు కాలిపోయి దీంతో లక్ష రూపాయలకు పైగా ఆస్తినష్టం జరిగిందని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. తీగలు తెగిపోయిన సమయంలో మనుషులు ఎవరు లేకపోవడంతో పెను ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ తీగలను తొలగించాలని సంబంధిత అధికారులకు, ప్రజాప్రతినిధులకు కాలనీవాసులు మొరపెట్టుకున్నా స్పందించలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి 33కెవి లైన్ మార్చాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## పాఠశాలలో బతుకమ్మ వేడుకలు

**పెద్దవూర, అక్టోబర్ । ప్రభాతవార్త:** మండలంలోని పొట్టేవానితండా ప్రాథమిక పాఠశాలలో మంగళవారం విద్యార్థినిలు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థినీలు వివిధ పూలను సేకరించి బతుకమ్మ లను అందంగా పేర్చి అలంకరించారు. అనంతరం బతుకమ్మలన చుట్టు పాటలు పాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఇరుమాది పాపిరెడ్డి, సంధ్య, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మునుగోడు వార్త

# జమిలి ఎన్నికల నిర్వహణ రాజ్యాంగ విరుద్ధం

సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యుడు తుమ్మల వీరారెడ్డి

**చిట్యాలరూరల్, అక్టోబర్ 01, ప్రభాతవార్త:** కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం కొన్నేళ్ళుగా చెబుతూ వస్తున్న ఒకే దేశం ఒకే ఎన్నిక అనే నినాదంతో జమిలి ఎన్నికల నిర్వహించేందుకు ఆర్డినేన్సు తీసుకురావటం రాజ్యాంగ విరుద్ధం అని, ఈ విధానానికి కేంద్ర కెబినెట్ ఆమోదం తెలపడం సరైంది కాదని సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు తుమ్మల వీరారెడ్డి అన్నారు. మంగళవారం చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో ఆపార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మహాసభకు ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వాల హక్కులను హరించడానికి ఆర్ఎస్ఎస్ విధానాన్ని ముందుకు తెస్తూ, బిజెపి ప్రభుత్వం బలవంతంగా జమిలీ ఎన్నికల ప్రస్థావనను తెరమీదకు తీసుకువస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. పార్లమెంట్, శాసనసభలతోపాటు సర్పంచ్, ఎంపిటిసి, జెడ్పిటిసి వంటి అన్ని ఎన్నికలను ఒకేసారి నిర్వహించాలనే కేంద్ర ప్రభుత్వం యోజనను సిపిఎం పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నదని తెలిపారు. ప్రతిపక్ష పార్టీలన్ని జమిలి ఎన్నికల పద్దతికి అనుకూలం కాదని చెబుతున్నప్పటికి బిజెపి ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తోందని విమర్శించారు. సీపిఎం సీనియర్ నాయకులు బొంతల చంద్రారెడ్డి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై పన్నుల భారాలు మోపడానికి పోటీపడుతున్నాయన్నారు. రైతుల రుణమాఫీ, రైతు భరోసా విషయంలో స్పష్టమైన వైఖరిని ప్రభుత్వం ప్రజలకు వివరించాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అంతకుముందు పార్టీ జెండాను సీనియర్



నాయకుడు గడ్డం దశరథ రెడ్డి ఎగురవేసి మహాసభను ప్రారంభించారు. అనంతరం అదే గ్రామానికి చెందిన పాల సంఘం మాజీ చైర్మన్ సుర్కంటి మోహన్‌రెడ్డి, నాయకులు మేడి యాదయ్య, అంతటి నర్సింహులు వివిధ పార్టీల నుండి స్వంత పార్టీ సిపిఎంలో చేరారు. వీరికి తమపార్టీ రాష్ట్ర కమిటి సభ్యుడు వీరారెడ్డి, చంద్రారెడ్డి, ఎర్రకండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆపార్టీ నాయకుడు నెల్లికంటి నర్సింహ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటి సభ్యుడు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, మల్లం మహేష్, జిట్ట సరోజ, రూరల్ మండల కార్యదర్శి అరూరి శ్రీను, మండల నాయకులు కత్తుల లింగస్వామి, వివిధ ప్రజా సంఘాల నాయకులు దేశబోయిన సరస్వతి, అరూరి శంభయ్య, సుర్కంటి బుచ్చిరెడ్డి, మామిడి రాములు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిని పేదలకు పంపిణీ చేయాలి

-సిపిఐ(ఎం)

*నార్కట్‌పల్లి, అక్టోబర్ 1 ప్రభాతవార్త*



మండలంలోని యల్లారెడ్డిగూడెం గ్రామంలోని సర్వే.నెం.280లో ఉన్న ఎ.10.09 గుంటల ప్రభుత్వ భూమిని పేదలకు పంచి ప్రభత్వం ఇట్టి కట్టించాలని మాజి వైస్ ఎంపిపి కల్లూరి యాదగిరి ప్రభుత్వాన్ని కోరారు.మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో ఇట్టి భూమిని గ్రామంలో ఉన్నటువంటి పేద ప్రజలను గుర్తించి పంపిణీ చేయాలని సిపిఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో ఎర్రజెండాలు పాతి పోరాటం చేశామని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 1998లో టిడిపి హయాంలో నంద్యాల నరసింహ్మారెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు 200 మందికి పైగా అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నుండి పట్టాలు కూడా జారీ చేశారని గుర్తు చేశారు.కాని కొన్ని అనివార్య కారణాల వల్ల పంపిణీ ఆగిపోయిందని అప్పటినుండి ఇప్పటివరకు అన్ని ప్రభుత్వాలకు స్థలాన్ని పంపిణీ చేయాలని వినతి పత్రాలను ఇస్తున్నామని, ప్రజావాణిలో కూడా ఈ మేరకు వినతి పత్రాన్ని అందించామని తెలిపారు.ఇప్పటికైనా ఈ ప్రభుత్వం సత్వరమే స్పందించి భూమిని పేద ప్రజలకు పంపిణీ చేసి ఇళ్ళు కట్టించాలని యల్లారెడ్డిగూడెం గ్రామ శాఖ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు దండు రవి, కార్యదర్శి దండు నాగరాజు, దండు శంకర్, బొడ్డుపల్లి బాష, బొల్లెద్దు సైదులు, మాదగోని సైదులు, దండు శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## సన్‌షైన్ పాఠశాలలో ఘనంగా ఎంగిలిపువ్వు బతుకమ్మ

*చండూరు రూరల్,1అక్టోబర్,ప్రభాతవార్త:*



స్థానిక సన్‌షైన్ పాఠశాలలో ఎంగిలిపువ్వు బతుకమ్మను మంగళవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థిని,విద్యార్థులు ,ఉపాద్యాయులు అందరూ కలిసి తీరొక్క పువ్వును సేకరించి వాటిని గురించి వివరిస్తూ బతుకమ్మను పేర్చి ఘనంగా నిర్వహించారు.విద్యార్థులు పలు సాంస్కతిక కార్యక్రమాలు , దుర్గాదేవి నవరూపాలను ప్రదర్శిస్తూ అద్భుతమైన నృత్య ప్రదర్శన చేశారు. అదేవిదంగా బతుకమ్మ పాటలతో పాఠశాల డైరెక్టర్ కోడి సుష్మ విద్యార్థిని, విద్యార్తులు అంతా కలిసి బతుకమ్మ ఆడారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కోడి వెంకన్న మాట్లాడుతూ పువ్వులయొక్క విశిష్టతను తెలియజేస్తూ బతుకమ్మ కార్యక్రమాల ద్వారా సమాజ స్పృహ పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాద్యాయినీ ఉపాద్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## గాంధీజీలో ముందస్తు బతుకమ్మ వేడుకలు

*చండూరు,1అక్టోబర్,ప్రభాతవార్త:*




చండూరు మున్సిపాలిటీ పరిధిలో గాంధీజీ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌నందు బతుకమ్మ వేడుకలను మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ట్రస్మా జిల్లా అధ్యక్షుడు ,గాంధీజీ విద్యా సంస్థల చైర్మన్ డా.కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ బతుకమ్మపండుగ ప్రకృతిని ఆరాధించే పెద్దపండుగ అని ,తెలంగాణ రాష్ట్రంలో సంస్కృతి, నాగరికత ,సాంప్రదాయాలు ఉట్టిపడేలా జరుపుకునే పూల పండుగ బతుకమ్మ అని ,ప్రపంచ దేశాల్లో ఉండే తెలుగు వారందరూ ఈ పండుగను ఘనంగా జరుపుకుంటారని తెలిపారు.పండుగ విశిష్టతను, ప్రాముఖ్యతను వివరించారు.అనంతరం పాఠశాల ఆవరణలో విద్యార్థులు బతుకమ్మలను పెట్టి , పాటలు పాడి కోలాటాలు,నృతాలు చేసి బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న,ప్రిన్సిపాల్ సత్య నారాయణమూర్తి, పులిపాటి రాధిక,కందుల కృష్ణయ్య, విజయకుమారి, ఉపాద్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## గీతా విద్యాలయంలో బతుకమ్మ సంబరాలు

*చండూరు,1అక్టోబర్,ప్రభాతవార్త:*




దసరా సెలవులు ప్రారంభం కావడంతో ఒక రోజు ముందుగా మంగళ వారం గీతా విద్యాలయంలో విద్యార్థిని విద్యార్థులు అశ్వయుజ మాసంలో లభించే రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి విద్యార్థులు ఉపాద్యాయినీలు బతుకమ్మ ఆటపాటలతో పండుగ వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ,ప్రిన్సిపల్ పోలోజు నరసింహచారి మాట్లాడుతూ తెలంగాణ వచ్చిన తరువాత బతుకమ్మ పండుగయొక్క ప్రాధాన్యత,ఆధరణ పెరిగిందని చోళ రాజు ధర్మాంగదుని యొక్క కూతురే ఈ బతుకమ్మ అని,గౌరీదేవిగా,లక్ష్మిదేవిగా తెలంగాణలో ఈ పండుగ జరుపుకోవడం వెనుక వేల ఏండ్ల చరిత్ర ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు,మహిళా ఉపాద్యాయులు,స్థానికంగా ఉంటున్న విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పంచాయతీల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలి

**సంస్థాన్‌నారాయణపురం, అక్టోబర్ I ప్రభాతవార్త** 2019 నుంచి 2024 వరకు చేపట్టిన అభివృద్ధి నిధులను వెంటనే చెల్లించాలని కోరుతూ అల్లందేవిచెర్వు గ్రామ మాజీ సర్పంచు సుర్వి యాదయ్యగౌడ్ మంగళవారం జిల్లా కలెక్టర్‌కు సమర్పించిన వినతిపత్రంలో కోరారు. సర్పంచులు పదవిలో ఉన్న సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడం కోసం అప్పులు చేసి పనులు చేయించారని, పదవి కాలం ముగిసినా బిల్లులు రాకపోవడం దారుణమన్నారు. ఇప్పటికైనా స్పందించి బిల్లులను మంజూరు చేయాలని కోరారు.

## అక్టోబర్ 2 గాంధీ జయంతే కాదు... మరెన్నో విషయాలున్నాయ్ కదా!!

*చిట్యాల రూరల్, అక్టోబర్ 01, ప్రభాతవార్త:*

దేశవ్యాప్తంగా ప్రతి సంవత్సరం అక్టోబర్ 2వ తేదిన జాతిపిత మోహన్‌దాస్ కరంచంద్ గాంధీ (మహాత్మాగాంధీ) జయంతి అని దేశమంతా తెలుసు కానీ ఈ మహానీయుడి జన్మదినం రోజుననే మరెన్నో ప్రత్యేకతలు ఉన్నాయని తెలుసా... మహాత్మా గాంధీ జయంతిని అంతర్జాతీయ అహింసా దినోత్సవంగా జరుపుకొంటారు. దీనిని 2007లో ఐక్యరాజ్య సమితిచే గుర్తించబడిన స్మారక దినం. జాతిపిత జయంతినాడే మచ్చలేని నాయకుడు, కేంద్ర తొలి రైల్వే మంత్రి దేశ రెండో ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రి జయంతి కూడా ఇదే రోజు. ఈ ఇద్దరు మహానీయులు జన్మించిన సంవత్సరాలు వైరైనా తేదీలు మాత్రం ఒక్కటే కావడం విశేషం. ఇక స్వాతంత్ర్యోద్యమ చరిత్రలో విదేశి వస్తు బహిష్కరణ కీలక పోషించింది. గాంధీజి పిలుపు మేరకు భారతీయులు ఖాధీ దుస్తులు ధరించి స్వాతంత్ర్య సంగ్రామానికి మద్దతుగా నిలిచారు. ఈ నేపథ్యంలో మహాత్ముడి జయంతిని జాతీయ ఖాదీ దినోత్సవంగా నిర్వహిస్తున్నారు. ఇదే రోజున మాదకద్రవ్య వినిమయ వ్యతిరేక దినంగాను చేసుకుంటారు. అక్టోబర్ 2 నుంచి 8వ తేది వరకు దానోత్సవ (జాయ్ ఆఫ్ గివింగ్) వారంగా జరుపుకుంటారు. పేదవారికి ఉన్నవారు తోచినంత దానం చేయడమే ఈ ఉత్సవాల సందేశం. దాతృత్వం, గొప్పదనాన్ని తెలియజేయాలనే సంకల్పంతో 2009లో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

## మల్టీపర్పస్ వర్కర్లకు వైద్య పరీక్షలు

*పెద్దవూర, అక్టోబర్ I ప్రభాతవార్త:*

జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఆదేశాల మేరకు మండల పరిషత్ కార్యాలయంలో గ్రామపంచాయతీ మల్టీపర్సస్ వర్కర్లకు వైద్య పరీక్షలు నిర్వహించి అనంతరం మందులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ కె.నగేష్, సిబ్బంది, ఎంపీడీవో ఉమాదేవి, ఎంపీవో సుధీర్ కుమార్, గ్రామపంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## రుణమాఫీ సర్వే పరిశీలన

**సంస్థాన్‌నారాయణపురం, అక్టోబర్ I ప్రభాతవార్త** సంస్థాన్ నారాయణ పురం మండలంలో రైతు రుణమాఫీ కోసం చేపట్టిన సర్వేను భువనగిరి ఎడిఎ వెంకటేశ్వర్‌రావు మంగళవారం సందర్శించి పరిశీలించారు. క్షేత్ర స్థాయి పరిశీలనలో భాగంగా మండలంలోని పుట్టపాక గ్రామంలోని పంట పొలాలను సందర్శించి రైతులతో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో ఎంఎఓ ఎస్.పావని, ఎఈఓలు సైదులు, శివకుమార్, నవీన్, స్వప్నిక, సోమప్ప, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

# డిఎస్సీ ఫలితాలలో స్పెషల్ ఎడ్యుకేషన్ ఎస్‌జిటి నందు మొదటి ర్యాంకు సాధించిన సిహెచ్. భారవి

*కేతేపల్లి, అక్టోబర్ 01, ప్రభాతవార్త:*

కేతేపల్లి మండలం వనరుల కేంద్రం భవిత సెంటర్‌లో కాంట్రాక్టు ఉద్యోగిగా జాబ్ చేస్తున్న సిహెచ్. భారవికి డిఎస్సి ఫలితాలలో స్పెషల్ ఎడ్యుకేషన్ ఎస్‌జిటి నందు జిల్లా మొదటి ర్యాంకు సాధించడం జరిగింది. నల్లగొండ పట్టణానికి చెందిన మారయ్య (లేట్) నవనీత కుమారుడైన సిహెచ్ భారవి స్పెషల్ ఎడ్యుకేషన్ విద్యను అభ్యసించి అనేక మండలాల్లో సిడబ్ల్యూఎస్ఎన్ విద్యార్థులకు ఇంక్లుజివ్ ఎడ్యుకేషన్ రిసోర్స్ పర్సన్‌గా సేవలందిస్తూ ప్రస్తుతం గత ఏడు సంవత్సరాలుగా కేతేపల్లి మండల భవిత సెంటర్‌లో విధులు నిర్వహించడం జరుగుతుంది. ఇతను ఎంతో మంది సిడబ్ల్యూఎస్ఎన్ విద్యార్థులకు ఆటపాటలతో వారికి అర్థమయ్యే రీతిలో బోధన చేయడం జరిగింది. సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగిగా చాలీచాలని వేతనం అందుతున్న మొక్కువోని ధైర్యంతో ముందడుగు వేయడం జరిగింది.



నిన్న ప్రకటించిన డిఎస్సి ఫలితాలలో స్పెషల్ ఎడ్యుకేషన్ ఎస్‌జిటి నల్లగొండ జిల్లా నందు మొదటి ర్యాంకులో నిలవడం జరిగింది. ఈసందర్భంగా మండల విద్యాధికారి రాజేంద్రప్రసాద్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు లాజరస్, మండల ఉపాధ్యాయులు, ఐఈఆర్‌పి సునీత, సిఆర్‌పిలు కంచర్ల మహేందర్, ఆవుదొడ్డి మల్లయ్య, మండల వనరుల సిబ్బంది తాడోజు హరి, పొన్న సైదులు, రాజేందర్ ఇతరులు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

## పురుగుమందుల కొనుగోలులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు

*కేతేపల్లి, అక్టోబర్ 01,ప్రభాతవార్త:*



కేతేపల్లి మండల కేంద్రంలో ఉన్న రైతు వేదిక నందు రైతునేస్తం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండలం లోని వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పురుషోత్తం రైతులు పురుగుల మందులు కొనుగోలు సమయంలో తప్పనిసరిగా పురుగుల మందు డబ్బాలపై ఉన్న సమాచారాన్ని పరశీలించి కోనాల్సిందిగా తెలిపారు. పురుగుమందులు తగిన మోతాదులోనే వాడాలని తెలియజేశారు. రైతులు పురుగుమందులు పిచికారి సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకొని తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో వ్యవసాయ అధికారి పురుషోత్తం, ఏఈఓ బాలరాజ్, నాగరాజు, ఉమేష్, వివిధ గ్రామాల నుండి వచ్చిన రైతు సోదరులు పాల్గొన్నారు.

## పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరలను అదుపు చేయాలి

*చిట్యాల, అక్టోబర్ 01, ప్రభాతవార్త:*



పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరలను అదుపు చేయాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. కొంతమంది వ్యాపారస్తులు సరుకులను నిల్వచేసుకొని కృత్రిమ కొరతను సృష్టించి అధిక ధరలు అమ్ముతున్నారని విమర్శించారు. అట్టి వారిపై సంబంధిత అధికారులు నిఘా లేకపోవడంతో అక్రమార్కులు ధర్మం పెంచుతున్నారని అన్నారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు లొడంగి శ్రవణ్‌కుమార్, పార్టీ మండల కార్యదర్శి ఎండి అక్బర్, ఎస్‌కె. షరీఫ్, దేశగోని బాలరాజు, వెంకన్న, దేవేందర్ తదితరులు ఉన్నారు.

## వయో వృద్ధులకు ఆర్థిక సహాయం

*చిట్యాల, అక్టోబర్ 01, ప్రభాతవార్త:*



వయో వృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మున్సిపాలిటీలోని ఠాగూర్ విద్యాలయంలో పలువురు వృద్ధులను శాలువాలతో సత్కరించి పండ్లను అందజేశారు. ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ పెద్ది నరేందర్ మాట్లాడుతూ వయో భారంలో ఉన్న వారిని ఆనందంగా ఉండేలా ఆయా కుటుంబాలు చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, పెద్ది పద్మ,నమ్ముల ఆనంద్‌కుమార్,షేక్ షమీం, జుబేదా, స్వాతి, ధనలక్ష్మి, ఎస్.జ్యోతి, ఆర్. రమాదేవి, కె.మౌనిక, సిహెచ్ ప్రసన్న, ఎస్.కీర్తి, ఆసియా, ఏన్. మాధవి, తదితరులు పాల్గొన్నారు.

## భవిత కేంద్రంలో ఘనంగా బతుకమ్మ పండుగ

*చిట్యాల, అక్టోబర్ 01, ప్రభాతవార్త:*



స్థానిక జెడ్పి ఉన్నత పాఠశాల ఆవరణలో గల భవిత కేంద్రంలో బతుకమ్మ పండుగ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు ఉపాధ్యా యులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంబటి సత్తయ్య, భవిత కేంద్ర ప్రత్యేక ఉపాధ్యాయులు బోయ శ్రీనివాస్, ఆవుల గీత, వరలక్ష్మి, సరిత, ప్రవళిక,జాన్ కిషోర్, యాదమ్మ, తదితరులున్నారు.

## “మనం” ద్వారా అన్నదానం

*నార్కట్‌పల్లి, అక్టోబర్ 1 ప్రభాతవార్త*

గత 35 రోజులుగా పేద వారికి ప్రతి రోజు అన్నదానం చేస్తున్న మనం స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య మంగమ్మల పుత్రుడు బత్తుల సాయి గౌడ్ మంగళవారం 100 మంది నిరుపేదలకు, నిస్సహాయులకు, బాటసారులకు అన్నదానం చేశారు. ఎవరైనా ఈ అన్నదానం కార్యక్రమంలో ఎవరైనా పాలుపంచు కోవాలంటే ముందుకు రావచ్చని మనం స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు ధైద నాగరాజు అన్నారు.కార్యక్రమంలో మాజి సర్పంచ్ పుల్లెంల అచ్చాలు, సట్టు సత్తయ్య, ఐతరాజు యాదయ్య, సిలివేరు రమణ, మాదాసు నర్సింహ్మా, శ్రీపతి గణేష్, దాతల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.






## విద్యాప్రమాణాల పెంపుకు వర్క్‌షాప్

*నార్కట్‌పల్లి, అక్టోబర్ 1 ప్రభాతవార్త*

విద్య, పరిశోధనల ప్రమాణాలను పెంపొందించేందుకు మహాత్మాగాంధి విశ్వవిద్యాలయం ఆడిట్ సెల్ మరియు క్రిస్ప్ (సెంటర్ ఫర్ రిసర్చ్ ఇన్ స్కీమ్స్ అండ్ పాలసీస్) న్యూఢిల్లీ సంయుక్త ఆధ్వర్యంలో విశ్వవిద్యాలయ అధ్యాపకులు మరియు అనుబంధ కళాశాలల ప్రిన్సిపాళ్ళకు ఈ నెల 3న విశ్వవిద్యాలయంలోని ఆర్ట్స్ కళాశాల కాన్ఫరెన్స్ హాల్‌లో ఉదయం 10.30 నుండి ఒకరోజు వర్క్‌షాపును నిర్వహిస్తున్నట్లు విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య అలువాల రవి ఒక ప్రకటనలో తెలిపారు.కార్యక్రమానికి కళాశాలల ప్రిన్సిపాళ్ళు తప్పకుండా హాజరు కావాలని తెలిపారు.

**దసరా సెలవులు :** దసరా పండుగ సందర్భంగా అక్టోబర్ 3 నుండి 13 వరకు విశ్వవిద్యాలయానికి దసరా సెలవులను ప్రకటించారు రిజిస్ట్రార్ .బుధవారం ఈ మేరకు సర్క్యులర్‌ను జారీ చేసి పండుగ రెండు రోజులు మినహా మిగతా అన్ని కార్యాలయాలు యధావిధిగా పనిచేస్తాయని తెలిపారు.

## తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ

*నార్కట్‌పల్లి, అక్టోబర్ 1 ప్రభాతవార్త*



తెలంగాణ సంస్కృత సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ , పూలనే దేవతగా కొలిచే ఘనమైన సాంప్రదాయం మనదిని మహాత్మాగాంధి విశ్వవిద్యాలయ అధ్యాపకులు కొప్పుల అంజిరెడ్డి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా॥మద్దిలేటి విద్యార్థులను ఉద్దేశించారు.మంగళవారం విశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన బతుకమ్మ సంబురాలను నిర్వహించారు.సైన్స్, ఆర్ట్స్ కళాశాలలు, బిజినెస్ మేనేజ్మెంట్ కళాశాల, పరీక్షలు, పరిపాలనా విభాగాల ఆధ్వర్యంలో పూలతో బతుకమ్మలను తయారు చేసి ఆటపాటలతో బతుమ్మను పూజించారు.ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయిన అంజిరెడ్డి, మద్దిలేటి లు మాట్లాడుతూ ప్రకృతిలో జరిగే మార్పులను, పంట దశలను ఆడ పడచులకు ప్రతీకాత్మకంగా సాంప్రదాయ రీతిలో సంస్కృతిగా తెలంగాణా సమాజం జరుపు కుటుందన్నారు.నేడు తెలంగాణ అస్తిత్వ చిహ్నంగా నిలిచిందన్నారు.అనంతరం వివిధ విభాగాల ఆధ్వర్యంలో బతుకమ్మలను తయారు చేసిన అధ్యాపకులు, విద్యార్థులను అభినందించి బహుమతులను కూడా ప్రధానం చేశారు.కార్యక్రమంలో వివిధ కళాశాల ప్రిన్సిపల్‌లు డా॥ ప్రేమ్ సాగర్, డా॥ వెంకట రమణారెడ్డి, అరుణ ప్రియ, డా॥ఉపేందర్ రెడ్డి, డా॥దోమల రమేష్, మాధవి, అధికారులు ఎన్.శేఖర్, డా॥ఒగ్గు సైదులు, డా॥శ్రీనివాస్, హరికిషన్ రావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు హాజరయ్యారు.

# కార్పెంటర్స్‌కు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

## - ధూళిపాల

నేరేడుచర్ల అక్టోబర్ 1 ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్రంలో కార్పెంటర్స్‌కు కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని బిసి హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధూళిపాల ధనుంజయనాయుడువిజ్ఞప్తి చేశారు. మంగళవారం నేరేడుచర్లలో జరిగిన ఉమ్మడి నేరేడుచర్ల మండల కార్పెంటర్స్ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కేవలం చేతి వృత్తిని నమ్ముకొన్న కార్పెంటర్స్ ఆర్థిక బాధలు ఎదుర్కొంటున్నారని, ప్రభుత ్వం వీరిని ఆదుకోవాలని, 50 సంవత్సరాలు నిండిన కార్పెంటర్ ్స పని చేయలేకపోతున్నారని అందుకు వారికి నెలకు రూ.5 వేలు పెన్షన్ అందించాలని, డిజిటల్ ఆరోగ్య కార్డులు అందించి ఆదుకోవాలని, పట్టణ ప్రాంతాల్లోను, గ్రామీణ ప్రాంతాల్లోను ఇండ్లు లేని కార్పెంటర్లను గుర్తించి అందరికీ ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని, పిల్లలకు ఉచిత విద్య అందించాలని, చదువు ఉండి అర్హత కలిగిన నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కింద బా ్యంకులతో సంబంధం లేకుండా రుణాలు అందించాలని కోరారు. ఈ సమావేశానికి తునికిపాటి మల్లాచారి అధ్యక్షత వహించగా నాయకులు బొడ్డుపల్లి సుందరయ్య, తునికిపాటి జగన్నాధచారి, సూరోజు వెంకటేశ్వర్లు, వజ్రాల లింగాచారి, చిలకరాజు శ్రీను, కొమ్రరాజు వెంకట్, సతీష్, శంకరాచారి, జానకిరాములు, శ్రీనివాసాచారి, శివ, వెంకన్న, నర ్సయ్య పాల్గొన్నారు.

# కష్టపడి జీవితంలో ఎదగాలి

**స్వామి వివేకానంద, భగత్‌సింగ్‌ల ఆలోచనలను యువత అనుసరించాలి**

**జిల్లా అదనపు కలెక్టర్‌బిఎస్ లత**

ప్రభాతవార్త, సూర్యాపేట :




యువత నచ్చిన రంగంలో కష్టపడి జీవితంలో ఎదగాలని జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత అన్నారు. సోమవారం సూర్యాపేట లోని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కాలేజీ ఆడిటోరియం నందు జిల్లా యువజన మరియు క్రీడా నిశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి యువజనోత్సవాలు 2025లో ముఖ్య అతిథిగా జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత పాల్గొని స్వామి వివేకానంద ఫోటోకి పూలమాల వేసి, జ్యోతి ప్రజల్వన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ యువతకి ఆదర్శంగా ఉండే స్వామి వివేకానందని, భగత్ సింగ్‌లను స్మరించుకుంటూ వారి ఆలోచనలను యువత అనుసరించాలని అన్నారు. దేశంలో నిరక్షరాస్యత, మూడ నమ్మకాలు ఎక్కువగా ఉన్నాయని యువత వాటిపై ప్రజలోకి వెళ్లి సందేహాలు తొలగించాలని, 35 సంవత్సరాలు వచ్చే సరికి కుటుంబ బాధ్యతలు ఎక్కువగా ఉంటాయి కాబట్టి 15-20 సంవత్సరాల వయస్సు నుండే యువత సక్రమంగా ఆలోచించి జీవితంలో ఎదగాలని, సోషల్ మీడియా లాంటి వాటిని దూరంగా ఉండాలని ఈ సందర్భంగా అన్నారు. ఇష్టంగా చేస్తే ఎంత కఠినమైన పని కూడా కష్టం అనిపించదు అని గొప్ప వారి చరిత్రలు తెలుసుకొని వారు ఎలా ఎదిగారో యువత కూడా వారి మార్గంలో నడుచుకుంటూ ఉన్నత శిఖరాలను అదిరోహించాలని అదనపు కలెక్టర్ అన్నారు. యువత ఆది గురువు శంకరాచార్య చెప్పిన మానవసేవయే మాధవ సేవ సూక్తిని అనుసరించాలనని, అలాగే యువత చదువుతో పాటు సాహిత్యం, సాంస్కృతిక కార్యక్రమాలు ఆటలు, కవిత్వం మొదలగు అన్ని రంగాలలో రాణిస్తేనే పరిపూర్ణంగా ఉంటుందని అదనపు కలెక్టర్ అన్నారు. తదుపరి వివిధ పాఠశాలల నుండి, కళాశాలల నుండి వచ్చిన విద్యార్థులచే ప్రదర్శించిన సైన్స్ మేళా ని వీక్షించారు. జిల్లా యువజనోత్సవాలు లో భాగంగా నిర్వహించిన జానపద నృత్యం, జానపద గేయం పోటీలలో అత్యున్నత ప్రతిభ చూపెట్టిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో జిల్లా యువజన మరియు క్రీడా అధికారి జి. రాంచందర్‌రావు, శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కెప్టెన్ డాక్టర్ వెంకటేష్, అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వయోవృద్ధులను గౌరవించాలి

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ తెలిపారు.**

ప్రభాతవార్త, సూర్యాపేట :



ప్రతి ఒక్కరూ వయోవృద్ధులను గౌరవంగా చూడాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరం నందు జిల్లా సంక్షేమ శాఖ ద్వారా అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కలెక్టర్ అదనపు కలెక్టర్ బిఎస్ లతతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ తేజస్ మాట్లాడుతూ తల్లిదండ్రుల పోషణ, సంరక్షణ చట్టంపై అవగాహన కలిగి ఉండాలని, వయోవృద్ధులు ఆరోగ్యం, ఆస్తిని ఎప్పుడు కాపాడుకోవాలని కలెక్టర్ తెలిపారు. సూర్యాపేట పట్టణంలో వయోవృద్ధుల సంక్షేమం కొరకు భవన నిర్మాణనాన్ని డిసెంబర్ కల్లా పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. వయోవృద్ధుల కొరకు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి నందు ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేస్తామని, వయోవృద్ధులు ఆస్పత్రికి వెళ్లినప్పుడు వారిని సంప్రదించాలని కలెక్టర్ కోరారు. ఈ సారి జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో చాలా మంది తమను కొడుకులు పోషించడం లేదని తల్లిదండ్రులు రావడం చాలా బాధ వేసింది అని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. ప్రతి శుక్రవారం వయోవృద్ధులు ఆర్డీవో కార్యాలయంలో తమ సమస్యలపై దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు. వయోవృద్ధుల సమస్యలను మెయింటెనెన్స్ ఆర్డీవోలు చూస్తారని వారి ఆస్తి, భూముల మార్పిడి జిల్లా అప్పిలేట్ ట్రిబ్యునల్స్ కలెక్టర్‌తో సమస్యలు పరిష్కరించినట్లు తెలిపారు. ప్రతి రెవెన్యూ డివిజన్‌కి ఒక కమిటీ ఏర్పాటు చేసి వయోవృద్ధుల సమస్యలను సత్వరం పరిష్కరిస్తామని కలెక్టర్ తేజస్ అన్నారు. వయోవృద్ధులకు నిర్వహించిన ఆటలపోటీలలో గెలుపొందినవారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న వయోవృద్ధులందరికీ కలెక్టర్ స్వయంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో డిడబ్ల్యూఓ నర్సింగరావు, ఆర్డిఓ వేణుమాధవ్ డిఎస్పీ రవికుమార్, వయోవృద్ధుల సంఘం అధ్యక్షులు రాంబాబు, సెక్రెటరీ అమీర్ ఖాన్, ఓల్డ్ ఏజ్ హోమ్ ఇన్చార్జ్ సత్యనారాయణ, విజయమ్మ, సావిత్రమ్మ, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# స్వచ్ఛ హుజూర్‌నగరే లక్ష్యం

హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 1 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ మున్సిపాల్టీలో పచ్చదనం, పరిశుభ్రతతో స్వచ్ఛ హుజూర్‌నగర్‌గా మార్చడమే లక్ష్యమని మున్సిపల్ కమీషనర్ షేక్ యాకూబ్ పాషా అన్నారు. మల్గళవారం స్వచ్ఛత హిసేవ 2024 కార్య క్రమంలో భాగంగా పట్టణ పరిధిలోని రామస్వామి గట్టు వద్ద ఇందిరమ్మ గృహాల పరిసరాలను సిబ్బంది పాల్గొని శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక ్కరు తమ ఇంటితోపాటు ఇంటి పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. రోడ్ల మీద చెత్తను వేయకుండా మున్సిపాల్టీ ట్రాక్టర్లలో చెత్తను వేసి పరిసరాల పరిశు భ్రతను కాపాడుతూ అంటు వా ్యధులకు దూరంగా జీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ అశోక్, వార్డు అధికారులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మట్టపల్లిలో ఘనంగా ప్రారంభమైన పవిత్రోత్సవాలు

మఠంపల్లి అక్టోబర్ 1 ప్రభాతవార్త



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి పుణ్యక్షేత్రంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి భక్త ప్రహ్లాద సహిత యోగానంద లక్ష్మిన రసింహస్వామికి ప్రవాహ్నిక దీక్షగా వైఖానస శా స్త్రానుసారం జరుగ ుతున్న పవిత్రోత్సవాల్లో భాగంగా మంగళవారం ఆలయంలో ప్రత్యేక పూజలు, అర్చనలు కను ్నలపండువగా జరిగాయి. ఉదయమం 8 గంటలకు ఆలయంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవాచనం, వాస్తుపూజ, వాస్తుప ోమం, పర్యగ్నికరణం, పంచగవ్య ప్రోక్షణ, అగ్నిమధనం, శివావిహ రణం, అశల్యహోమం, అగ్నిప్రతిష్టాపన, పవిత్రములకు శుద్ధి, హరిద్రోదక ప్రోక్షణ, సప్తదశ కుంభాసాధన, ఆవాహన, అభిమర్శన, నీరాజన మంత్రపుషాలు, రామా యణ, భాగవత సూర్య నమస్కారాలు, పారాయణములు, సాయ ంత్రం 7 గంటలకు అగ్నిధ్యానం, శయ్యావేది ప్రకల్పనం, పవిత్ర ఆవాహనం, పంచశయ్యాది వాస ములు, ద్వాదశ సూక్త పఠనం, అభిమంత్రణ, సుదర్శన యంత్రస్థాపన, అష్ట మంగళ పంచాయద స్థాపన, హౌద్ర ప్రశంసనము, బలిహరణ, రామాయణాది ఇతిహాస నివేదన, నీరాజన మంత్రపుష్పములు తదితర కార్య క్రమాలను యాజ్ఞి క నిర్వాహకులు ఆగమ ప్రవర బొర్రా వాసుదేవాచార్యులు, ముత్తారం గ్రామంవారి ఆధ్వ ర్యంలో ఆలయ అర ్చకులు అత్యంత వైభవంగా నిర్వహించారు. పవిత్రోత్సవాల సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వేలాదిగా భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి స్వామివారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, ఆలయ కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, తూమాటి శ్రీనివాసాచార్యులు, ఫణిభూషణ మంగాచార్యులు, పద్మనాభాచారు ్యలు, బదరీ నారా యణ చారు ్యలు,లక్ష్మినరసింహమూర్తి, ఆంజనేయాచార్యులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలి

## నెమ్మాది వెంకటేశ్వర్లు

పెన్‌పహాడ్,1అక్టోబర్,ప్రభాతవార్త:



ప్రజలకు ఇచ్చిన హామీలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే అమలు చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. మంగళవారం మండల పరిధిలోని చీదెళ్ల గ్రామంలో ఆ పార్టీ శాఖ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పేదల పక్షాన నిరంతరం పోరాడేది ఒక్క ఎర్రజెండా పార్టీ మాత్రమేనని అన్నారు.ప్రపంచం మొత్తం ఎర్రజెండావైపు చూస్తుందని అందులో భాగంగానే శ్రీలంకలో కమ్యూనిస్టు పార్టీ అధికారంలోకి వచ్చిందని అన్నారు. కేంద్రం ప్రభుత్వం అధికారం నిలబెట్టు కోవడంకోసం ఒకే భాష,ఒకే మతం,ఒకే ఎన్నిక ,ఒకే పన్ను,ఒకే జాతి అనే నినాదాన్ని తీసుకువచ్చి రాచరిక ప్రభుత్వాన్ని తీసకువచ్చేందుకు కుట్ర చేస్తుందన్నారు.రోడ్ల మరమ్మత్తులు, బీట్ రూట్ రోడ్లు, అర్హులైనవారికి డబుల్ బెడ్‌రూం పట్టాలు పంచి పెట్టాలని మహాసభలో తీర్మానం చేసినట్లు తెలిపారు.ఈ మహాసభకు మడ్డి అంజిబాబు ,గుర్రం గోపాల్‌రెడ్డి, అధ్యక్షత వహించగా, పార్టీ మండల కార్యదర్శి రణపంగ కృష్ణ, జిల్లా కమిటి సభ్యులు చిన్నపంగి నరసయ్య, మండల కమిటి సభ్యులు బొమ్మిడి గోపిరెడ్డి,పార్టీ సభ్యులు వెన్న వెంకట్‌రెడ్డి,చినపంగి లచ్చయ్య, నలుబోలు వెంక ట్‌రెడ్డి,కొండమీది గోపయ్య, కొండమీది వెంకన్న, తాడూరు రాములు, బొల్లం భిక్షం, నలబోలు,చిన్న వెంకట్‌రెడ్డి, హాజరయ్యారు. అనంతరం నూతన సిపిఎం పార్టీ శాఖ కార్యదర్శిగా కొండమీది రాములును ఏకగ్రీవంగా ఎన్నుకున్నామని తెలిపారు.

# విద్యా సంస్థల్లో ఉత్సాహంగా బతుకమ్మ వేడుకలు

*చిట్యాల రూరల్, అక్టోబర్ 01, ప్రభాతవార్త:*

తెలంగాణ సంస్కృతికి ప్రతీకైనా బతుకమ్మ వేడుకలను చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామంలోని జెడ్పి ఉన్నత పాఠశాల, సౌమ్య విద్యామందిర్ వెలిమినేడులోని విజయవాణి విద్యానికేతన్, ఏపూర్‌లోని సౌమ్య విద్యామందిర్ పాఠశాలల్లో మంగళవారం ఘనంగ జరుపుకున్నారు. వివిధ రకాల పువ్వులతో బతుకమ్మలను అందంగా అలంకరించారు. విద్యార్థినిలు సంప్రదాయంగా పేర్చిన బతుకమ్మల చుట్టూ సంప్రదాయమైన పాటలు పాడారు. బతుకమ్మ ఆడుతూ సందడి చేశారు. ఈ సందర్భంగా ఎంఈవో పానుగోతు సైదానాయక్, సౌమ్య విద్యా మందిర్ డైరక్టర్ బొడిగె రవీందర్, కరస్పాండెంట్ అరూరి రాజు, ప్రిన్సిపల్ వలిగొండ శంకర్, సిలివేరు నరేష్, బొడిగె విజయ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను అందిపుచ్చుకొని ముందుకు సాగాలన్నారు. బతుకమ్మ పండుగ విశిష్టతను విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థులతో కలిసి బతుకమ్మ ఆడారు. విద్యార్థినిల నృత్యాలు చూపరులను ఆకట్టుకున్నాయి. బతుకమ్మలను అందంగా పేర్చిన విద్యార్థులకు బహుమతులను అంద జేశారు.



అనంతరం బతుకమ్మలను నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బొడిగె రాణి, రుద్రారపు లావణ్య, మునుకుంట్ల వేణు, ఈరమల్ల లూసిక, మునుకుంట్ల స్వాతి, బండ శేఖర్, ఉమ్మెంతల ఉమాశంకర్, యాకారి యాదయ్య, బెల్లంకొండ రాజేశ్వరి, పట్టేటి రమేష్, జివాజి మమత, సుక్క కవిత, మహ్మద్ జావేద్, స్వరూప, సంగీత, స్రవంతి, సుజాత, ప్రవళిక, సుమలత, ఇందిర, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.





# సతీసమేత గాంధీ విగ్రహం... చిన్నకాపర్తి ఆదర్శం

*చిట్యాల రూరల్, అక్టోబర్ 01, ప్రభాతవార్త:*

సాధారణంగా చాలా గ్రామాల్లో, పట్టణాల వీధుల్లో, కూడళ్లలో జాతిపిత మోహన్ దాస్ కరంచంద్ గాంధీ (మహాత్మా గాంధీ) విగ్రహాన్ని మనం చూస్తుంటాం. కానీ గాంధీజితో కలిసున్న ఆయన సతీమణి కస్తూర్బాగాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవడం మనకు అరుదుగా కనిపిస్తుంటాయి. కానీ చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామంలో మహాత్మా గాంధీతో పాటు ఆయన సతీమణి కస్తుర్బా గాంధీ ఉన్న రెండు విగ్రహాలను గ్రామస్తులు ప్రతిష్టించి ప్రత్యేకతను చాటుకున్నారు. గ్రామంలోని ఆకర్షనీయమైన విగ్రహాలు చూపరులను ఆకట్టుకున్నాయి. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన కొన్నాళ్లకు సతీసమేతంగా గాంధీ విగ్రహాలను ప్రతిష్టించి నాటి స్వాతంత్ర్య సమరయోధులతో మహాఅన్న సంతార్పణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు కుటుంబీకులు, గ్రామస్తులు తెలిపారు. భారత స్వాతంత్ర్య పోరాటంలో గాంధీకి సహకారమందించిన కస్తుర్బా గాంధీ విగ్రహాన్ని సైతం ఏర్పాటు చేసుకున్న చిన్నకాపర్తి గ్రామం పలు గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తోంది. కాలక్రమేణా విగ్రహాలు అక్కడక్కడ దెబ్బతిన్నాయి. దీంతో అప్పటి నుంచి



సర్పంచి విగ్రహాలకు మరమ్మతులు చేయించి రంగులద్దారు. విగ్రహాల వద్ద దిమ్మెను నిర్మించి జాతీయ జెండాలోని మూడు రంగులను వేయించారు. ప్రతి సంవత్సరం గణతంత్ర, స్వాతంత్ర్య దినోత్సవం, గాంధీ జయంతి వేడుకలసందర్భంగా ఈ విగ్రహాల వద్ద గ్రామస్తులు కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు. విజయదశమి రోజున విగ్రహాలకు పూలమాలలు వేసి జమ్మికి ఊరేగింపుగా వెళ్ళడం ఆనవాయితీగా కొనసాగుతూ వస్తోంది.

## గ్లోబల్ యాక్షన్ టీం అవార్డు అందుకున్న డాక్టర్ అనితారాణి పుల్లారావు

*నల్లగొండ, అక్టోబర్ 1 ప్రభాతవార్త:*

గ్లోబల్ యాక్షన్ టీం అవార్డును స్కిన్ స్పెషలిస్ట్ డాక్టర్ అనితారాణి, నేత్ర వైద్య నిపుణుడు డాక్టర్ పుల్లారావులు సోమవారం అందుకున్నారు. గత సంవత్సరం నల్లగొండ జిల్లాలో లయన్స్ క్లబ్ ద్వారా సేవలందించేందుకు డాక్టర్ అనితారాణి, డాక్టర్ పుల్లారావులకు గ్లోబల్ యాక్షన్ టీం అవార్డు లభించింది. ఈ అవార్డును ఖమ్మం జిల్లా పాల్వంచలో జరిగిన లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల అవార్డు నైట్ కార్యక్రమంలో అందుకున్నారు. ఈ అవార్డును మాజీ గవర్నర్ ఎల్ఎన్ సీహెచ్ శివప్రసాద్ ప్రస్తుత గవర్నర్ యారాల ప్రబాకర్ రెడ్డి, తీగల మోహన్‌రావు, కెవి ప్రసాద్, కోటేశ్వర్‌రావు, మోహన్ రెడ్డి, కాపా మురళీకృష్ణ, మోత్కుర్ మురళీధర్‌రావు చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నల్లగొండ లయన్స్ క్లబ్‌కు అనేక అవార్డులు సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మదన్‌మోహన్ రేపాల, శంకర్ రెడ్డి, ఎర్రమాద శ్రీనివాస్, అశోక్ రెడ్డి, సతీష్ కుమార్ కోడే, ఊరుకొండ ప్రభాకర్ రెడ్డి, సామ సంజీవరెడ్డి, పాయల్ నాగేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులు చదువుతో పాటు సంస్కృతిక విలువలు పాటించాలి

*హాలియా, ప్రభాతవార్త. అక్టోబర్ 1:*

విద్యార్థులు చదువుతో పాటు సంస్కృతిక విలువలను కాపాడాలని హాలియా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రదానోపాద్యాఽయులు గుండా కృష్ణమూర్తి అన్నారు. మంగళవారం పాఠశాలలో బతుకమ్మ సంబురాలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతిక, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అని అన్నారు. అనంతరం విద్యార్థులు, ఉపాద్యాయునిలు బతుకమ్మలను పేర్చి అటపాటలు అడి అనంతరం బతుకమ్మలను కాల్వలో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శైలజ, పార్వతమ్మ, శ్రీదేవి, శకుంతల, వసంత, అంజమ్మ, రామకృష్ణారెడ్డి, అక్కయ్యబాబు, వెంకట్‌రాంరెడ్డి, సైదులు, నర్సింహారెడ్డి, నాగేశ్వర్‌రావు, షాబుద్దీన్, రవీందర్, అరవింద్, అంజయ్య, చంద్రయ్య,



విద్యార్తులు తదితరులు పాల్గొన్నారు.

**ఉత్సాహంగా బతుకమ్మ వేడుకలు:** హాలియా మున్సిపాలిటీలోని అకాంక్ష, కృష్ణవేణి, ట్రైం, న్యూకిడ్స్, లక్ష్య, అక్షయ, హాలియా పబ్లిక్ స్కూల్, భారతీయ సార్వత్రిక, వీఎస్‌అర్, శ్లోక, పాఠశాలలో విద్యార్థులు ఉత్సాహంగా సంప్రదాయ దుస్తులను దరించి బతుకమ్మలను పేర్చి అడిపాడారు. విద్యార్థులతో పాటు మహిళా ఉపాద్యాయునిలు, ఉపాద్యాయులు కూడా ఉత్సాహంగా వేడుకల్లో అడిపాడి విద్యార్థులకు సంస్కృతి, సంప్రదాయాలను వివరించారు. కార్యక్రమంలో అయా పాఠశాలలో డైరెక్టర్లు తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, శ్రీనుబాబు, మందా నర్సిరెడ్డి, నిమ్మల లక్ష్మారెడ్డి, మేడేపల్లి మోహన్‌రావు, సతీష్, విజయభాస్కర్‌రెడ్డి, మనాది రవీందర్, మందా నరేందర్‌రెడ్డి, కోటిరెడ్డి, శివర్ల వెంకటయ్య, అలుగుల శ్రీనివాస్‌రెడ్డి, కుకుడాల అంజనేయులు, సంతోష్, అయా పాఠశాలల ఉపాద్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## దేవుళ్ల హర్షితను అభినందించిన కలెక్టర్ హన్మంతు

*బీబీనగర్, అక్టోబర్ 1 ప్రభాతవార్త*



తెలంగాణ సాంఘిక సంక్షేమ సాయుధ మహిళా కళాశాల భువనగిరి ఎన్‌సిసి క్యాడెట్ దేవుళ్ల హర్షిత ఆర్మీ ఎయిర్ బార్న్ ట్రైనింగ్ స్టేషన్, ఆగ్ర నందు నిర్వహించిన పారా బేసిక్ కోర్సు పూర్తి చేసి 2 పారా షూట్ జంపింగ్స్‌లో విజయవంతంగా పూర్తి చేసుకున్నందున జిల్లా కలెక్టర్ హన్మంతు జండేగ మంగళవారం అభినందించారు. కోర్సు వివరాలను కళాశాల ప్రిన్సిపల్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కాడెట్లల్లో ధైర్యం, ఆత్మస్థైర్యం, చురుకుదనం నింపుతుందన్నారు. కఠినమైన శ్రమ, సమయపాలన , నిబద్ధతతో కూడిన తర్ఫీదు, ఎన్‌సిసి తమను అగ్ర స్థానంలో నిలిపిందని పలువురు క్యాడెట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హైద్రాబాద్ కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ ఆనందరావు, ఎన్‌సిసి అధికారులు రూప తదితరులున్నారు.

## విద్య అభివృద్ధితోనే దేశాభివృద్ధి

*మునగాల ప్రభాతవార్త:*



విద్యాభివృద్ధితోనే దేశ అభివృద్ధి ముడిపడి ఉందని మేడ్చల్ డిసిపి నంద్యాల కోటిరెడ్డి, ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ అన్నారు. గ్రామ పంచాయతీ మాధవరం గ్రామంలో విలేజ్ డెవలప్మెంట్ కమిటీ సమావేశం అయి గ్రామంలోని సమస్యలని పర్యటించి వాటి పరిష్కార కోసం మండల పరిషత్ అభివృద్ధి అధికారులతో చర్చించి ప్రజల సమస్యలను గుర్తించని అయిందా స్వచ్ఛత ఈ సేవా కార్యక్రమంలో శ్రమదానము నిర్వహించారు. అనంతరం పాఠశాల ఆవరణలో శుభ్రపరచడం జరిగింది. పాఠశాల పిల్లల్లో తెలంగాణ సంస్కృతి సాంప్రదాయ బతుకమ్మ పండుగ ఘనంగా నిర్వహించారు. గతంలో ప్రధానోపాధ్యాయులుగా ఉత్తమ సేవలు అందించిన నవీన్ రెడ్డిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి అక్షిత, స్కూల్ ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు, పెద్దలు, యూత్ సభ్యులు, స్కూల్ పిల్లలు పాల్గొన్నారు.

## హారికలో పాఠశాలలో బతుకమ్మ సంబరాలు

*బీబీనగర్, అక్టోబర్ 1 ప్రభాతవార్త*

బీబీనగర్‌లోని హారిక ఉన్నత పాఠశాలలో విద్యార్థినీ, విద్యార్థులు, ఉపాధ్యాయులు బతుకమ్మ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ బతుకమ్మ పూల పండుగని అందరికీ ఆనందాన్ని సంతోషాన్ని అందించగలదన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయునీ ఉపాద్యాయురాలు లక్ష్మీనారాయణ, భాస్కర్, అనురాధ, హాసీనాబేగం, భవానీ, ఫ్లోరెన్స్, లక్ష్మీ, సుధా, కవిత, లావణ్య, హైమావతి, లావణ్య, భవ్య, అనిత, సునిత, అశ్విని, మౌనిక, సుమ్మి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సంస్కృతిని చాటి చెప్పిన పండుగ బతుకమ్మ

**-మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్అర్**

*మిర్యాలగూడ, అక్టోబర్ 1 ప్రభాతవార్త*

తెలంగాణ సాంప్రదాయ పండుగ బతుకమ్మను నియోజకవర్గంలోని అడపడుచులంతా వేడుకగా నిర్వహించుకోవాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) కోరారు. మంగళవారం పట్టణంలోని ఎస్అర్డిజి స్కూల్, డౌహిల్స్కూల్లో నిర్వహించినముందస్తు బతుకమ్మ వేడుకలకు ముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడారు. నేటి నుండి ప్రారంభమై ఎంగిలిపూల బతుకమ్మతో మొదలు సద్దులబతుకమ్మ వరకు తొమ్మిది రోజుల పాటు జరిగే ఉత్స వాలను అనందోత్సా లహాలతో నిర్వహించాలని కోరారు. తెలంగాణ సాంప్రదాయాన్ని భావితరాలకు తెలిపేరీతిలో నిర్వహించాలని కోరారు. ఈ



కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త గుడిపాటి నవీన్ పాల్గొన్నారు.




## కృష్ణయ్య కుటుంబానికి అర్థిక సహాయం

*వేములపల్లి, అక్టోబర్ 1 ప్రభాతవార్త*



వేములపల్లి మండలం అమనగల్లు గ్రామానికి చెందిన తక్కెళ్లపల్లి కృష్ణయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారికి కుటుంబ ానికికాంగ్రెస్ నాయకులు, గ్రామ మాజీ దేవాలయ కమిటి చైర్మన్ యల్లపల్లి లక్ష్మీవెంకటేష్ రూ.10వేల అర్థిక సహాయంతో పాటు ఒక క్వింటా బియ్యాన్నిఅందజేసినట్లు తెలిపారు. అయన వెంట తక్కెళ్లపల్లి ఏసు, మైసయ్య, లింగయ్య, దానయ్య, రవి, శ్యామ్కుమార్, సురేష్, సుదర్శన్, ప్రసాద్, ప్రశాంత్, ప్రవీణ్, గోపిలున్నారు.

## గాంధీ జయంతి వేడుకల్లో ప్రతి ఒక్కరూ బాగస్వాములు కావాలి

**-మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్అర్**

*మిర్యాలగూడ, అక్టోబర్ 1 ప్రభాతవార్త*



గాంధీ జయంతి వేడుకల్లో ప్ర జలంతా భాగస్వామ్యం కావాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష ్మారెడ్డి(బిఎల్అర్)అన్నారు. మహాత్ముని 155వ జయంతి పురస ్కరించుకొని గాందీ విగ్రహానికి నివాళ ులర్పించి అనంతరం నేను నా మిర్యా లగూడs ార్యక్రమంలో భాగంగా మిరా ్యలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా స్వచ్ఛ మిర్యాలగూడ చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. వార్డులు, గ్రావ ాలల్లోనిప్రభుత్వ ప్రైవేట్ సంస్థల వారు రాజకీయ నాయకులు పార్టీలకతీతంగా స్వచ్ఛ మిర్యాలగూడ కార్యక్రమంలో పాల్గొని విజయవంతంచేయాలని పిలు పునిచ్చారు.

## రాజాపేట అంగన్వాడీ కేంద్రం-Iలో సంబరాలు

*రాజాపేట ప్రభాతవార్త:*

మండల కేంద్రంలోని రాజాపేట-1 అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడీ టీచర్ భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో మంగళవారం గ్రాండ్ పేరెంట్స్ డే సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వయోవృద్ధుల టోల్ ఫ్రీ నెంబర్ 14567, వృద్ధుల పట్ల ప్రేమానురాగాలను చూపించాలని, వృద్ధులని మన చిన్న పిల్లల్ని ఏ విధంగా అయితే చూసుకుంటామో అదేవిదంగా మన తాతా మమ్మల్ని కూడా చూసుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో వయోవృద్ధులకు చేనేత శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాగార్జున, స్వప్న, సంధ్య, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయ బృందం, శ్రీమతి తల్లులు పాల్గొన్నారు.



## జీనియస్ పాఠశాలలో బతుకమ్మ సంబరాలు

**-విద్యార్థులు స్నేహపూర్వకంగా, క్రమశిక్షణతో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి**

*భువనగిరి రూరల్,ప్రభాతవార్త:*



తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకైన బతుకమ్మ పండుగ సంబరాలు పట్టణ కేంద్రంలోని జీనియస్ పాఠశాలలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రకరకాల పూలతో బతుకమ్మలను పేర్చి గౌరమ్మని చేసి బతుకమ్మ పాటలతో విద్యార్థినులు నృత్యాలు చేస్తూ సందడి చేశారు. రావణావద కార్యక్రమం నిర్వహించి సంప్రదాయ పద్ధతిలో జమ్మి పూజ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ బి.సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు తల్లిదండ్రులతో, ఉపాధ్యాయులతో స్నేహపూర్వక వాతావరణంలో, క్రమశిక్షణతో విజయం సాధించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ పడాల శ్రీనివాస్, ప్రిన్సి పల్ స్వర్ణలత, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## వ్యవసాయ విద్యార్థుల పరిశోధన, అవగాహన సదస్సు

*భువనగిరి రూరల్ ప్రభాతవార్త:*



గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ రంగం అభివృద్ధి చెందితేనే దేశాభివృద్ధి చెందుతుందని ప్రొఫశ్రీసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యార్థులు న్నారు. మంగళవారం భువనగిరి మండల పరిధిలోని కూనూరులో వ్యవసాయ క్షేత్రాల్లో భూసారం, ఎరువుల వాడకం, పంటల మార్పిడి, దిగుబడి, మహిళా వ్యవసాయ కార్మికుల ఆరోగ్యం, పిల్లల ఆరోగ్యం, సంరక్షణ తదితర అంశాలపై పరిశోధనలు చేశారు. అనంతరం వ్యవసాయ రంగంలోని మహిళలకు ఆరోగ్యం, పౌష్టికాహారం, వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, గర్భధారణ, పిల్లల పెంపకంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ జయశంకర్, వ్యవసాయ విశ్వవిద్యాలయ విద్యార్థులు పి.సింధూజ, బి.ఇంద్రాణి, డి.మహేశ్వరి, వి.సాయి నిఖిత, జి.గౌతమి తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవం

*మేళ్లచెరువు అక్టోబర్ 1 ప్రభాతవార్త*



స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో మంగళవారం మాస శివరాత్రి సందర్భంగా శివ పార్వతుల కళ్యాణ మహోత్స వ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరిగాయి. గణపతి ఆరాధన, పుణ్యాహవచనం, వివిధ రకాల పూలమాలలతో స్వామివారి అలంకరణ, పట్టువస్త్రాల సమర్పణ, జిలకర బెల్లం, మాంగల్యధారణ, తలంబ్రాలు, హారతులు, అన న్నప్రసాద వితరణ, దైవనామ స్మరణ భజనలు, గుడి సేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యం త ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో ఆలయ చైర్మన్ చాగంరెడ్డి శంభిరెడ్డి, కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి, కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధను ంజయశర్మ, కూన్రెడ్డి కొండారెడ్డి, లంకెల నరి ్సంహారెడ్డి, ధర్మకర్తలు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## అన్ని గ్రామాల్లో గ్రామ సభలు శ్రద్ధగా నిర్వహించాలి

*మేళ్లచెరువు అక్టోబర్ 1 ప్రభాతవార్త*



స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం జరిగిన మండల స్థాయి సమావే శంలో ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ మాట్లాడుతూ అక్టోబర్ 2వ తేది గురువారం అన్ని గ్రామ పంచాయితీల్లో గ్రామసభలు శ్ర ద్ధగా నిర్వహించాలని, 2025-26 ఆర్థిక సంవత్స రానికి గ్రామ పంచాయితీ నిధులతో గ్రామ అభివృద్ధి ప్రణా ళికలు తయారు చేయాలని, అన్ని గ్రామాలలో 4వ తేది వరకు ఉపాధి హామీ తనిఖీ బృందం అధికారులు చేసిన ఉపాధి హామీ పనులను సోషల్ ఆడిట్ ద్వారా పరిశీలించాలని, 5న మండల పరిషత్ ప్రాంగణంలో మండల స్థాయి ఉపాధి హామీ సోషల్ అడిట్ ఓపెన్ ఫొరం సభ నిర్వహిస్తామని తెలిపారు. ఉపాధి హామీ పనులు తనిఖీ బృందాలకు అన్ని గ్రామాల కార్యదర్శులు సహకరించాలని అన్నారు. ఈ సమావేశంలో ఎంపివో తిరునగరు గోపి, ఏపివో కనిశెట్టి శైలజ, మహ్మద్ అబ్దుల్ ఫరీద్, అకాశపు పవన్కుమార్, మోసిన్, గురవారెడ్డి, ఉపేందర్, నాగేంద్రబాబు, నాగలక్ష్మి, రషీద్, రామకృష్ణ, వెంకటేశ్వర్లు, దీప్తి, శ్రీనివాసరావు, రాజశే ఖర్రెడ్డి, సందీప్రెడ్డి, కృష్ణవేణి, అశ్విని, రాంబాబు, కృష్ణ తోపాటు ఉపాధి హామీ తనిఖీ బృందం, ఎస్ఆర్పీలు, డీఆర్పిలు పాల్గొన్నారు.

## యుటిఎఫ్ జిల్లా కార్యదర్శిగా నాగేశ్వరరావు

*మేళ్లచెరువు అక్టోబర్ 1 ప్రభాతవార్త*



మండలకేంద్రమైన మేళ్లచెరువులో గల ప్రభుత్వ ప్రాధమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న నాగేశ్వరరావు యుటిఎఫ్ జిల్లా కార్యదర్శిగా మూడవసారి ఎని న్నకయ న్యారు. వరుసగా 3వసారి యుటిఎఫ్ జిల్లా కార్యదర్శిగా బాధ్యతలు చేప డుతున్న నాగేశ్వరరావును ఉపా ధ్యాయులంతా అభినందించి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మండల శాఖ అధ్యక్షులు ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, ఉప్పాద్యక్షులు శ్రీమ న్నారాయణ, కోశాధికారి వీరయ్య, జాన్, వీరస్వామి, రహీం, సుధాకర్, రమేష్తోపాటు అన్ని గ్రామాలకు చెందిన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఘనంగా బొడ్డెమ్మ పండుగ

ప్రభాతవార్త, సూర్యాపేట :

తెలంగాణ రాష్ట్రంలో పండుగలకు సంస్కృతి సంప్రదాయాలకు ఎప్పుడు ప్రజలు పెద్దపీట వేస్తుంటారు. అందులో భాగంగా భాద్రపద మాసం పంచమి నుండి అమావాస్య ముందు రోజు వరకు బొడ్డెమ్మ పండుగను ఘనంగా జరుపుకుంటారు. పెళ్లికాని అమ్మాయిలతోటి పుట్టమన్ను తీసుకొచ్చి బొడ్డెమ్మను తయారుచేసి జాజితో అలికి తీరక్క పూలతో బొడ్డెమ్మను అలంకరించి, చిన్న పెద్ద తేడా లేకుండా ఆటపాటలతో కోలాటాలతో తొమ్మిది రోజులపాటు చాలా ఉత్సాహంగా నిర్వహించుకుంటారు. బతుకమ్మ పండుగ కంటే ముందుగా వచ్చే బొడ్డెమ్మ పండుగ చేయడం పురాతన నుండి వస్తుంది. బొడ్డెమ్మంటే గౌరమ్మగా కొలుస్తారు. దీనిలో భాగంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 31వ వార్డు బాలాజీ నగర్ నందు తొమ్మిది రోజుల నుండి బొడెమ్మ పండుగను ఆటపాటలతో పెళ్లికాని అమ్మాయిలు, మహిళలు, వృద్దులు ఆటపాటల్లో పాల్గొని ఎంతో



ఉత్సాహంగా నిర్వహించారు. సోమవారం బొడ్డెమ్మ ఆటపాటలతోపాటు కోలాటాలతో ఉత్సవంగా నిర్వహించి సాగనంపారు. ఈకార్యక్రమంలో ముశం ధనలక్ష్మి, గజ్జల కళ్యాణి, సీత శాంత లక్ష్మి, సీత రమణ, ఒంటెద్దు నిర్మల, రాజబోయిన సుజాత, శామల అరుణ, కస్తూరి స్వప్న, కీత ధనమ్మ, కీత తేజ, కుంచెం సుగుణ, సావిత్రి, బాణోత్ సుజాత, దాసరి సునీత, రమ, విజయ, గుడియా, కళావతి, దివ్య, అనిత, మానస తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలపై తక్షణమే స్పందిస్తున్న గ్రామ కార్యదర్శి నాగరాజు

## ..కృతజ్ఞతలు తెలుపుతున్న గ్రామ ప్రజలు

పెన్‌పహాడ్,1అక్టోబర్,ప్రభాతవార్త:

గ్రామంలో ఏ సమస్యఉందని ప్రజలు తెలియపరిచినా వెంటనే స్పందించి అట్టి సమస్యను వెంటనే పరిష్కరిస్తున్న ఉద్యోగులు,అధికారులు కొందరే ఉంటారు. అదే కోవకు చెందిన వారు పెన్‌పహాడ్ గ్రామ కార్యదర్శి నాగరాజు.వివరాల్లోకి వెళితే గ్రామంలో పారిశుధ్యం, వీధిదీపాల ఏర్పాటు ఇలా గ్రామానికి చెందిన ఏ సమస్యఐనా తన దృష్టికి వచ్చినా,ప్రజలు ఎవరైనా తెలిపినా తక్షణమే స్పందిస్తూ తన ఉద్యోగ ధర్మాన్ని నెరవేరుస్తున్నారు గ్రామ కార్యదర్శి నాగరాజు.పారిశుధ్యం,బ్లీచింగ్, పరిసరాల పరిశుభ్రత ఇలా గ్రామానికిచెందిన ప్రతి ఒక్క తన బాధ్యతలను



సరిగ్గా నెరవేరుస్తూ ప్రజల్లో మంచి గుర్తింపు సాధిస్తున్నారు. ప్రజలతో మమేకం అవుతూ వారి సమస్యలను తెలుసుకుని తక్షణమే స్పందిస్తూ గ్రామాన్ని స్వచ్ఛ గ్రామంగా తీర్చిదిద్దే విదంగా అడుగులు వేస్తున్న గ్రామ కార్యదర్శి నాగరాజును గ్రామ ప్రజలు అభినందిస్తున్నారు.

# సమాజసేవలో పాలు పంచుకోవాలి

## ...ఎంఈవో రవి

త్రిపురారం,1అక్టోబర్,ప్రభాతవార్త:

ప్రతి ఉద్యోగికి ఉద్యోగ జీవితం ప్రారంభించిన నాటినుండి ఉద్యోగ విరమణ తప్పదనే భావనతో నిబద్ధత, క్రమశిక్షణతో కూడిన సేవలందించాలని , ఉద్యోగ విరమణ వయస్సుకే కానీ మనసుకు కాదని ,ఉద్యోగ విరమణ అనంతరం తమ కుటుంబానికి సమయం కేటాయిస్తూ సామాజిక సేవా కార్యక్రమాల్లో పాలుపంచుకోవాలని మండల విద్యాధికారి రమావత్ రవినాయక్ అన్నారు. మండలంలోని చెన్నాయిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆఫీస్ సబార్డినేటర్‌గా పని చేస్తూ మంగళవారం పదవి విరమణ పొందిన ధనావత్ వాలు ఉద్యోగ విరమణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిల్వనూరు మండల ఎంఈవో లావూరి వెంకన్ననాయక్‌తో కలిసి మాట్లాడుతూ ఉద్యోగ సమయంలో ఎన్నో ఒత్తిడిలతో మానసిక ప్రశాంతతను కోల్పోయిన సందర్భాలను అధిగమించి



విధులు నిర్వహించిన ఉద్యోగులు ఉద్యోగ విరమణ అనంతరం శేష జీవితాన్ని కుటుంబ సభ్యుల యోగ క్షేమాలు, బాగోగులకు కేటాయించాలన్నారు స్వీపర్ స్థాయినుండి అటెండర్ స్థాయివరకు ఎదిగిన వాలు కటుంబం బార్గనిర్ధేశకులుగా వ్యవహరించాలని అన్నారు. ఆయన సేవ లను పలువురు కొనియాడారు.వాలు దంపతలను పూల మాలలు,శాలువాలు జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. ఈ ప్ర ధానో పాధ్యాయులు సత్యనారాయణ,సైదయ్య, నరసింహస్వామి, లక్ష్మి,మాలోత్ దశరథనాయక్,శ్రీనివాస్ ,విజయలక్ష్మి,నీలిమ, ఝాన్సీ ,నరేందర్, తిరుపతమ్మ, రాము, విద్యార్థిని విద్యార్థులు ,తదితరులు ఉన్నారు.

# ఘనంగా దుర్గాష్టమి,విజయదశమి ఉత్సవాలు

నూతనకల్,1అక్టోబర్,ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని నాగార్జునఉన్నత పాఠశాలలో మంగళవారం దుర్గాష్టమి, విజయదశమి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులచే దుర్గామాత అవతారాలను తెలియజేసే వేషధారణలను ప్రదర్శించడంతోపాటు రావణాసురుని వధ, మహిషాసురుని వధ వంటి రూపకల్పన దృశ్యాలను ప్రదర్శింపజేశారు.అనంతరం చిన్నారులచే బొమ్మల కొలువు ఏర్పాటు చేయడంతోపాటు రంగు రంగుల పువ్వులచే బతుకమమమలను పేర్చి గౌరీమాతను నెఓలకొల్పి పాఠశాల ప్రాంగణంలో కోలాటాలు వేస్తూ ఉయ్యాలలు ఊగారు.ఈ ప్రదర్శనలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మారగాని వెంకట్‌గౌడ్ మాట్లాడుతూ భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను విద్యార్థులకు తెలియజేసే దిశగా ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులంతా మన సంస్కృతి సాంప్రదాయాల పట్ల గౌరవభావాలను పెంపొందించుకోవాలని సూచించారు.



ఈ కార్యక్రమంలో ప్రధా మాం ̆గ ాని వి జయలక్ష్మి,ఉపాద్యాయినీ ఉపాద్యాయులు గుర్రం యా దగిరి గౌడ్, బిక్కి రామన్నగౌడ్, మతిన్, యశ్వంత్, రాజేశ్వరి, సౌ మ్య, రాజేశ్వరి, మౌనిక, అనూష, నవ్య, యాస్మిన్, సునీత, ప్రి యి ̆హాంక, హేమలత, పావని, విద్యార్థిని విద్యార్థులు ,తల్లిదండ్రులు ,తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్యం

నూతనకల్,1అక్టోబర్,ప్రభాతవార్త:

ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్యం అందుతుందని ప్రజలకు ఎలాంటి ఆర్థికభారం కలుగదని మండల వైద్యాధికారి కీసర అస్రిత అన్నారు. మంగళవారం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నార్మల్ డెలివరీ చేసి ఓ తల్లికి పురుడు పోసి మాట్లాడారు.మండల పరిధిలోని వెంకేపల్లి గ్రామానికి చెందిన పాల్వాయి మౌనికకు నార్మల్ డెలివరీ చేయగా,మగ బిడ్డకు జన్మనిచ్చిందని తల్లి బిడ్డలు క్షేమంగా ఉన్నారని వారు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం చేయించుకుంటే ఆర్థిక ఇబ్బందులు కలుగవని, ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయం అందించబడుతుందని ,నాణ్యమైన వైద్యం అందిచబడుతుందని పేర్కొన్నారు.సిహెచ్ఎస్ తారమ్మ, వైద్య సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట వార్త



# ఆల్ఫాలో ఘనంగ బతుకమ్మ సంబరాలు

త్రిపురారం,1అక్టోబర్,ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని ఆల్ఫా ఉన్నత పాఠశాలలో మంగళవారం బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఎంగిలిపువ్వు బతుకమ్మ ప్రారంభసూచికగా పాఠశాలలోని ,చిన్నారులు రంగు రంగుల పూలతో ఆకర్షణీయంగా బతుకమ్మను పేర్చి పండుగ ప్రాశిష్టతపై పాటలు పాడుతూ నృత్యాలు చేశారు. ఈ నెల 2నుండి పాఠశాలకు దసరా సెలవులు ఉన్నందున ముందస్తుగా నిర్వహించే ఈ వేడుకల్లో చిన్నారులు ఆనందోత్సా వాల మధ్య బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ సలీం మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ వేడుకలను రాష్ట్రంలో మహిలందరూ 9 రోజులు పూల పండుగగా వివిద రూపాల్లో రంగు రంగుల ఆకర్షణీయమైన పూలతో బతుకమ్మలను పేర్చి ఆనందోత్స వాల మధ్య సంప్రదాయంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.

# గూడెపుకుంట తండాలో బతుకమ్మ సంబరాలు

పెన్‌పహాడ్,1అక్టోబర్,ప్రభాతవార్త:



మండల పరిధిలోని గూడెపుకుంట తండా ప్రాథమిక పాఠశాలలో మంగళవారం ముందస్తు ఎంగిలిపువ్వు బతుకమ్మ పండుగ సంబరాలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా రకరకాల పువ్వులను సేకరించి బతుకమ్మను పేర్చి ఆటపాటలతో ముందస్తుబతుకమ్మ పండుగను బంజారా తండాలో విద్యార్థులు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాన్ని తెలియజేస్తూ ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పిఆర్‌టియు టిఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ,ప్రధానోపాద్యాయులు అల్లాడి సత్యనారాయణ మాట్లాడుతూ బతుకమ్మ పండుగను తెలంగాణ రాష్ట్రంలో అశ్వయుజ మాస శుధనద పాడ్యమి నుండి 9 రోజులపాటు ఆడబిడ్డలు పెద్ద ఎత్తున ఎంతో ఉత్సాహంగా జరుపుకుంటారని , తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తరువాత బతుకమ్మను రాష్ట్ర పండుగగా నిర్వహిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు పి.యాదగిరి, పంచాయతీ సెక్రటరీ బి.సతీష్, విద్యార్థుల పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

త్రిపురారం,1అక్టోబర్,ప్రభాతవార్త:

మండలంలోని రాగడప గ్రామానికి చెందిన రామావత్ సావులి అనారోగ్యంతో మృతి చెందడంతో టిఆర్ఎస్ మాజి మండల అధ్యక్షులు అనుముల శ్రీనివాస్‌రెడ్డి మంగళవారం మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన రమావత్ రవి క్రమశిక్షణ గల కార్యకర్తగా పార్టీకి అందించిన సేవలకు ఆయన మాతృమూర్తి దహన సంస్కారాల నిమిత్తం 5వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో చేపూరి మట్టయ్య,రామచంద్రు, కేస్,నాగ తదితరులు ఉన్నారు.

# గ్రామాలలో పేరుకపోయిన ప్రజా సమస్యలు పరిష్కరించాలి

**-సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు**

ఆలేరు (ప్రభాతవార్త):



గ్రామపంచాయతీలలో కొనసాగుతున్న ప్రత్యేక అధికారుల పాలనలలో సమస్యలు ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సమస్యలను పరిష్కారం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు డిమాండ్ చేశారు. మంగళవారం ఆలేరు మండల కేంద్రంలో శర్బనపురం గ్రామ శాఖ మహాసభలో ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ.. మండలంలోని గ్రామాలలో ప్రధానంగా పారిశుద్ధ్యం పడకేసింది, మురుగు కాలువలలో చెత్త, చెదారం పేరుకుపోయి దోమలు, ఈగలకు ఆవాసాలుగా మురికి కాలువలు నిండిపోయాయి, ప్రజల ఆరోగ్యం గాలికి వదిలిన ప్రత్యేక అధికారులు తక్షణమే స్పందించి గ్రామాలలో పారిశుద్ధ్యం, మురికి కాలువల నిర్మాణం, అలాగే గ్రామాలలో అంతర్గత రహదారుల్లో గుంతలు పూడ్చి నీరు నిలువ లేకుండా చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రభుత్వం తక్షణమే స్పందించి ఆయా గ్రామాల్లో మౌలిక సదుపాయాలను కల్పించాలని డిమాండ్ చేశారు. గత ఫిబ్రవరి నుండి సర్పంచ్ పాలన ముగిసి ప్రత్యేక అధికారుల పాలన వచ్చిన తర్వాత గ్రామాలలో సమస్యల పరిష్కారం కోసం ప్రజలు ఎవరిని అడగాలనో అర్థం కాని పరిస్థితులలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. గ్రామాలలో రోజురోజుకు పేరుకుపోయిన మురికి కాలువలు, వీధిలైట్లు, మంచినీళ్ల సమస్యలు పెరుగుతున్నాయని, వాటిని తక్షణం పరిష్కారం చేయాలని అధికారులను డిమాండ్ చేశారు. శర్బానాపురం గ్రామంలో 3వ వార్డులో మురికి కాలువ నిర్మాణం చేయాలని, అలాగే శర్బనపురం, కొల్లూరు రోడ్డు బాగు చేయాలని, గ్రామంలో ఇండ్లపై నుండి వెళుతున్న 33/11 కేవీ విద్యుత్ వైర్లను మార్చాలని, గ్రామాలలో రోజురోజుకు కోతుల, కుక్కల బెడద పెరిగి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వాటి నివారణకు ప్రత్యేకమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. వర్షాకాలంతో దోమల బెడద పెరిగి ప్రజలు వివిధ రోగాల బారిన పడుతున్నారని, గ్రామాలలో తరచుగా గడ్డి మందు, దోమల నివారణ మందు పిచికారి చేయాలని ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేకమైన దృష్టి పెట్టాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పై సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం స్పందించకపోతే మండల స్థాయిలో ఆందోళన చేపడుతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి దూపటి వెంకటేష్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు సూదగాని సత్య రాజయ్య, గ్రామ శాఖ కార్యదర్శి కారే రాజు, బుగ్గ ఎర్రయ్య, సైదాపురం నర్సయ్య, సూధగాని మల్లేష్, అంగడి నగేష్, బుగ్గ నర్సయ్య, సూదగాని నరేందర్, కారె శ్రీకాంత్, గద్ద మీది ప్రశాంత్, అంగడి కార్తీక్, కెక్కర్ల పెంటమ్మ, బీసు లక్ష్మి, కళమ్మ, సత్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మోత్కూర్ పిహెచ్‌సిని సివిల్ ఆసుపత్రిగా మార్చాలి

భువనగిరి (ప్రభాతవార్త):

మోత్కూర్‌లో ఉన్నటువంటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆసుపత్రిగా మార్చాలని, అదేవిధంగా పోస్టు మార్టం సౌకర్యాన్ని కల్పించాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం కలెక్టరేట్ కార్యాలయంలో అడ్మిస్ట్రేషన్ అధికారి(ఏఓ) జగన్‌కి బీసీ రిజర్వేషన్ సాధన సమితి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. ఇక్కడ ప్రజలకు ఏదైనా విష సర్పాలు కరిచినచో కానీ.. ఏదైనా అనారోగ్య సమస్యలు వచ్చినప్పుడు మెరుగైన వైద్యం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా ఇక్కడ ప్రజలు ఏదైనా అకారణంగా మరణిస్తే పోస్టు మార్టం కొరకై 50 కిలోమీటర్ల దూరంలో ఉన్న రామన్నపేట వెళ్లవలిసి వస్తుందన్నారు. గతంలో తాలూకా కేంద్రంగా కొనసాగిన మోత్కూర్ మండలం పేరు గొప్ప, ఊరుదిబ్బ అన్న చందంగా తయారైందన్నారు. ఇక్కడ 30 పడకల ఆసుపత్రిని, పోస్టుమార్టం సౌకర్యాన్ని కల్పించినట్లయితే మోత్కూర్‌తో పాటు గుండాల, ఆత్మకూరు(ఎం), అడ్డగూడూరు మండలాల ప్రజలకు మంచి సౌకర్యం ఉంటుందని ఏఓ జగన్‌కి దృష్టి తీసుకరాగా ఆయన సానుకూలంగా స్పందించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించే దిశగా కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు శ్రీనివాస్ తెలిపారు

## అనంతారంలో వయోవృద్ధుల దినోత్సవం

గుండాల (ప్రభాతవార్త):

మండలంలోని అనంతారం గ్రామంలో వయోవృద్ధుల దినోత్స వం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇందులో భాగంగా వయోవృద్ధులకు శాలువా, మెమొంటోలతో సత్కరించి, వారికి ఐసిడిఎస్ సూపర్వైజర్ యాక్ పాషా బేగం ఓయూ వృద్ధులకు అవసరమైన చట్టాల మీద అవగాహన కల్పించి అవసరమైన హక్కుల సాధన కోసం టోల్ ఫ్రీ నెంబర్ యొక్క ప్రాముఖ్యతలు, వాటి వల్లే కలిగే లాభాలు మనం పొందేసేవలు గురించి ప్రజలకు తెలియజేశారు.



## వ్యవసాయ విద్యార్థుల పరిశోధన

భువనగిరి (ప్రభాతవార్త):



గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ రంగం అభివృద్ధి చెందితేనే దేశాభివృద్ధి జరుగుతుందని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యార్థులు అన్నారు. మంగళవారం భువనగిరి మండల పరిధిలోని కూనూరు పరిసర వ్యవసాయ క్షేత్రాల్లో భూసారం, ఎరువుల వాడకం, పంటల మార్పిడి, పంటల దిగుబడి, మహిళా వ్యవసాయ కార్మికుల ఆరోగ్యం, పిల్లల ఆరోగ్యం, సంరక్షణ తదితర అంశాలపై పరిశోధనలు చేశారు. అనంతరం వ్యవసాయ రంగంలోని మహిళలకు పరిశుభ్రత, గర్భధారణ, పిల్లల పెంపకంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యార్థులు పి.సింధూజ, బి.ఇంద్రాణి, డి.మహేశ్వరి, వి.సాయి నిఖిత, జి.గౌతమి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు టైలు బెల్ట్‌లు షూస్‌ల పంపిణీ

మోటకొండూర్ (ప్రభాతవార్త):



మోటకొండూర్ మండలంలోని చాడ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్నటువంటి విద్యార్థులకు రూ.40వేల విలువ గల టైలు, బెల్టులు, షూస్‌లు దాతలు ఈరాగాని శ్రీనివాస్ తల్లి లలితమ్మ చేతుల మీదుగా మంగళవారం విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై పాండు పాల్గొని మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతల సహకారం అవసరమని అన్నారు. విద్యార్థులు ఉన్నత చదువులు అభ్యసించి గురువులకు తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలగంగాధర్ రెడ్డి, ఏఎపీసీ చైర్ పర్సన్ యాదిరెడ్డి, జిహెచ్‌ఎం అబ్రహం, కృష్ణారెడ్డి, సత్యనారాయణ, గ్రామస్తులు, విద్యార్థులు, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

యాద్రాద్రి భువనగిరి వార్త

## కొల్లూరు వాగులో ప్రత్యేక పూజలు

ఆలేరు (ప్రభాతవార్త):



కొండపోచమ్మ మల్లన్న సాగర్ విడుదలైన నీరు ఆలేరు మండల కేంద్రం కొల్లూరు గ్రామం వాగులో చేరిన సందర్భంగా మంగళవారం కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు గాజుల దశరధ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రోడ్ల భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి చిత్రపటాలకు హర్షం వ్యక్తం చేస్తూ పాలాభిషేకం చేశారు. స్థానిక ఎమ్మెల్యే ఆలేరు నియోజకవర్గాన్ని నీళ్లతో సస్యశ్యామలం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కంద్రాజ్ వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ గందమాల అశోక్, ఏఎంసీ డైరెక్టర్ సంచు కిష్టయ్య, పిల్లలమర్రి శంకరయ్య, గ్యాదపాక గాజుల వెంకటేష్, దీప్తి, కోటగిరి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## 22 గొర్రెలు చోరీ

ఆలేరు (ప్రభాతవార్త):

ఆలేరు మున్సిపాలిటీ పరిధిలో 6వ వార్డు బహదూర్ పేటలో సోమవారం రాత్రి 22 గొర్రెలు చోరీకి గురియైన సంఘటన చోటు చేసుకుంది. వివరాలోకి వెళ్లితే ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని ఆరోవార్డులోని బహదూర్ పేట కూర్మ సాయిలుకు చెందిన 2 గొర్రెలు చోరీ గురియైనట్లుగా స్థానికులు గుర్తించారు. ఉదయం చంద్రశేఖర్, సాయిలు గొర్లదొడ్డి వైపు వెళ్లి చూడగా గొర్రెలు అపహరణకు గురైనట్లు గుర్తించారు. స్థానిక ఆలేరు ఎస్ఐ కే.రజనికర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నమని మంగళవారం ప్రకటనలో తెలిపారు.

## శ్రీ రామకృష్ణ విద్యాలయంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

ఆలేరు (ప్రభాతవార్త):



బతుకమ్మ సంబరాలు తెలంగాణ సాంప్రదాయానికి ప్రతీక అని శ్రీ రామకృష్ణ విద్యాలయం ప్రధానాచార్య బండిరాజుల శంకర్ అన్నారు. మంగళవారం శ్రీ రామకృష్ణ విద్యాలయంలో బతుకమ్మ సంబరాల్లో ఆయన మాట్లాడుతూ.. వందల సంవత్సరాలుగా తెలంగాణ పూజలు గౌరమ్మ తల్లిని భక్తి ప్రపత్తులతో పూజిస్తూ జరుపుకోవడం ఈ పండగ ప్రత్యేకత అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ తరిగొప్పుల రమేష్, ఆచార్యులు జూకంటి సిద్దులు, నారగోని భీమేష్, బొడ్డు రమేష్, గుగ్గిళ్ల జయమ్మ, మాడిశెట్టి వాణిశ్రీ, కదారి పరమేశ్వరి, కాయితి అన్నపూర్ణ, అంబాల ప్రసన్న లక్ష్మి, అప్పాల స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## దిర్శించర్లలో త్రాగునీటి కోసం రాస్తారోకో

**- ఖాళీ బిందెలతో మహిళలు నిరసన**

*నేరేడుచర్ల అక్టోబర్ 1 ప్రభాతవార్త*

ప్రతినిత్యం త్రాగునీటిని అందించాలని డిమాండ్ చేస్తూ మండలంలోని దిర్శించర్ల గ్రామంలోని దుబ్బలమీద (10వ వార్డు) ప్రజలు మంగళవారం నేరేడుచర్ల-జాన్‌పహాడ్ రోడ్డు పై ఖాళీ బిందెలతో రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మోటార్ కాలిపోవడంతో ట్యాంక్‌కు నీరు ఎక్కక చాలారోజులు అవుతుందని, దీంతో నీరు రాక అవస్థలు పడుతున్నామని, అధికారులకు మొరపెట్టుకున్నా పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్_ం చేశారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు చొరవ తీసుకొని



తాగునీటి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రోడ్డుపై ఆందోళనకు దిగారు. విషయం తెలుసుకున్న కార్యదర్శి రమాదేవి నిరసనకారుల వద్దకు వచ్చి త్వరలో మోటార్ రిపేర్ చేయించి నీటిని అందిస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. రాస్తారోకో కారణంగా రాకపోకలు నిలిచిపోయి ప్రయాణీకులు కొద్దిసేపు ఇబ్బందులు పడ్డారు.

## ఎండిఆర్ హై స్కూల్‌లో ఘనంగా సద్దుల బతుకమ్మ

*హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 1 ప్రభాతవార్త*

తెలంగాణ సాంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అని ఎండిఆర్ హైస్కూల్ కరస్పాండెంట్ ఎం.దామోదర్‌రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణం లోని ఎండిఆర్ హైస్కూల్‌లో సద్దుల బతుకమ్మ వేడుకలను విద్యార్థినిలు, ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలో ప్రకృతితో మమేకమై అందరు చేసుకునే సాంప్రదాయ పండుగ బతుకమ్మ అన్నారు. ప్రిన్సిపాల్ నలబోలు భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను తెలియజేసే విధంగా రాష్ట్ర పండుగ బతుకమ్మ గొప్పతనాన్ని తెలియజేయడం జరుగుతుందన్నారు. 9 రోజులపాటు జరిగే బతుకమ్మ ఉత్సవాల్లో ఎంగిలిపూల బతుకమ్మతో సంబరాలు ప్రారంభమై సద్దుల బతుకమ్మ సంబరాలతో ముగుస్తుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో 9 రోజులపాటు వ్యవసాయ గ్రామీణ కుటుంబాల్లో నవ ధాన్యాలతో బతుకమ్మకు నైవేద్యం సమర్పిస్తారని తెలిపారు. అలాగే ప్రతిరోజు బతుకమ్మ నృత్యాలు, పూజల అనంత రం వాటిని నిమజ్జనం చేయడం జరుగుతుందన్నారు.



విద్యార్థులు దేశంలోని అన్ని పండుగల గొప్పతనాన్ని తెలుసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో పి.నర్సిరెడ్డి, పులి గోవిందు, ఆర్.వెంకటరెడ్డి, ఇందిరాల శ్రీనివాస్, భగత్, మోయిన్‌బాబా, సైదులు, మమత, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## గ్రీన్ ఉడ్ పాఠశాలలో బతుకమ్మ సంబరాలు

*హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 1 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్ పట్టణంలోని గ్రీన్ ఉడ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర పండుగ బతుకమ్మ సంబరాలను విద్యార్థినిలు, మహిళ ఉపాధ్యాయినిలు రంగుల రంగుల పూలతో పెద్ద ఎత్తున బతుకమ్మలను ఆడి పాడి అలరించారు. ఈ సందర్భంగా పాఠశాల విదా ్యర్థినిలు సాంప్రదాయ వేషధారణలతో అలరించా రు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ తుమ్మ లూర్దు మరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు విదా ్య బోధనతోపాటు తెలంగాణ సంస్కృతిలో భాగమైన పండుగల నేప ధ్యాన్ని వివరిస్తున్నట్లు తెలిపారు. ప్రతి విద్యార్థి తెలంగాణ సంస్కృతి సంప్రద ాయాలను గౌరవించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ తుమ్మ సరి త, కరస్పాండెంట్ కృష్ణారావు, ప్రిన్సిపాల్ రాజారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## క్షేత్రపాలకునికి పంచామృత అభిషేకం

*హుజూర్‌నగర్‌రూరల్ అక్టోబర్ 1 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్ మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేసియున్న శ్రీఆదివరాహ లక్ష్మినరసింహ వేణుగోపాలస్వామి దివ్యక్షేత్రంలో క్షేత్రపాలకుడు శ్రీఆంజనేయస్వామివారికి మంగళవారం పంచామృ తాభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి అర్చకులు 108 తమలపాకులచే ఆకుపూజ, గంధసింధూరం, పానకం, వడపప్పు, పండ్లు, నారికేళము, పులిహోర, వడమాల, ప్రసాద నివేదనాలతో పూలదండ అలంకరణ సహిత పూజా కార్యక్రమం ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమానికి సహకరించిన చౌగాని రవి దంపతులు, మంచాల శ్రీధర్ దంపతులు, వెంకటరమణరావు దంపతులు, కోగంటి రంగరామానుజన్ దం పతులు, రేఖ, రమ్యశ్రీలకు ఆలయ కమిటి వారు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎం.పి.లక్మణరావు, ఆలయ అర్చకులు ముడుంబై హరీష్ కుమారాచార్యులు, ఆలయ సిబ్బంది గుమ్మిత గోవిందరెడ్డి, యరగాని కిరణ్‌గౌడ్, యరగాని రమేష్, యరగాని ఉపేందర్, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

*హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 1 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని, ఎమ్మెల్యే పద్మావతిరెడ్డిని హుజూర్‌నగర్ ప్రాంత పలువురు కాంగ్రెస్ నా యకులు హైద్రాబాద్‌లోని కొండాపూర్‌లో వారి నివాసంలో కలిసి మంగళవారం పరామర్శించారు. మంత్రి తండ్రి పురుషోత్తంరెడ్డి రెండు రోజులక్రితం మృతి చెంద గా స్థానిక నాయకులు మంత్రిని కలిసి ఓదార్చి సానుభూతిని తెలిపారు. సానుభూతి తెలిపిన వారిలో మాజీ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అల్లం ప్రభాకర్‌రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కస్తాల శ్రావణ్‌కుమార్, కౌన్సిలర్లు తేజావత్ రాజానాయక్, కారింగుల విజయ వెంకటేశ్వర్లు, టిపిసిసి మాజీ ప్రచార కార్యదర్శి అజీజ్‌పాషా, సమ్మెట సుబ్బరాజు, ఎం.ఎ.మజీద్, కోల మట్టయ్య, జంజిరాల సైదులు, ఎడవెల్లి వీరబాబు, కస్తాల సైదులు, రెడపంగు రాము, కస్తాల రవి తదితరులున్నారు.



## హుజూర్ నగర్ వార్త

## అర్హులందరికీ రేషన్ కార్డులు, ఇండ్లు ఇవ్వాలి

**- సిపిఎం కార్యదర్శి వర్గ సభ్యులు పారేపల్లి**

*నేరేడుచర్ల అక్టోబర్ 1 ప్రభాతవార్త*



అర్హులందరికీ రేషన్ కార్డులు, ఇండ్లు ఇవ్వాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పారేపల్లి శేఖర్‌రావు డిమాండ్ చేశారు. మంగళవారం నేరేడుచర్ల మండలంలోని మేడారం గ్రామంలో జరిగిన సిపిఎం పార్టీ గ్రామ మహాసభలో పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని, ముఖ్యంగా పేద ప్రజలు రేషన్ కార్డులు లేక సొంత గృహాలు లేక ఇబ్బందులు పడుతున్నారని, గత 10 సంవత్సరాల నుండి తెలంగాణలో రేషన్ కార్డులు జారీ చేయలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే రేషన్ కార్డులు జారీ చేపట్టాలన్నారు. రైతు భరోసా ఎకరాకు రూ.7500 చొప్పున వెంటనే విడుదల చేసి రైతాంగాన్ని అప్పులపాలు కాకుండా ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి సిరికొండ శ్రీను, సీనియర్ నాయకులు అరబండి శ్రీరామయ్య, అరబండి భూషయ్య, కట్ట మధు, మామిడి నాగసైదులు, మామిడి జానకిరాములు, లొడంగి వీరబాబు, సైదులు, భిక్షం , పాపులు, జగ్గయ్య తదితరులు పాల్గొన్నారు.

## కార్పోరేట్ హెయిర్ సెలూన్‌ను వ్యతిరేకిస్తూ నాయి బ్రాహ్మణుల నిరసన

*నేరేడుచర్ల అక్టోబర్ 1 ప్రభాతవార్త*



నేరేడుచర్ల పట్టణంలో నూతనంగా ప్రారంభించనున్న కార్పోరేట్ హెయిర్ సెలూన్‌ను వ్యతిరేకిస్తూ మంగళవారం నాయి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం అధ్యక్షుడు మొగరాల వాసు మాట్లాడుతూ నేరేడుచర్లలో గత 30 సంవత్సరాలుగా నివసిస్తూ వృత్తిపరంగా హెయిర్ సెలూన్‌ను నాయి బ్రాహ్మణ కుటుంబీకులు నిర్వహిస్తున్నారని వారి వృత్తికి ఆటంకం కలిగిస్తూ గత కొంతకాలంగా ఇతర కులాలకు చెందిన వారు కార్పోరేట్ హెయిర్ సెలూన్‌ను ఏర్పాటు చేయడం దురదృష్టకరమన్నారు. కార్పోరేట్ హెయిర్ సెలూన్ వలన వృత్తిపరమైన నాయి బ్రాహ్మణులకు తగినంత పనిలేక ఆర్థికంగా తీవ్రనష్టం జరుగుతుందని విచారం వ్యక్తం చేశారు. నాయి బ్రాహ్మణులను ఆదుకునేందుకు ప్రభుత్వం 50 సంవత్సరాలు పైబడిన వారికి పింఛన్, హెల్త్‌కార్డులు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణుల సంఘం సభ్యులు మొగరాల సత్యనారాయణ, ప్రదాన కార్యదర్శి కాపర్తి శ్రీను, ఉపాధ్యక్షులు రాచమల్ల కృష్ణ, కార్యదర్శి మేడిపల్లి నాగయ్య, కోశాధికారి పిల్లుట్ల లక్ష్మణ్, వీరస్వామి, ఉదయ్, రాంప్రసాద్, తిరుమలగిరి నాగేశ్వరరావు, సుందర్, పి.వెంకన్న, పి.నాగయ్య, నాగరాజు, సతీష్, టి.ఉపేందర్, కార్తీక్, నాగరాజు, వీరబాబు, ధనమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలగిరిలో అండర్ పాస్ వద్దు...రోడ్డే ముద్దు

### అండర్ పాస్‌తో చిరు వ్యాపారులు వీధిన పడతారని ఆవేదన

### అండర్ పాస్‌తో వందల కుటుంబాలు వీధిన పడతాయి



*తిరుమలగిరి 01 ప్రభాతవార్త*

తిరుమలగిరి పట్టణంలోలోని తెలంగాణ చౌరస్తాలో ఎన్‌హెచ్ (నేషనల్ హైవే ఆథారిటి) చేపట్టనున్న అండర్ పాస్‌తో ప్రజల నుంచి వ్యతిరేకత వ్యక్తమవుతుంది. దీని నిర్మాణం వల్ల వెయ్యి మంది కుటుంబాల జీవితాలు అంధకారమై పోతాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిని ఏలాగైనా అడ్డుకోవాలని అఖిలపక్షాలు కమిటీగా ఏర్పడి ఉద్యమ కార్యాచరణ రూపొందించుకున్నాయి. దశలవారీగా శాంతియుతంగా ఆందోళనలను ఉధృ తం చేయాలని నిర్ణయించుకున్నాయి. అవసరమైతే ఆమరణ దీక్షకైనా దిగుతామని కమిటీ సభ్యులు స్పష్టం చేశారు.

**అండర్ పాస్ నిర్మించవద్దని...**

తిరుమలగిరి ఎక్స్ రోడ్డులో తొర్రూర్-వలిగొండ రోడ్డుపై చేపట్టనున్న అండర్ పాస్ నిర్మాణం వల్ల ఇళ్ల యజమానులు, వ్యాపారులు, తోపుడు బండ్ల వ్యాపారులు, స్థానికులు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. అండర్ పాస్ నిర్మిస్తే వందలాది కుటుంబాలు వీధిన పడతాయని వాపోతున్నారు. దీని నిర్మాణం ఆపాలని గతంలో అప్పటి ఎమ్మెల్యే, మంత్రులకు వినతిపత్రాలు కూడా అందజేశారు. ప్రస్తుత శాసన సభ్యుడితో పాటు అధికారులకు కూడా విన్నవించారు. . నిరసనలు, రాస్తారోకోలు వంట వార్పులు, రిలే దీక్షలు చేయడంతో పాటు మళ్లీ అధికారులు, ప్ర జా ప్ర



తినిధులకు వినతిపత్రాలు ఇవ్వడం అవసరమైతే ధర్నాలు చేయాలని ఆ లోచనలో ఉన్నారు. తిరుమలగిరి ఎక్స్ రోడ్డు సమీపాన అండర్ పాస్ నిం ్మాణం చేసినట్లయితే వేల కు టు ంబా లతో పాటు వివిధ గ్రామాల నుంచి వచ్చే ప్రజలకు ఆటంకాలు ఎదురై ఈ మధ్య కాలంలో దినదిన అభివృద్ధి చెందుతున్న ఈ తిరుమలగిరి ము న్సిపాలిటీ అభివృద్ధి చెందకుండా అడ్డుకట్ట వేసినట్లు అవుతుందని స్థానికులలో చర్చగా మారింది. ఇప్పుడిప్పుడే అభివృద్ధి పథంలో వెళ్తున్న మున్సిపాలిటీని తుంగలో తొక్కినట్టు అవుతుందని పలువురు వాపోయారు.వ్యాపారాలు దెబ్బతింటాయి : గుండ భాస్కర్, వెంకటేశ్వర కిరాణ షాపు :

ఎక్స్ రోడ్డులో అండర్ పాస్ నిర్మాణం చేస్తే వ్యాపారాలు పూర్తిగా దెబ్బతింటాయి. దుకాణాలు నడపడం కష్టమవుతాయి. కిరాయిలు కూడా కట్టలేని పరిస్థితులు నెలకొంటాయి. నిర్మాణాన్ని ఆపాలి.

అండర్ పాస్ నిర్మాణం వద్దు : కోట సంధ్య, కూరగాయల వ్యాపారిని : నేను చౌరస్తాలో కూరగాయల దుకాణం నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాము. అండర్ పాస్ నిర్మాణం జరిగితే గోడ కట్టినట్లు అవుతుంది. ఈ మాత్రం కూడా దుకాణం నడుపుకోలేక కిరాయిలు కూడా కట్టే పరిస్థితి ఉండదు.




# ప్రజాస్వామ్యంలో బాధితులను పరామర్శిస్తే తప్పా

*మోత్కూర్ (ప్రభాతవార్త):*



హైదరాబాద్ నగరంలో హైడ్రా బాదితులని పరామర్శించడానికి బయలుదేరిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను కాంగ్రెస్ పార్టీ వారు అడ్డుకోవడం ప్రజాస్వామ్యాన్ని వ్యతిరేకించడమేనని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొనతం యాకూబ్ రెడ్డి, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పుణ్యబోయిన రమేష్ తీవ్రంగా తప్పుపట్టారు. మోత్కూర్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రజాస్వామ్యంలో బాధితులను పరామర్శించడం తప్పనుకుంటే కాంగ్రెస్ పార్టీని ప్రజలు సహించారని, ప్రజాస్వామ్యఆనికి గొడ్డలి పెట్టు లాంటిదని వారి విమర్శించారు. 6 గ్యారంటీల పేరా ప్రజలు నమ్మించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజా సమస్యలను ఆరు గ్యారెంటీన్లు పట్టించుకోకుండా ప్రజలను తప్పుదోవ పట్టించడానికి హైడ్రా పేరు నాటకాలు ఆడుతుందని వారు విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుబంధులిచ్చి రైతులకు భీమానందించి ప్రజల సంతోషాన్ని చూస్తే అధికారంలో వచ్చి 11 నెలలు కావస్తున్న నీతికి రైతుబంధు జాడలేదని, కనీసం రైతు బీమాను కూడా ప్రభుత్వం చెల్లించలేదని, పెన్షన్ల పేరా వృద్ధులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి త్వరలోనే బుద్ధి చెప్పే అవకాశం లభిస్తుందని వారు అన్నారు. ఈ సమావేశంలో పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షులు జంగ శ్రీను, మాజీ సర్పంచ్ బయని పిచ్చయ్య, బీఆర్ఎస్ నాయకులు మర్రి అనిల్ కుమార్, గజ్జి మల్లేశం, విష్ణు, రాంపాక నాగయ్య, క్రాంతి కుమార్ రెడ్డి, మొరిగాల శీను తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాల పండుగ బతుకమ్మ

*తిరుమలగిరి 01 ప్రభాతవార్త*

తెలంగాణ సంస్కృతి సంప్రదాయాల పండగ అయిన బతుకమ్మ పండుగను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తిరుమలగిరిలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక మున్సిపల్ చైర్‌పర్సన్ శాగంటి అనసూయ రాములు ముఖ్య అతిథిగా విచ్చేసి బతుకమ్మ సంబరాలను ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడైనా దైవాన్ని పూజించడానికి పువ్వులను ఉపయోగిస్తారు. మన తెలంగాణలో మాత్రం పువ్వులనే దేవుడిగా పూజించే పండుగ బతుకమ్మ పండుగ. ఈ బతుకమ్మ పండగ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను ప్రపంచ వ్యాప్తంగా తెలియజేసే గొప్ప సంస్కృతి సాంప్రదాయాల పండగ అని ఆమె వర్ణించారు. పాఠశాలలోని విద్యార్థులు ఉదయం నుండి బతుకమ్మలను పేర్చి చాలా ఆనందోత్సవాలతో పాఠశాలలో బతుకమ్మ పండుగ చేయడం చాలా గొప్ప విషయమని ఉపాధ్యాయులకు విద్యార్థులకు మరియు పుర ప్రజలకు అందరికి బతుకమ్మ పండుగ శుభాకాంక్షలతో పాటు దసరా శుభాకాంక్షలు కూడా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోమయ్య, వెంకన్న, ఉపేంద్ర, భానుప్రియ, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# అదుపు తప్పి పంట కాలువలోకి దూసుకెళ్లిన స్కూల్ బస్సు

### పదిమంది విద్యార్థులకు గాయాలు

### -విద్యార్థులను పరామర్శించిన ఎమ్మెల్యే..మెరుగైన వైద్యం అందించాలి

*మిర్యాలగూడ, అక్టోబర్ 1 ప్రభాతవార్త*



మిర్యాలగూడ మండలం అవంతీపురంలోని ప్రైవేట్ స్కూల్ బస్ అదుపు తప్పి పంట కాలువలోకి దూసుకపోవడంతో పదిమంది విద్యార్థులు గాయాలపాలైన ఘటనమంగళవారం జరిగింది. స్థానికులు, బాధితుల కథనం మేరకు సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం చిల్లేపల్లిలోని వివిఅర్ సిటీ సెంట్రల్ స్కూల్‌కు చెందిన సుమారు30మంది విద్యార్థులు అవంతీపురంలోని దేవాలయాలను దర్శించుకొని తిరిగి వెళ్తుండగా స్కూల్ బస్ ప్రమాదవశాత్తు పంట కాలువలోకి తీసుకపోవడంతో విద్యార్థులుఒకరిపై ఒకరు పడి గాయాలపాలయ్యారు. విద్యార్థులను హుటాహుటిన మిర్యాలగూడ ఏరియా అసుపత్రికి తరలించి వైద్య సేవలందించారు. ప్రమాదం జరిగిన స్థలంలోమేజర్ కాలువ ఉండి ఉంటే ప్రమాదం తీవ్రస్థాయిలో ఉండేదని విద్యార్థుల తల్లిదండ్రులు అందోళన వ్యక్తం చేస్తున్నారు. స్కూల్ డ్రైవర్ సైదులుపై కేసు నమోదు: మిర్యాలగూడ గ్రామీణ ఎస్ఐ లోకేష్మిర్యాలగూడ మండలం కిష్టాపురం, హట్యాతండా తదితర గ్రామాలకు చెందిన స్కూల్ పిల్లలను ఎక్కించుకొని స్కూల్‌కు వెళ్తూ. మార్గమధ్యలో అవంతీపురం గుట్టపైనవెంకటేశ్వరస్వామి గుడికి వెళ్లి తిరిగి స్కూల్‌కు వెళ్తూ గుట్ట రోడ్డు ద్వారా కిందికి దిగుతున్న క్రమంలో బస్సు డ్రైవర్ పెండెం సైదులు బస్సును వేగంగా నిర్లక్ష్యంగా నడిపి అదుపు చేయలేపోయి లింగంపల్లి రవి ఇంటి ప్రహారీగోడకు బలంగా ఢీకొట్టాడు. ఈ సంఘటనలోచందన, దీరావత్ దేవాదత్, అనూష్,దీరావత్ మహాలక్ష్మి, దీరావత్ వెన్నెల విద్యార్థులకు కాళ్లుకు,చేతులకు గాయాల య్యాయి. విద్యార్థిని తండ్రి బెజవాడ సతీష్ ఫిర్యాదు మేరకు డ్రైవర్ సైదులుపై కేసు నమోదు చేసి దర్యాప్తుచేస్తున్నట్లు మిర్యాలగూడ గ్రామీణ ఎస్ఐ పిల్లి లోకేష్ తెలిపారు.



మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్అర్ పరామర్శ: ప్రమాదం విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) వెంటనే ఏరియా అసుపత్రికి చేరుకున్నారు. గాయపడిన విద్యార్థులను పరామర్శించారు.ప్రమాదం జరిగిన తీరును తెలుసుకున్నారు. విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్య సిబ్బందిని అదేశించారు. దగ్గరుండి ఎక్సరే తీయించి, అవసరమైతే గాయాలు మేజర్ అయితే ప్రైవేట్ అసుపత్రికి తరలించి మెరుగైన వైద్య చికిత్స అందించాలని కోరారు. బాధిత విద్యార్థుల తల్లిదండ్రులకు ఫోన్ చేసి తాను అండగాఉంటానని, అందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా కల్పించారు. ప్రమాదం జరిగి రెండు గంటలైనా స్కూల్ యాజమాన్యం ఏరియా అసుపత్రికి రాకపోవడంపైతీవ్ర అగ్రహాం వ్యక్తం చేశారు. యాజమాన్యంతో ఫోన్లో మాట్లాడుతూ పిట్‌నెస్ లేని వాహనాలను ఎలా నడుపుతున్నారని, ప్రమాదం జరిగినప్పటికీ స్పందించిన తీరు బాగలేదంటూ తీవ్రంగా అగ్రహం వ్యక్తం చేశారు. అయన వెంట రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు ధీరావత్ స్కైలాబ్‌నాయక్, ధనావత్ సిద్దునాయక్, కాంగ్రెస్ నాయకులు, బిఎల్అర్‌బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

# దుర్గ ఉత్సవ నిర్వాహకులకు అవగాహన సదస్సు

భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:





మున్సిపల్, వివిధ గ్రామాలలో దుర్గా ఉత్సాహ నిర్వాహలకు స్థానిక ఎస్సై కె.భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ.. ఏర్పాటు చేసిన దుర్గ మండపాల వద్ద ఎల్లప్పుడూ నిర్వాహకులు అందుబాటులో ఉండే విధంగా చూసుకోవాలని, ఫైబర్‌తో కూడిన మండపాలు నిర్వహిస్తున్న నేపథ్యంలో అగ్నిప్రమాదాలు జరగకుండా దీపం వెలిగించేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, అఖండ దీపం కోసం దీపం కింద బియ్యంతో పాటు ఇనుప రేపుతో కూడిన అడ్డును పెట్టడం ద్వారా ప్రమాదం జరగదని, ఒకవేళ అగ్ని ప్రమాదం జరిగితే మంటను ఆర్పే విధంగా డ్రమ్ముల్లో నీటిని, ఇసుకని మండపం వద్ద అందుబాటులో ఉంచాలని, శబ్ద కాలుష్యం నేపథ్యంలో డిజే పర్మిషన్లు లేవని, మిక్సర్‌తో కూడిన సౌండ్ ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంత్రిభద్రతల మధ్య ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ఉల్లాసంగా జరుపుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ శంకర్ నాయక్, సైదిరెడ్డి, జమిందార్ యాదగిరి, శ్రీనివాస్, ప్రొవిషన్ ఎస్సై వంశీ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో ఘనంగా బతుకమ్మ వేడుకలు

భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:



మున్సిపల్ కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ పండుగను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు చక్కటి వేషాధారణతో బతుకమ్మ పాటలతో ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ వంగూరి పాండు, అకాడమిక్ డైరెక్టర్ వంగూరు స్వాతి, ప్రధానోపాధ్యాయులు విశ్వనాధ్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు న్యాయ విజ్ఞాన సదస్సు

హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 1 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ పట్టణంలోని సబ్ జైల్‌లో నేడు (బుధవారం) న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహిస్తున్నట్లు సీనియర్, జూనియర్ సివిల్ జడ్జిలు జిట్టా శ్యాంకుమార్, మా రుతి ప్రసాద్‌లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాంధీ జయంతి సందర్భంగా సబ్ జైల్‌లో సూర్యాపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి గోవర్ధన్‌రెడ్డి ఆదేశాల మేరకు గాంధీ జయంతితోపాటు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. అలాగే హుజూర్‌నగర్ కోర్టు ప్రాంగణంలో స్వచ్ఛత కార్యక్రమం నిర్వ హిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, న్యాయశాఖ సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొనాలని కోరారు.

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన జేఎల్‌ఎం కుటుంబానికి ఆర్థిక సహాయం

అడ్డగూడూరు ప్రభాతవార్త:



రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన జేఎల్‌ఎం కుటుంబానికి బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి చౌగోని సత్యం గౌడ్ రూ.5వేల ఆర్థిక సాయం అందించి తమ ఔదర్యాన్ని చాటుకున్నారు. చిర్రగూడూరు గ్రామానికి చెందిన షేక్ మెసీన్ పాషా(25) జూనియర్ లైన్మెన్‌గా పనిచేసేవాడు. 8 నెలల కిందట ఆత్మకూర్ సమీపాన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ ఇటీవల మరణించారు. మంగళవారం మెషీన్ పాషా దశదిన కర్మకు హాజరైన బీఆర్ఎస్ నాయకులు ఇటువంటి విషాదంలో ఉన్న కుటుంబానికి మాజీ సర్పంచ్ పరమేశ్ రూ.3వేలు మిగతా బీఆర్ఎస్ నాయకులు అంతా కలిసి రూ.17వేలు పోగు చేసి మృతుడి తల్లిదండ్రులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కమ్మంపాటి పరమేష్, మాజీ జడ్పీటీసీ చౌగోని మంజుల, కమ్మంపాటి మల్లయ్య, చౌగోని సోమన్న, శీల ఐలయ్య, శీల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలి

- పరిశ్రమల్లో కార్మికులు శ్రమ దోపిడికి గురవుతున్నారు
- వలస కార్మికులకు పరిశ్రమ యాజమాన్యాలు రక్షణ కల్పించాలి
- కార్మికులకు అన్యాయం చేస్తే ఉవ్వెత్తున ఉద్యమంచేస్తాం

చింతలపాలెం అక్టోబర్ 1 ప్రభాతవార్త



పెరుగుతున్న ధరలకు అనుగుణంగా సిమెంట్ పరిశ్రమ యాజమాన్యాలు కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని సిమెంట్ క్లస్టర్ పరిశ్రమ వర్కర్స్ యూనియన్ సిఐటియు కనీ ్వనర్ వట్టెపు సైదులు అన్నారు. మంగళవారం మండలపరిదిలో దొండపాడు గ్రామంలో సిమెంట్ క్లస్టర్ పరిశ్రమ వర్కర్స్ యూని యన్ సిఐటియు ఆధ్వర్యంలో జువారి సిమెంట్ కార్మికుల సమావేశం శౌరి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో వట్టెపు సైదులు మాట్లాడుతూ పరిశ్రమల్లో కార్మి కులు శ్రమ దోపిడికి గురవుతున్నారన్నారు. కేంద్ర, రాష్ట ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలపై సిఐటియు దేశవ్యాప్తంగా కార్మికులను ఐక్యపరిచి పోరాటాలు నిర్వహిస్తామని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను, సిమెంట్ యాజమాన్యాలను హెచ్చరించారు. కార్మిక వ్యతిరేక మూడు చట్టాలను తీసుకొచ్చి కార్మికులకు ద్రోహం చేశా రన్నారు. ఫ్యాక్టరీల్లో వలస కార్మికులకు రక్షణ లేక కార్మికులు చనిపోతున్నా యాజమాన్యం ఏ మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. కాంట్రాక్ట్ కార్మికులకు ఈఎస్ఐ, పిఎఫ్, బోనస్‌లు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అన్ని సిమెంట్ పరిశ్రమల్లో యాజమాన్యాన్ని కోరారు. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై సిఐటియు అనేక పో రాటాలు నిర్వహిస్తున్నామన్నారు. కనీస వేతనం రూ.26 వేలు ఇవా ్వలన్నారు. హుజూర్‌నగర్‌లోని ఈఎస్ఐ హాస్పటల్‌లో కార్మికులకు మెరుగైన వైద్యం అందించడంలో సంబంధిత అధికారులు వైఫల్యం చెందారన్నారు. కార్మికులకు మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో యూని యన్ అధ్యక్షులు నాగయ్య, శౌరి, రవి, నన్నెసా, సాంబ, జయరాజు, వీరయ్య, రాజశేఖర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## డిఎస్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 1 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ పట్టణంలోని 14వ వార్డుకు చెందిన మోదాల శంభమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. శంభమ్మ కుటుంబం ఆర్ధికంగా ఇబ్బంది పడుతుండటంతో డిఎస్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి 25 కేజీల బియ్యంను మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా డిఎస్ ఆర్ ట్రస్ట్ చైర్మన్ దగ్గుపాటి బాబూరావు మాట్లాడుతూ ట్రస్ట్ తరపున ఎనో ్న సేవా కార్యక్రమాలు చేస్తున్నామని, అంబేద్కర్, మదర్ థెరిసా ్వలే ఆదర్శంగా భవిష్యత్ లో ట్రస్ట్ తరపున మరెన్నో సేవా కార్యక్రమాలు చేస్తామని అన్నారు. ఈ కార్య క్రమంలో నెమ్మోజు చంటి, గొర్రె వీరబాబు, తుపాకుల శ్రీను, అలవాల నరేష్, గో విందు, కొండలు, రాళ్లబండి మంగమ్మ, సాయమ్మ, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## కార్పెంటర్స్ యూనియన్ ఎన్నిక

హుజూర్‌నగర్‌రూరల్ అక్టోబర్ 1 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ పట్టణంలోని లింగగిరి రోడ్డులో గల పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో హుజూర్‌నగర్ మండల కార్పెంటర్స్ యూనియన్ కమిటి ఎన్నిక మంగళవారం గౌరవ అధ్యక్షులు చేపూరి నర్సింహాచారి, రాగి శ్రీనివాసాచారిల సమక్షంలో జరిగింది. యూనియన్ అధ్యక్షులుగా గోధూరి బ్రహ్మాచారి, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పెద్దోజు సూర్యనారాయణచారి, ప్రధాన కార్యదర్శిగా దేశోజు ఉపేంద్రచారి, కోశాధికారి రాగి రాజశేఖర్‌లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎన్నికైన కమిటి నాయకత్వం సభ్యులు మాట్లాడుతూ కార్పెంటర్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార ్యక్రమంలో నాయకులు నాగాచారి, శ్రీనివాసాచారి, బ్రహ్మాచారి, శివ, అనిల్, దుర్గాచారి, షేక్ అలీ, శ్రీపాది నర్సింహాచారి, శ్రావణ్, వీరాచారి, లక్ష్మా చారి, బ్రహ్మాచారి, నారాయణచారి, వెంకటాచారి, నాగేంద్రచారి, శంకరాచారి, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

మోతె,1అక్టోబర్,ప్రభాతవార్త:

పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎంపిడివో ఆంజనేయులు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఐటిసి గ్రీన్ క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో స్వచ్ఛత ఈ సేవా కార్యక్రమంలో భాగంగా అధికారులు ,ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. పచ్చదనం,పరిశుభ్రత గురించి వారు వివరించారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి,వాటిని సంరక్షించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి నాగరాజు, ఎపిఎం వెంకయ్య,ఎపివో నగేష్,ఐటిసి ఎం ఎస్‌కె గ్రీన్‌క్రాస్ సంస్థ సిఈవో ఇస్రా ఉపేందర్, ఫీల్డ్ అసిస్టెంట్లు , పారిశుధ్య కార్మికులు, రాంబాబు, రవీందర్, నవీన్,సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఫ్యామిలీ డిజిటల్ కార్డుల ప్రయోగాత్మక సర్వేను పక్కాగా జరిపించాలి

## -కలెక్టర్లతో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీఎస్ శాంతికుమారి వీసీ ద్వారా సమీక్ష

భువనగిరి ప్రభాతవార్త:

రాష్ట్రంలో ఫ్యామిలీ డిజిటల్ కార్డుల జారీ కోసం ప్రయోగాత్మకంగా ఈనెల 3వ తేదీ నుండి పైలెట్ ప్రోగ్రామ్ కింద చేపట్టనున్న ప్రయోగాత్మక సర్వేను పక్కాగా జరిపంచాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ.శాంతికుమారి సూచించారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డుల సర్వే, నగరాలు, పట్టణ ప్రాంతాల విస్తరణకై ప్రతిపాదనలు, భూముల క్రమబద్ధీకరణ(ఎల్ఆర్ఎస్) దరఖాస్తుల సత్వర పరిష్కారం, డుబల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపు కోసం అర్హులైన లబ్ధిదారుల ఎంపిక, ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు తదితర అంశాలపై మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయా జిల్లాల కలెక్టర్లతో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీఎస్ శాంతికుమారి సమీక్ష జరిపారు. డిజిటల్ కార్డుల జారీకై ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో రెండు గ్రామాలలో ప్రయోగాత్మక సర్వే నిర్వహించాలన్నారు. అర్బణ్ నియోజకవర్గాలైతే రెండు వార్డులు, డివిజన్లను ఎంపిక చేయాలని సూచించారు. ఇంటింటి పరిశీలన చేపట్టి, ప్రతి కుటుంబానికి సంబంధించిన వివరాలను సమగ్రంగా పరిశీలించాలని, ఈనెల 8వ తేదీ నాటికి సర్వేను పూర్తి చేయాలని అన్నారు. 9న స్క్రూటినీ జరిపి, 10వ తేదీన సర్వేకు సంబంధించి అన్ని అంశాలతో సమగ్ర నివేదిక పంపించాలని కలెక్టర్లకు మార్గనిర్దేశం చేశారు. భూముల క్రమబద్ధీకరణ(ఎల్ఆర్ఎస్) దరఖాస్తులను సత్వరమే పరిష్కరించేందుకు ప్రత్యేక చొరవ చూపాలని మంత్రి పొంగులేటి కలెక్టర్లకు సూచించారు. ఎలాంటి సమస్యలు, ఇబ్బందులకు తావులేకుండా ధాన్యం సేకరణ ప్రక్రియను సజావుగా నిర్వహించాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్సులో జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్, రెవెన్యూ అదనపు కలెక్టర్ బేన్ షాలోమ్, జిల్లా రెవెన్యూ అధికారులు అమరేందర్, శేఖర్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి సునంద, మున్సిపల్ కమీషనర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక కార్యాచరణ

## జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త

రోడ్డు ప్రమాదాలు అధికంగా జరిగే ప్రాంతాలను గుర్తించి నివారణ చర్యలకై దత్తత తీసుకున్న పోలీస్ అధికారులు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణ చర్యల్లో భాగంగా నల్లగొండ జిల్లా ఎస్పీ నిత్యం ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజల విలువైన ప్రాణాలు కాపాడుటకు చర్యలు చేపడుతూ ప్రమాదాలకు గల కారణాలను ఎప్పటికప్పుడు సంబంధిత అధికారులతో సమీక్షిస్తూ నివారణ చర్యలు తీసుకోవడం జరుగుతుంది. జిల్లాలోని నేషనల్ హైవే, స్టేట్ హైవే, ఆర్ అండ్ బి మరియు పంచాయతీరాజ్ రోడ్లపై ఉన్న బ్లాక్ స్పాట్‌లను గుర్తించి జిల్లా స్థాయి అధికారి జిల్లా ఎస్పీ నల్లగొండ మండలం, అడిషనల్ ఎస్పీ, వేములపల్లి మండలం, నల్లగొండ డిఎస్పీ కేతేపల్లి మండలం, మిర్యాలగూడ డిఎస్పీ మిర్యాలగూడ మండలం, దేవరకొండ డిఎస్పీ చింతపల్లి మండలాలను దత్తత తీసుకోని వారం వారం సందర్శిస్తూ సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ ప్రమాదాల చర్యలపై రాష్ట్ర రహదారుల సంబంధిత అధికారులకు నివేదిక పంపుతూ అవసరమైన చర్యలు చేపట్టడం జరుగుతుంది. దీనిలో భాగంగా జిల్లా ఎస్పీ నల్లగొండ మండలం అద్దంకి రోడ్డు చర్లపల్లి బైపాస్, బ్లాక్ స్పాట్ సందర్శించి పరిశీలించి ప్రమాదాల కారణాలను గుర్తించి అక్కడ అవసరమైన వేగ నియంత్రణ సూచికలు బొల్లార్డు రేడియం స్టడ్స్, బ్లింకింగ్ లైట్స్, రేడియం స్టిక్కర్స్, సర్వీస్ రోడ్లు, పాదచారులు రక్షణ గోడలపై సంబంధిత అధికారులతో మాట్లాడి పనులు ప్రారంభించడం జరిగింది. దీనిలో భాగంగా ఈరోజు అదే రహదారి వెంట ఉన్న తరుచూ చెర్వుగట్టు వద్ద మరియు రోడ్డు దాటే క్రమంలో అధిక ప్రమాదాలు జరుగుతూ ఎల్లారెడ్డిగూడెం చెర్వుగట్టు వద్ద మరియు అనపర్తి 12వ బ్యాటలియన్ వద్ద పరిశీలించి ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టడం జరుగుతున్నాయి. అంతేకాకుండా జిల్లా రహదారుల వెంట ఉన్న గ్రామాల్లో పోలీసు కళాజాత బృందం ద్వారా ఎప్పటికప్పుడు రోడ్డు ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించనున్నారు. రహదారి వెంట ఉన్న గ్రామాలలో విలేజీ రోడ్ సేఫ్టీ కమిటీలను ఏర్పాటు చేసి వారి ద్వారా కూడా ప్రమాదాలు జరగకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ఎస్పీ వెంట నల్గొండ డిఎస్పీ శివరాంరెడ్డి, రూరల్ ఎస్ఐ సైదాబాబు, ఎస్ఐ నార్కట్‌పల్లి క్రాంతి, డిటిఆర్బి రిటైర్ సిఐ అంజయ్య మరియు రోడ్డు సేఫ్టీ ఇంజనీర్లు పాల్గొన్నారు



# వయో వృద్ధులు లేని సమాజం ఉండదు

## స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి.పూర్ణచంద్ర

నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త

జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ప్రతి సంవత్సరం పెద్దల దినోత్సవం జరుపుకున్నంత మాత్రాన సరిపోదని వారికి సరైన విలువ, గౌరవాన్ని ఇచ్చినప్పుడే అది సార్థకమవుతుందని అన్నారు. మీరు లేని సమాజం ఊహించలేనిది. సమాజంలో మీది ఉత్కృష్ట భాగం. మీ కృషి వల్లే సమాజం కొనసాగుతుంది అని ఆయన అన్నారు. సమాజానికి ప్రతి ఒక్కరు సేవ చేసినట్లుగానే వయో వృద్ధుల సేవను సైతం మర్చిపోలేమని తెలిపారు. కుటుంబ పెద్దలను గౌరవించుకోవాల్సిన బాద్యత వారిని గుర్తించాల్సిన బాధ్యత ప్రతి ఒకరిపై ఉందన్నారు. వయో వృద్ధుల సంక్షేమానికి సంబంధించి 2007లో వచ్చిన చట్టం కొద్దిపాటి మాత్రమే ఉపవశమనం కల్పించిందని చెప్పారు. జిల్లాలో వయో వృద్ధులకు సంబంధించి 280 కేసులు నమోదయ్యాయని వాటిని త్వరగా పరిష్కరించాలని తెలిపారు. మండల స్థాయిలో వయో వృద్ధుల కమిటీల ఏర్పాటు, వారికి చికిత్స తదితర విషయాలపై జిల్లా యంత్రాంగం దృష్టి సారిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన వయో వృద్ధులను సన్మానించారు. వయో వృద్ధుల జిల్లా అసోషియేషన్ తరఫున స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌ను, అతిథులను సన్మానించారు. అడిషనల్ ఎస్పీ రాములు నాయక్, జిల్లా సంక్షేమ అధికారి సక్కుబాయి, డిఆర్‌డిఏ అడిషనల్ పిడి శారద, వయో వృద్ధుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు మల్లికార్జునరావు తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వయో వృద్ధులు, పాల్గొన్నారు.



# తల్లిదండ్రులను ఆప్యాయతగా చూడకపోతే ట్రిబ్యునల్‌ను ఆశ్రయించవచ్చు

## -జిల్లా కలెక్టర్ హనుమంతుకే.జెండగే

భువనగిరి ప్రభాతవార్త:



వృద్ధుల సంక్షేమం కోసం అనేక చట్టాలు వచ్చాయని, వాటిపై వృద్ధులకకు అవగాహన కల్పించి వారికి న్యాయం చేయడం జరుగుతుందని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన గావించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. వృద్ధాప్యంలో తల్లిదండ్రుల చూసే బాధ్యత పిల్లలపై ఉందని, పిల్లలు వారి తల్లిదండ్రులకు ప్రేమ, ఆప్యాయతలను పంచాలన్నారు. పిల్లలు వారి తల్లిదండ్రులను చూడకపోతే మెయిన్టేనెన్స్ ట్రిబ్యునల్‌కు దరఖాస్తు చేసుకోవచ్చునని అన్నారు. సీనియర్ సిటిజన్ సంరక్షణ చట్టం 2007లో రావడం జరిగిందని అన్నారు. ఈ చట్టం ప్రకారం పిల్లలు తమ తల్లిదండ్రులను ఆర్థికంగా, శారీరకంగా, ఆరోగ్యం పరంగా పర్యవేక్షించాల్సిన బాధ్యత పిల్లలపై ఉందన్నారు. సీనియర్ సిటిజన్స్‌కు పెన్షన్ ఆరోగ్య బీమా వంటి సౌకర్యాలు ప్రభుత్వం కల్పించిందన్నారు. విలువలతో కూడిన సంస్కృతి, సాంప్రదాయాలు పిల్లలకు నేర్పించాలని కలెక్టర్ సూచించారు. తల్లిదండ్రుల బాధ్యత పిల్లలదేనని, వారిని జాగ్రత్తగా చూసుకోవాలని, లేనిచో చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వయో వృద్ధుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతూ వారి సంక్షేమం కోసం పాటుపడాలని ఆయన అన్నారు. వయో వృద్ధులకు సంబంధించిన ప్రతి సమస్య పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. వృద్ధుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, వయో వృద్ధులను ప్రేమతో చూసుకోవాల్సిన బాధ్యత పిల్లలపైన ఉందని అన్నారు. 1991వ సంవత్సరం అక్టోబర్ 1వ తేదీని వయోవృద్ధుల దినోత్సవంగా జరుపుకోవడం జరుగుతుందని అన్నారు. వయోవృద్ధులు పిల్లలకు ఎవరూ భారం, బరువు కాకూడదని, ఉమ్మడి కుటుంబ వ్యవస్థ, మన సాంప్రదాయమని పిల్లలకు తెలియజేయాలన్నారు. తల్లిదండ్రులకు పోషణ చట్టాలపై మండలాలలో అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్, జిల్లా సంక్షేమ అధికారి కే.నరసింహ రావు, యాదగిరిగుట్ట ఏసీపీ రమేష్, డిఎంఎండ్ హెచ్ఓ యశోద, భువనగిరి ఆర్డీవో అమరేందర్, చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి, సీనియర్ సిటిజన్ అసోసియేషన్ సభ్యులు బాలేశ్వర్, పోలి శంకర్ రెడ్డి, రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు కే.మోహన్ రెడ్డి, బాలరాజు, సూపర్డెంట్ శశికళ, సిడిపివోలు స్వరాజ్యం, శైలజ, జ్యోత్స్న, రమ సమీరా మీర్జా, జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# సమాచార సేకరణ మాసోత్సవంగా జరపాలి

## -ఆర్టీఐ ఆక్టివిస్ట్ కొడారి వెంకటేష్

భువనగిరి ప్రభాతవార్త:

సమాచార హక్కు చట్టం-2005, ఏర్పడి రెండు దశాబ్దాలు అవుతున్న సందర్భంగా అక్టోబర్ మాసాన్ని సమాచార సేకరణ మాసోత్సవంగా జరపాలని ఆర్టీఐ ఆక్టివిస్ట్, సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్ కోరారు. మంగళవారం భువనగిరి జిల్లా హెడ్ పోస్ట్ ఆఫీస్‌లో మొదటి సమాచార దరఖాస్తును రిజిస్టర్ పోస్టు చేసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. సమాచార హక్కు చట్టం-2005, అక్టోబర్ 12 నుండి అమల్లోకి వచ్చిన సందర్భాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. సహ కార్యకర్తలు అక్టోబర్ 1 నుండి 31 వరకు ప్రతిరోజు ఆయా ప్రభుత్వ శాఖలకు సమాచారం కోసం దరఖాస్తు చేసి, సమాచారాన్ని సేకరించాలని ఆయన పిలుపునిచ్చారు. పాలనలో పారదర్శకత జవాబుదారీతనం, అవినీతి రహిత సమాజం కోసం సహాచార హక్కు చట్టం-2005ను పకడ్బందీగా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గత 18 నెలలుగా ఖాళీగా ఉన్న సమాచార(చీఫ్) ప్రధాన కమీషనర్, సమాచార కమీషనర్‌లను, అన్ని అర్హతలు ఉన్న వారిని యుద్ధ ప్రాతిపదికన నియామకం చేయాలని ఆయన ముఖ్యమంత్రిని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గతంలో ఆర్టీఐ ఆక్టివిస్ట్‌గా చురుకైన పాత్ర పోషించారని, ఆర్టీఐ చట్టం-2005ను సమర్థవంతంగా అమలు చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

## విద్యార్థులు క్రీడలలో రాణించాలి

### -తహసిల్దార్ శాంతిలాల్

మోటకొండూర్ ప్రభాతవార్త:

విద్యార్థులు క్రీడలలో మంచి నైపుణ్యం సాధించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సబ్ రిజిస్ట్రార్ తహసిల్దార్ శాంతిలాల్ అన్నారు. ఆయన మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన 68వ ఉమ్మడి నల్గొండ జిల్లా స్థాయి 14 సంవత్సరాల నుండి 17 సంవత్సరాలలోపు బాల బాలికల హ్యాండ్ బాల్ పోటీలలో పాల్గొనెందుకు ఎంపిక కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. క్రీడాకారులు రాష్ట్ర స్థాయి పోటీలలో రాణించి జిల్లాకు పథకం సాధించాలని కోరారు. 17 సంవత్సరాల బాలబాలికల జట్లు ఈనెల 3 నుంచి 5 వరకు నారాయణపేట జిల్లాలో జరుగుతాయని యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి బెజ్జం బాలకృష్ణ తెలిపారు. ఎంఈఓ కే.రఘురాం రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహక కార్యదర్శి, స్థానిక పాఠశాల



ఉపాధ్యాయులు బాతల గోపాల్, భాగ్యశ్రీ, ప్రభాకర్ రెడ్డి, విశ్వరూపం, ఫిజికల్ డైరెక్టర్లు నాతి మల్లేశం, దశరథ రెడ్డి, పూల నాగయ్య, మధుసూదన్, జోసెఫ్, వినోద్ కుమార్, బాలాజీ, రవీందర్, చంద్రశేకర్, కేశనాగులు, రమేష్ రెడ్డి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## భీమరి గూడెంకు బ్రిడ్జి నిర్మించాలి

తుర్కపల్లి ప్రభాతవార్త:

తుర్కపల్లి మండలం గంధమల్ల గ్రామ పరిధిలోని భీమరిగూడెంకు బ్రిడ్జి నిర్మించాలని గ్రామస్తులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు వాగు వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ.. గంధమల్ల గ్రామ పరిధిలోని భీమరిగూడెం గ్రామస్తులకు ప్రధానంగా గ్రామం నుండి బయటకు వెళ్లడానికి భీమరి గూడెం నుండి పీర్ల పల్లికి రోడ్డు మార్గం కలదని, అట్టివాగు వర్షాకాలంలో నీళ్ల రావడంతో గ్రామానికి రాకపోకలు నిలిచిపోవునని ఆవేదన వ్యక్తం చేశారు. వాగుపై చిన్నపాటి బ్రిడ్జి నిర్మించాలని గత ప్రభుత్వం ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డిని పలుమార్లు వేడుకున్నా కానీ ఎలాంటి పనులు చేయలేదని అన్నారు. నేటి ప్రభుత్వ విఫ్ ఐలయ్య ప్రచార సమయంలో బ్రిడ్జి నిర్మించాలని కోరినట్టు తెలిపారు. గ్రామంలో 250 మంది నివాసం ఉంటున్నట్లు గత వారంలో ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్య కాళేశ్వరం నీళ్ల వదలడంతో వాగు ఉధృతంగా పారి మేము గతంలో సొంత నిధులతో వేసుకున్న పెద్ద మోరి పైప్ లైన్లు కొట్టుకుపోయి రోడ్డు కూడా కొట్టుకపోవడం జరిగిందని, ఒక వారం నుండి పిల్లలను స్కూల్‌కు పంపించడం లేదని, జ్వరం వచ్చిన అత్యవసర సమయాల్లో వాగు దాటి పోలేని పరిస్థితుల్లో గ్రామంలో మీకు బిక్కుమంటూ జీవితాన్ని గడుపుతున్నామని అన్నారు. గత



ప్రభుత్వాలు పట్టించుకోలేదు ఇప్పటి ప్రభుత్వమైన స్పందించి మా సమస్యను పరిష్కరించాలని కోరుచున్నట్లు తెలిపారు. లేనిపక్షంలో కాళేశ్వరం నీటి విడుదల వద్దకు వెళ్లి అక్కడ నీటిని బంద్ చేస్తామని, అదేవిధంగా తహసిల్దార్, ఎంపీడీవో కార్యాలయాన్ని ముందు రాస్తారోకో నిర్వహించి ముట్టడిస్తామని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి బ్రిడ్జిని ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు రమణబోయిన శ్రీశైలం, రాగుల పాపయ్య, భీమరి ప్రశాంత్, కృష్ణ, గణేష్, జహంగీర్, బాలయ్య, ఐలయ్య, పిట్టల వెంకటేష్, కాటమయ్య, ఆంజనేయులు, ఓంకార్, భీమరి శ్రీకాంత్, కృష్ణ రమేష్, సత్తయ్య, మహిళలు పాల్గొన్నారు.

## శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో మాస శివరాత్రి రుద్రాభిషేకం

రాజాపేట ప్రభాతవార్త:

మండల కేంద్రమైన రాజాపేటలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో మంగళవారం రాత్రి పరమశివుడికి రుద్రాభిషేకం అత్యంత భక్తిశ్రద్ధాలతో నిర్వహించారు. స్వస్తి శ్రీ క్రోధి నామ సంవత్సర భాద్రపద బ! త్రయోదశి మాసశివరాత్రి సందర్భంగా శ్రీ రామకృష్ణ సాయి మందిరం భజన మందిరంలో సాయంత్రం 6 గంటలకు రుద్రాభిషేకములు, పంచామృతాభిషేకములు, ఫలరసాభిషేకములు, విశేష అభిషేకములు, ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ నిర్వహించారు. భక్త మహా శయులు సాంప్రదాయ దుస్తులు ధరించి స్వామి వారి అభిషేకములో పాల్గొన్నారు. తీర్థ ప్రసాదములు తీసుకొని భోళాశంకరుని కృపకు పాత్రులయ్యారు. పూజ నిర్వహణ ప్రసాదం దాత మంచాల భద్రయ్య కవిత దంపతులు అందజేశారు. భక్తులు అధిక సంఖ్యలో




అభిషేక పూజలో పాల్గొన్నారు. సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం వేద ఆశీర్వచనం చేసి ఆలయ అర్చక స్వాములు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బల్ల దామోదర్, నంగునూరు రాజు, ఉప్పల రమేష్, చామకూర భద్రయ్య, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కుర్రారంలో అక్రమ ఇసుక రవాణాపై స్పందించిన రెవెన్యూ అధికారులు

### -ఇసుక దోపిడిబాగోతంపై కలెక్టర్‌కు నివేదిక

### -ఇసుక డంప్‌లు సీజ్, ట్రాక్టర్లపై కేసు నమోదుకు సిఫారస్

రాజాపేట ప్రభాతవార్త:

ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా సంచలనం కలిగించిన రాజాపేట మండలం కుర్రారం ఇసుక మాఫియా బాగోతంపై ఎట్టకేలకు రెవెన్యూ అధికారులు స్పందించారు. మంగళవారం తహసిల్దార్ దామోదర్ ఆదేశాల మేరకు ఆర్ఐ నర్సింలు కురారం గ్రామంలో ఉన్న అక్రమ ఇసుక డంపులపై పంచనామా నిర్వహించి, ఇసుక తరలించిన చెక్ డాం సమీప ప్రదేశ వివరాలను అధికారులకు పంపారు. కేవలం నాలుగు ట్రిప్పుల అనుమతి తీసుకున్న ఇసుక ట్రాక్టర్ల యజమానులు 14 ట్రిప్పులను అక్రమంగా ఇసుక రవాణా చేసి డంపు చేసి రోజుకు వేలకు వేలు దండుకుంటున్నట్లు రెవెన్యూ



అధికారుల విచారణలో తేలడంతో చర్యలు గైకొనాలని కోరుతూ కేసులు నమోదు చేయాలని కోరారు. ఈ విషయంపై రాజకీయ వత్తిళ్లు వస్తున్నట్లు రెవెన్యూ అధికారులు విలేకరులకు తెలియజేశారు. ఎలాంటి వత్తిళ్లకు తలగకుండా విధులు నిర్వర్తించాలని ప్రజలు, రైతులు కోరుతున్నారు.

## కుర్రారం అంగన్వాడీ కేంద్రంలో గ్రాండ్ పేరెంట్స్ డే, బతుకమ్మ సంబరాలు

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండలం కుర్రారం అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం గ్రాండ్ పేరెంట్స్ డే వృద్ధులకు సన్మానం బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తల్లులు పిల్లలు ఉత్సాహంగా బతుకమ్మ ఆటలతో సంతోషంగా గడిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ స్వప్న, ప్రైమరీ స్కూల్ హెడ్మాస్టర్ సౌజన్య, నర్సింలు, గర్భిణీ, బాలింతలు, తల్లులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వాడకాన్ని నివారించాలి

తుర్కపల్లి ప్రభాతవార్త:



ప్లాస్టిక్ వాడకాన్ని నివారించాలని జెడ్పి సీఈవో శోభారాణి అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా తుర్కపల్లి మండలాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడకం వల్ల వచ్చే అనర్థాలను ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం రాంపూర్ తండాలో గల మోడల్ స్కూల్‌ను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనము, వసతుల కల్పనపై తనిఖీ నిర్వహించి ప్రిన్సిపాల్‌కు, విద్యార్థులకు తగిన సూచనలను సలహాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ అభివృద్ధి అధికారి ఝాన్సీ లక్ష్మీబాయి, ప్రిన్సిపాల్ శోభ, పంచాయతీ కార్యదర్శి శైలజ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బతుకమ్మ సంబరాలు

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండల కేంద్రంలోని పడాల ముత్యాల మెమోరియల్ హై స్కూల్లో మంగళవారం సాంస్కృతిక దైనందిన కార్యక్రమాల్లో భాగంగా మన రాష్ట్ర పండుగ అయిన బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. పండుగలు మన తెలంగాణ యొక్క వైభవాన్ని చాటి చెబుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నరసింహారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు నూతనంగా ఏర్పాటు చేసిన గాంధీ విగ్రహా విష్కరణ

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:

గాంధీ జయంతి సందర్భంగా నేడు స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో భువనగిరి పట్టణంలో గాంధీ జయంతి సందర్భంగా పట్టణంలోని గాంధీ పార్కులో నూతనంగా ఏర్పాటు చేసిన గాంధీ విగ్రహ ఆవిష్కరణ, అనంతరం పట్టణానికి చెందిన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం ఉన్నట్లు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తెలిపారు.

## సింగారం ఉపాధ్యాయ బృందానికి సత్కారం

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండలం సింగారం ఉన్నత ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందానికి మంగళవారం చేనేత శాలువతో సత్కరించారు. ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పారుపల్లి వెంకటరెడ్డి, కడవేర్గు శ్రీశైలం, పారుపల్లి రాంరెడ్డి, కోవూరు నవీన్ రెడ్డి, గుర్రాల రాజు పాల్గొన్నారు.

